## భారత మ్యాప్‌పై యూ-టర్న్..
## వివాదాస్పద పోస్ట్‌ను తొలగించిన అమెరికా

అమెరికా: భారత్‌కు సంబంధించిన ఓ వివాదాస్పద సోషల్ మీడియా పోస్ట్‌ను యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ కార్యాలయం తన అధికారిక ఎక్స్ ఖాతా నుంచి తొలగించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే), అక్సాయ్ చిన్‌లను భారత్‌లో అంతర్భాగంగా చూపుతూ ప్రచురించిన మ్యాప్‌తో కూడిన ఈ పోస్ట్ తీవ్ర చర్చనీయాంశం కావడంతో అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. గత వారం, భారత్-అమెరికా మధ్య కుదిరిన ఓ తాత్కాలిక వాణిజ్య ఒప్పందం గురించి ప్రకటిస్తూ యూఎస్టీఆర్ ఈ పోస్ట్ చేసింది. అయితే, ఈ ప్రకటనకు జత చేసిన మ్యాప్‌లో పూర్తి జమ్మూకశ్మీర్‌ను (పీఓకే, అక్సాయ్ చిన్‌తో సహా) భారత్‌లో చూపించడం అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా వివాదాస్పద ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించే అమెరికా ప్రభుత్వ వైఖరికి ఇది భిన్నంగా ఉండటంతో, దీనిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఇది పొరపాటున జరిగిందా? లేక కశ్మీర్‌పై అమెరికా విధానంలో మార్పు వచ్చిందా? అనే దానిపై తీవ్రమైన ఊహాగానాలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో, ఎటువంటి అధికారిక ప్రకటన చేయకుండానే యూఎస్టీఆర్ సైలెంట్‌గా ఆ పోస్ట్‌ను తమ ఖాతా నుంచి తొలగించింది. పీఓకే, అక్సాయ్ చిన్ సహా పూర్తి జమ్మూకశ్మీర్, లడఖ్ తమ అంతర్భాగమని భారత్ ఎప్పటినుంచో స్పష్టం చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఈ పోస్ట్ తొలగింపుపై యూఎస్టీఆర్ కార్యాలయం ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

## ఏపీలో ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్

అమరావతి: ఆర్టీసీ ఉద్యోగులకు ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, అర్హులైన 7,514 మందికి త్వరితగతిన పదోన్నతులు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సచివాలయంలో నిన్న రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబుతో కలిసి ఆర్టీసీ, రవాణా శాఖలపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు మంత్రికి వివరాలు వెల్లడించారు. 2025-26 డీపీసీ కింద అర్హులైన ఉద్యోగుల ఎంప్యానెల్‌ను ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఆర్టీసీలో 44,131 మంది ఉద్యోగులు ఉన్నారని, వచ్చే మూడేళ్లలో 6,891 మంది పదవీ విరమణ చేయనున్నట్టు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో 7,673 ఖాళీల భర్తీకి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అలాగే మెడికల్ అన్‌ఫిట్ అయిన 682 మంది ఉద్యోగుల్లో 36 మందికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు, మరో 646 మందికి అదనపు పరిహారం చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఏపీలో తిరిగే బస్సులు సంబంధించిన అఖిలభారత టూరిస్ట్ పర్మిట్ పన్నులపై ట్రావెల్స్ బస్సుల సంఘాలతో సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకుందామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పన్ను తగ్గిస్తే ఆయా బస్సులు ఏపీలోనే రిజిస్ట్రేషన్ అవుతాయని రవాణా అధికారులు మంత్రికి వివరించారు. డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల కోసం జారీ చేసే స్మార్ట్ కార్డుల టెండర్ నిబంధనలు త్వరగా ఖరారు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలకు వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైజ్ (వీఎల్‌టీ) ఉంటేనే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉన్నందున, అందుకు సంబంధించిన ఆర్ఎఫ్‌పీ (ఆర్ఎఫ్‌పీ)ను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రవాణా కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా, ఆర్టీసీ ఈడీలు బ్రహ్మానందరెడ్డి, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## 'సర్వం ఏఐ'.. ప్రపంచ దేశాలకు పోటీగా భారత్ స్వదేశీ ఏఐ

ఢిల్లీ: కృత్రిమ మేధస్సు (ఏఐ) ఇప్పుడు కేవలం టెక్నాలజీ మాత్రమే కాదు... ఇది దేశాల మధ్య శక్తి పోరాటంగా మారింది. ఎవరు అత్యాధునిక ఏఐ వ్యవస్థలను తయారు చేస్తారు? ఎవరి నియంత్రణలో భవిష్యత్ డిజిటల్ ప్రపంచం ఉంటుంది? అన్న ప్రశ్నల చుట్టూ ప్రపంచ శక్తులు పోటీ పడుతున్నాయి. అమెరికా, చైనా, యూరప్, భారత్... ఈ నాలుగు శక్తులు నాలుగు విధానాలతో ముందుకు సాగుతున్నాయి. తాజాగా 'సర్వం ఏఐ' మోడల్ తో భారత్ కూడా ఈ పోటీలో తనదైన పంథాను ఎంచుకుంది. భారత్ ఇప్పుడే పూర్తి స్థాయి ఏఐ శక్తిగా ఎదగకపోయినా, వేగంగా ముందుకు సాగుతోంది. స్టాన్‌ఫర్డ్ గ్లోబల్ ఏఐ వైబ్రెన్సీ ర్యాంకింగ్స్ ప్రకారం అమెరికా, చైనా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. ఏఐని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, భారతీయ భాషలకు ప్రాధాన్యతనివ్వడం, సామాజిక సమస్యలకు పరిష్కారాలు, 22 షెడ్యూల్ భాషలకు మద్దతు, విదేశీ ఏఐపై ఆధారపడడాన్ని తగ్గించడం, దేశీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, 'బుల్ బుల్ వీ3' వంటి భాషా మోడళ్లను అభివృద్ధి పరచడం వంటి లక్ష్యాలతో భారత్ ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలోనే 'సర్వం ఏఐ' ప్రారంభమయింది. భారతీయ అవసరాలకు పూర్తిగా సరిపోయే ఏఐగా ఇది రూపొందుతోంది.

## జనగణమన కంటే ముందు తప్పనిసరి

ఢిల్లీ: 'వందేమాతరం' గీతాన్ని అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, అన్ని పాఠశాలల్లో తప్పనిసరి చేస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ బుధవారం కొత్త నిబంధనలు తీసుకువచ్చింది. 'జనగణమన' వంటి జాతీయ గీతాల కంటే ముందు దీనిని కచ్చితంగా ఆలపించాలని ఈ నిబంధనలలో పేర్కొంది. వందేమాతర గీతం ఆలపించినప్పుడు అందరూ నిలబడాలని పేర్కొంది. అన్ని పురస్కారాలు ఇచ్చే సమయంలో, రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపించాలని ఈ నిబంధనల్లో పేర్కొంది. జాతీయ గీతం, గేయం పాడుతుండగా అంతరాయం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. తాజాగా విడుదల చేసిన నిబంధనల కింద బాధ్యులకు గరిష్ఠంగా మూడేళ్ళ జైలు శిక్ష విధించనున్నట్లు స్పష్టం చేసింది. సినిమా హాల్స్ వంటి ప్రదేశాల్లో కూడా దీనిని తప్పనిసరి చేసింది. ఈ సందర్భాల్లో నిలబడటాన్ని తప్పనిసరి చేయలేదు. కేంద్ర ప్రభుత్వం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఈ కొత్త నిబంధనలను విడుదల చేసింది. 1937లో తొలగించిన నాలుగు చరణాలతో కలిపి మొత్తం ఆరు చరణాలను పాడాలని కేంద్రం వెల్లడించింది. స్వాతంత్ర పోరాట సమయంలో ముస్లిం లీగ్ అభ్యంతరాల మేరకు నాలుగు చరణాలను తొలగించిన కాంగ్రెస్, రెండు చరణాలను స్వీకరించింది. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ ప్రభుత్వం రెండు చరణాలతోనే 'వందేమాతరం'ను జాతీయ గేయంగా ప్రకటించింది.

## కొడంగల్ లో ఓటేసిన సీఎం..

హైదరాబాద్: తెలంగాణలోని 116 మున్సిపాలిటీలలో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కొనసాగుతోంది. పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఓటు వేశారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కు వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన హైదరాబాద్‌కు తిరిగి బయల్దేరారు. కాసేపట్లో ఆయన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుని ఢిల్లీకి వెళతారని సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. కరీంనగర్ జ్యోతి నగర్‌లోని ఎస్సార్ హై స్కూల్ కేంద్రంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంచిర్యాలలోని హైటెక్‌సిటీలో 227వ నంబర్ పోలింగ్ బూత్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి ఓటు వేశారు. కామారెడ్డి పట్టణంలోని 151 పోలింగ్ బూత్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు పోలింగ్.

## రాష్ట్ర హక్కుల కోసం ప్రత్యక్ష పోరాటం చేస్తాం

హైదరాబాద్: కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం తీసుకుపోతుంటే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు డిమాండ్ చేయడం లేదని భారాస శాసనసభా పక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ అవసరాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని నిలదీశారు. కృష్ణా జలాల హక్కుల కోసం భారాస ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందని వెల్లడించారు. అవసరమైతే కేఆర్ఎంబీని ముట్టడిస్తామని, పార్లమెంట్‌లో ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం పార్టీ శాసనమండలి పక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీ శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్యే వివేకానందతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "కృష్ణా జలాల్లో 664 టీఎంసీలను(80శాతం) ఏపీ వాడుకుంది. ఇదే విషయాన్ని జనవరి 28న కేఆర్ఎంబీకి అప్పటి నీటిపారుదల శాఖ ఈఎన్సీ లేఖ రాశారు. అదే నెల 31న ఆయన రిటైరవగా ఈ పోస్టును ఖాళీగా ఎందుకు పెట్టారు? ఈ రోజు(మంగళవారం) కూడా ఏపీ ఒకటిన్నర టీఎంసీల నీటిని తరలించుకుపోయింది. ఈఎన్‌సీ లేఖ ప్రకారం కోటాకు మించి అదనంగా 16 టీఎంసీలను ఏపీ తీసుకెళ్లింది. ఈ నెల 6న ఏపీకి కేఆర్ఎంబీ.. ఇప్పటి వరకు 555 టీఎంసీల నీటిని తరలించారని, వాడకాన్ని ఆపాలని లేఖ రాసింది. కేంద్రంలో.. మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఈ వ్యవహారంలో ఏం చేస్తున్నారు? కాంగ్రెస్, భాజపాలు తెలంగాణ నీటి హక్కును ఏపీకి దోచిపెడుతున్నాయి. ఏపీకి నీటి మళ్లింపులను ఆపి శ్రీశైలం, సాగర్‌లకు భవిష్యత్తు అవసరాల కోసం రాష్ట్ర వాటాను తరలించాలి. భారాస ప్రభుత్వం కృష్ణానదిపై 19 చోట్ల టెలిమెట్రీలను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటీ పెట్టలేదు. ఇందుకోసం ఇచ్చిన రూ.4 కోట్లను బోర్డు వాడుకున్నా సీఎం నోరు విప్పడం లేదు" అని హరీశ్‌రావు విమర్శించారు.

## వైసీపీ కుట్రల పట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజి తరువాయి

11 నిమిషాల పాటు నిరసన తెలిపి వాకౌట్ చేశారు. అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాలులో చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, వైసీపీ కుట్రల పట్ల కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ హిందూమతాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో ప్రతి ఒక్కరూ హిందూమతాన్ని గౌరవిస్తారని అన్నారు. మన ప్రభుత్వంపై జగన్, ఆయన పార్టీ చేసే కుట్రలను గుర్తించాలని అన్నారు. అనంతరం, పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే అవసరమైన విషయం ఎంత మాట్లాడామనేది ముఖ్యమని అన్నారు. దావోస్‌లో ముఖ్యమంత్రి, తాను ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేసినట్లు చెప్పారు. అందుకే తమను కలిసిన ప్రతి సంస్థకు ముఖ్యమంత్రి క్లుప్తంగా ఏడు నిమిషాల్లోనే విషయం చెప్పి ముగించేవారని గుర్తు చేసుకున్నారు. అందుకే తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి కలవగలిగారని అన్నారు. శాసనసభలో కూడా సభ్యులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

### ఐక్యంగా ఉంటేనే గుజరాత్ తరహాలో
## అభివృద్ధి సాధ్యమని స్పష్టం

మొదటి పేజి తరువాయి

ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించి ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. గడిచిన 20 నెలల్లో కూటమి నాయకత్వంలో ఎక్కడా విభేదాలు రాకపోవడం శుభపరిణామమని, ఇదే ఐక్యతతో పనిచేసి ఎమ్మెల్యేలు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఎన్నికల నాటి కంటే ఇప్పుడు కూటమిపై ప్రజా మద్దతు మరింత పెరిగిందని చంద్రబాబు అన్నారు. "గుజరాత్‌లో బీజేపీ వరుసగా ఐదుసార్లు గెలిచి అధికారంలో ఉంది. ఒకే ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైంది. మన రాష్ట్రంలోనూ అదే జరగాలి. మరో 15 ఏళ్ల పాటు మూడు పార్టీలు ఐక్యంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి రావాలి. అప్పుడే శాశ్వతంగా రాజకీయాల్లో నిలబడగలం" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

### ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు

ఈ సందర్భంగా శాసనసభ్యులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. "అసెంబ్లీ సమావేశాలను ప్రతి సభ్యుడు సీరియస్‌గా తీసుకోవాలి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందరూ సభలోనే ఉండాలి. నేను కూడా సభను పూర్తిగా ఫాలో అవుతాను. సభలో సబ్జెక్టులపై అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎదుటివారు తిట్టారని మనం కూడా బూతులు తిట్టకూడదు. ప్రజామోదయోగ్యంగా సభను నడుపుదాం" అని అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి, నియోజకవర్గాల్లో పెండింగ్ పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం తన పాలసీనే మార్చుకుంది

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్లే రాష్ట్రం వేగంగా కోలుకుంటోందని చంద్రబాబు వివరించారు. "వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టామంటే దానికి కేంద్రం చేయూతే కారణం. అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇవ్వకపోయి ఉంటే అవి ముందుకు కదిలేవి కావు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తున్నామంటే అది కేంద్రం సాయంతోనే. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం తన పాలసీనే మార్చుకుంది. ఫలితంగా, మొదటిసారిగా స్టీల్ ప్లాంట్ ఒక్క నెలలో రూ.54 కోట్ల లాభాలు సాధించింది. సూపర్ సిక్స్‌తో సహా అన్ని పథకాలు అమలు చేస్తున్నామంటే దాని వెనుక కేంద్రం అండ ఉంది. ఈ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఎమ్మెల్యే ఓన్ చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కూటమి నేతలు ఎదుర్కొన్న అణచివేతను చంద్రబాబు గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను విశాఖలో హోటల్ గదికే పరిమితం చేయడం, తన అరెస్టు సమయంలో ఆయనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలను ప్రస్తావించారు. అలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఐక్యంగా నిలబడి గెలిచామని, ఈ స్ఫూర్తిని ఎప్పటికీ మరువకూడదని హితవు పలికారు.

### కూటమి ధర్మానికి కట్టుబడి ఉందాం: పవన్ కల్యాణ్

ముఖ్యమంత్రి అభిప్రాయంతో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పూర్తిగా ఏకీభవించారు. గత 20 నెలలుగా ఐక్యంగా పనిచేసి, వైసీపీ ఐదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ప్రగతి బాట పట్టిస్తున్నామని అన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం మరో 15 ఏళ్లు కూటమి కలిసి ఉంటుంది. ఐక్యంగా ముందుకు వెళ్తుంది. ఎన్నికల్లో ఏ స్ఫూర్తితో పనిచేశామో, అదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ అవసరం. పార్టీల మధ్య ఏవైనా భిన్నాభిప్రాయాలు ఉంటే, వాటిని అంతర్గతంగా కూర్చుని పరిష్కరించుకోవాలి. ప్రతి ఒక్కరూ కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## ఇంధన స్వాతంత్ర్యాన్ని అమెరికాకు తాకట్టు పెట్టారు

మొదటి పేజి తరువాయి

'భారత మాత'ను అమెరికాకు అమ్మేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్న రాహుల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. విదేశీ క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లకు పన్ను రాయితీలు ఇవ్వడంపై రాహుల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఆర్థిక మంత్రి నవ్వుతున్నారు, ఆమెకు నవ్వడం అంటే చాలా ఇష్టం. పెద్ద టెక్ కంపెనీలకు 20 ఏళ్ల పాటు పన్ను మినహాయింపు ఇచ్చారు. మన డేటాతో మీరు చేసిందేమిటి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ వాణిజ్య ఒప్పందం కింద టారిఫ్‌లలో చేసిన మార్పులు ఏకపక్షంగా అమెరికాకు మేలు చేసేలా ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. "మొదట్లో మనపై సగటు టారిఫ్ 3 శాతం ఉండేది, ఇప్పుడు అది 18 శాతానికి పెరిగింది. అంటే ఆరు రెట్లు ఎక్కువ. అమెరికా నుంచి దిగుమతులు 46 బిలియన్ డాలర్ల నుంచి 146 బిలియన్ డాలర్లకు పెరుగుతాయి. కానీ మనకు వాళ్లు ఎలాంటి హామీ ఇవ్వలేదు. మనం మాత్రం వారికి కట్టుబడి ఉండాలి. వాళ్లపై మన టారిఫ్ 16 శాతం నుంచి సున్నాకి తగ్గింది, మనపై మాత్రం వాళ్ల టారిఫ్ 3 నుంచి 18 శాతానికి పెరిగింది" అని ఆయన గణాంకాలతో వివరించారు. ఈ ఒప్పందం వల్ల దేశంలోని టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమవుతుందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. "అమెరికా బంగ్లాదేశ్‌పై సుంకాన్ని సున్నా శాతానికి తగ్గించింది, కానీ భారత్‌పై 18 శాతం విధిస్తోంది. మన టెక్స్‌టైల్ పరిశ్రమదారులు ఏం చేయాలి? వాళ్ల పోటీదారు బంగ్లాదేశ్. వాళ్లు అమెరికా కాటన్‌ను దిగుమతి చేసుకుంటే సున్నా డ్యూటీ. దీంతో మన టెక్స్‌టైల్ పరిశ్రమ పూర్తిగా నాశనమైపోతుంది" అని అన్నారు. అంతేకాకుండా, ఈ ఒప్పందం దేశ ఇంధన స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తుందని రాహుల్ ఆరోపించారు. "ఇకపై మనం ఏ దేశం నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తుంది, మన ప్రధానమంత్రి కాదు. వాళ్లు మనల్ని పర్యవేక్షిస్తారు. అమెరికాకు నచ్చని దేశం నుంచి భారత్ చమురు కొంటే, మనపై టారిఫ్‌లతో శిక్ష విధిస్తారు" అని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం కాలరాస్తోందని, "పేద రైతులను అణచివేయడానికి తలుపులు తెరిచారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విమర్శల తీవ్రతను పెంచుతూ, "మీరు భారతదేశాన్ని అమ్మేశారని నేను చెబుతున్నాను. దేశాన్ని అమ్మడానికి మీకు సిగ్గుగా లేదా? మన తల్లి భారత్ మాతను అమ్మేశారు" అని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి ఒత్తిడితోనే ఈ ఒప్పందానికి అంగీకరించారని ఆయన ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు లోక్‌సభలో తీవ్ర దుమారం రేపాయి.

## ప్రజల తరఫున గళం విప్పేందుకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వం కావాలనే గవర్నర్‌తో తప్పుడు ప్రసంగం చేయిస్తోందని వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అరాచక పాలనను ప్రశ్నిస్తూ.. ప్రతిపక్ష నేతలు, వారి ఇళ్లపై జరుగుతున్న దాడులను సభ వేదికగా ఖండించారు. ఏపీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కూటమి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, వైఎస్సార్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సహా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ వద్ద నిరసనలు తెలిపారు. ప్లకార్డులు పట్టుకుని వైఎస్సార్‌సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజల తరపున ప్రశ్నిస్తామనే కారణంతోనే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రజల తరపున గళం విప్పేందుకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనన్నారు. ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తోందని.. రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై కచ్చితంగా గళం వినిపిస్తామన్నారు. అనంతరం, సభలో గవర్నర్ ప్రసంగంపై వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో అన్నీ అబద్ధాలేనని ఆరోపించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్‌తో కూడా అబద్ధాలు చెప్పించడం బాధాకరమని అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వరు, రాష్ట్రంలో కుప్పకూలిన శాంతి భద్రతలపై నిలదీయనివ్వరు.. అంటూ నినాదాలు చేశారు. తిరుమల లడ్డూపై తప్పుడు ప్రచారం, సభ్యుల హక్కులను కాపాడాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ.. నినాదాలు తెలిపారు. ఎన్టీఆర్ భవన్ నుంచి వచ్చిన స్క్రిప్ట్ ను గవర్నర్ చదువుతున్నారు. తన ప్రసంగంలో చదువుతున్నది వాస్తవమా కాదా అని కూడా గవర్నర్ చూడటం లేదు. 3.2 లక్షల కోట్లు అప్పులు చేసి ఎవరికిచ్చారు? అని ప్రశ్నించారు. ఈ క్రమంలో గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు.

### ప్లకార్డులతో జగన్ నిరసన

ఏపీలో అశాంతి, అశ్లీల నృత్యాల పాలన సాగుతోందని.. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి లేదన్నారు. మహిళా సాధికారత కొరవడింది.. రైతులకు గిట్టుబాటు ధర లేని పరిస్థితి ఉందన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ పాలనా వైఫల్యాలను ఎండగడతామన్నారు. ఉద్యోగులపై ఈ ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడి తెస్తోంది. ప్రభుత్వం తెచ్చే ఒత్తిడితో ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లించకుండా వేధిస్తోంది. వాలంటీర్లకు హామీలిచ్చి ఈరోజు రోడ్డున పడేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మాటతప్పారు. ఉద్యోగాలిస్తామని మాయమాటలు చెప్పి యువతను మోసం చేశారు. దేశంలోనే గవర్నెన్స్‌లో ఏపీ అట్టడుగు స్థానంలో ఉందని గుర్తు చేశారు. ఇవన్నీ గవర్నర్ ప్రసంగంలో ఎందుకు చేర్చలేదని నిలదీశారు. అనంతరం, సభను వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు.

## జీహెచ్ఎంసీ.. ఇకపై మూడు కార్పొరేషన్లు..

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పునర్వ్యవస్థీకరించిన జీహెచ్ఎంసీతో పాటు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (వీవీజ) పేరుతో రెండు కొత్త సంస్థలను ఏర్పాటు చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. నగర జనాభా, విస్తీర్ణం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, జవాబుదారీతనాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. జీహెచ్ఎంసీ చట్టం, 1955లోని సెక్షన్ 3(1) ప్రకారం ఈ విభజన ప్రక్రియను పూర్తి చేశారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ ఉత్తర్వులపై సంతకం చేశారు.

కొత్త కమిషనర్లు, జోన్ల కేటాయింపు

ప్రభుత్వం మూడు కార్పొరేషన్లకు కమిషనర్లను నియమించింది. ప్రస్తుత జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఉన్న ఆర్.వి. కర్ణన్‌ను అదే పదవిలో కొనసాగించింది. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్లుగా పనిచేస్తున్న జి. సృజనను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, టి. వినయ్ కృష్ణారెడ్డిని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించింది. ఈ మూడు కార్పొరేషన్ల మధ్య సమన్వయం కోసం జయేష్ రంజన్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ మరో ఉత్తర్వు జారీ చేసింది. కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్ల పరిధిని జోన్ల వారీగా స్పష్టంగా నిర్వచించారు.

జీహెచ్ఎంసీ: శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు.

సైబరాబాద్ కార్పొరేషన్: శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు.

మల్కాజ్‌గిరి కార్పొరేషన్: మల్కాజ్‌గిరి, ఉప్పల్, ఎల్.బి. నగర్ జోన్లు.

విభజన నేపథ్యం

గత ఏడాది డిసెంబర్‌లో 27 చుట్టుపక్కల పట్టణ స్థానిక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో దాని పరిధి సుమారు 2,000 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. ఈ నేపథ్యంలో వార్డుల సంఖ్యను 150 నుంచి 300కు, సర్కిళ్ల సంఖ్యను 30 నుంచి 60కి పెంచుతూ డిలిమిటేషన్ ప్రక్రియ చేపట్టారు. పెరిగిన పరిధికి అనుగుణంగా పాలనను సులభతరం చేసేందుకే తాజాగా ఈ మూడు కార్పొరేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొత్తం 60 సర్కిళ్లలో జీహెచ్ఎంసీకి 30, సైబరాబాద్‌కు 16, మల్కాజ్‌గిరికి 14 సర్కిళ్లను కేటాయించారు. ఈ విభజనతో మూడు కార్పొరేషన్లు ప్రత్యేక చట్టబద్ధ సంస్థలుగా తమ కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కాగా, సైబరాబాద్ నూతన కమిషనర్‌గా జి. సృజన ఇప్పటికే బాధ్యతలు స్వీకరించారు. ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం కావడంతో పాటు, స్థానిక సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

### గత 12 ఏళ్లలో మున్సిపాలిటీల
## అభివృద్ధి కుంటుపడింది

మొదటి పేజి తరువాయి

ఓటరు మహాశయులకు నమస్కారం అంటూ ఎక్స్ వేదికగా ఓటర్లను ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు. గత 12 ఏళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం పట్టణాలు కనీసం వీధి లైట్లకు కూడా నోచుకోని దుస్థితికి చేరుకున్నాయని, ప్రజలు నిత్యం ఏదో ఒక సమస్యతో సతమతమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు ప్రజాధనాన్ని కొల్లగొట్టడం, మజ్లిస్-మైనార్టీ ఓట్లపై దృష్టి పెట్టడం తప్ప ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఏమాత్రం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి అండగా నిలవాలని, మున్సిపాలిటీల సమగ్రాభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కిషన్ రెడ్డి ప్రజలను కోరారు.

### 20 నెలల పాలన.. 60 విజయాలు..
## ప్రజలకు వివరించండి
### కూటమి నేతలకు
### జాబితా ఇచ్చిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజున అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. గడిచిన 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన విజయాలను, చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగమిస్తోందని, ప్రతి రంగంలోనూ వృద్ధి నమోదైందని తెలిపారు. ప్రజావసరాలను గుర్తించి నిర్ణయాలు తీసుకుంటూ అతి తక్కువ కాలంలోనే ప్రజలు మెచ్చే పాలన అందించామని చంద్రబాబు అన్నారు. ప్రతి ఎమ్మెల్యే, మంత్రి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా, 20 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన 60 ప్రధాన కార్యక్రమాలు, సాధించిన విజయాల జాబితాను సీఎం వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:

1. తల్లికి వందనం: రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం. 2. స్త్రీ శక్తి: 43.51 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు. రూ.1,532 కోట్లు ఖర్చు. 3. దీపం 2 పథకం: 1.08 కోట్ల కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 3.64 కోట్ల సిలిండర్లు అందజేత, రూ.2,891 కోట్లు వ్యయం. 4. అన్నదాత సుఖీభవ: 46.86 లక్షల మంది రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున సాయం. రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ. 5. ఎన్టీఆర్ భరోసా: నెలకు 63 లక్షల మందికి పింఛన్లు. ఇప్పటికి రూ.58,654 కోట్లు వ్యయం. 6. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం. 7. మత్స్యకార భరోసా: ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు. 8. నేతన్నలకు ఉచిత విద్యుత్: మరమగ్గాలకు 500, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. లక్షకు పైగా కుటుంబాలకు లబ్ధి. 9. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 సాయం. రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి. 10. అన్న క్యాంటీన్లు: 113 నియోజకవర్గాల్లో 205 క్యాంటిన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు. 11. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్. 12. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, అన్ని వర్గాలకు సమన్యాయం. 13. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం. 14. ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 గౌరవ వేతనం. 15. అర్చకులకు వేతనం రూ.15,000కు పెంపు. నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం. 16. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీకి తొలి సంతకం. 17. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి. స్టైఫండ్ రూ.12,500కు పెంపు. 18. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు. 19. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు. బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు. 20. ప్రతీ నెలా 3వ శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. చెత్తపన్ను రద్దు. 21. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, రూ.3,000 కోట్లతో నూతన రహదారులు. 22. కొత్తగా 25 పారిశ్రామిక పాలసీలు, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు. 23. విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు. 24. 14 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం, 8.36 లక్షల ఉద్యోగాలు. 25. విశాఖలో రూ.1.25 లక్షల కోట్లతో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు. 26. అమరావతిలో క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన. విశాఖలో టీసీఎస్ ప్రారంభం. 27. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన. 28. తిరుమల సహా ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు. 29. విశాఖలో యోగాంధ్ర, కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ విజయవంతం. 30. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు, పేదలకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు. 31. గ్రామ సభల ద్వారా 3 వేల పనులకు శ్రీకారం, పంచాయతీలకు నిధుల విడుదల, అమరజీవి జలధార పథకం. 32. విద్యా వ్యవస్థలో మార్పులు, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం. 33. గేట్స్ ఫౌండేషన్, టాటాలతో సంజీవని ప్రాజెక్టు, యూనివర్సల్ హెల్త్ పాలసీ ప్రతిపాదన. 34. విద్యుత్ చార్జీల పెంపు లేదని ప్రకటన, ట్రూ అప్ భారాన్ని భరిస్తున్న ప్రభుత్వం. 35. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతానికి చేరిక. 36. పేదలకు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తుల స్వీకరణ, 3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు. 37. ఉచిత ఇసుక పథకం అమలు, నాలా యాక్ట్ రద్దు. 38. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్. 39. తగ్గిన క్రైమ్ రేట్, గంజాయి-డ్రగ్స్ అరికట్టేందుకు ఈగల్ టాస్క్ ఫోర్స్. 40. మన మిత్ర ద్వారా వాట్సప్ గవర్నెన్స్‌తో 921 సేవలు. 41. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణ. 42. పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి చోటు, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆస్కారం. 43. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనుల ప్రారంభం. 44. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్ల కేంద్ర సాయం. 45. 90 కేంద్ర పథకాల పునరుద్ధరణ, నిధుల సద్వినియోగం. 46. రాష్ట్రానికి రూ.1 లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే, రైల్వే ప్రాజెక్టులు. 47. కొత్తగా రెండు జిల్లాల ఏర్పాటుతో మొత్తం 28 జిల్లాలు. 48. మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ. 49. రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ, 24 గంటల్లో రైతులకు రూ.8,120 కోట్లు జమ. 50. మార్కెట్ ఇంటర్వెన్షన్‌తో వివిధ పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం. 51. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు. 52. సాగునీటి ప్రాజెక్టులకు 20 నెలల్లో రూ.23,793 కోట్ల ఖర్చు. 53. హంద్రీనీవా పనులు పూర్తి చేసి సీమకు 43 టీఎంసీల తరలింపు. 54. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.571 కోట్లు వ్యయం. 55. శరవేగంగా పోలవరం నిర్మాణం, 2027 పుష్కరాలకు ప్రారంభం. 56. తుంగభద్ర గేట్ల మరమ్మతులకు ఏపీ వాటాగా రూ.55 కోట్లు. 57. రూ.610 కోట్లతో వివిధ ప్రాజెక్టుల మరమ్మతులు, రూ.878 కోట్లతో కాలువల నిర్వహణ. 58. 6,047 సాగునీటి సంఘాలకు ఎన్నికలు. 59. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రం మీదుగా 3 హై స్పీడ్ రైల్ కారిడార్లు. 60. ఆర్థిక కష్టాలు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు సంక్షేమ ఫలాలు.

# 13న రవాణా శాఖ సేవలు బంద్

**వాహనదారులు గమనించాలని విజ్ఞప్తి**

**జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈనెల 13న రవాణా శాఖ సిబ్బంది వాహన్ పోర్టల్ పై శిక్షణ కొరకు నిమిత్తం హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా ఖమ్మం రవాణా శాఖ సిబ్బందిని, వైరా ఆర్టీఏ కార్యాలయంలో ఈ నెల 13న ఎటువంటి సేవలు అందుబాటులో ఉండవు, ఖమ్మం, సత్తుపల్లి ఆర్టీఏ కార్యాలయంలో పాక్షికంగా సేవలు అందుబాటులో ఉంటాయి అని ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ వివరించారు . దరఖాస్తుదారులు,కార్యాలయంలో స్లాట్ బుక్ చేసుకునే వినియోగ దారులు, ఈ విషయాలను గమనించి సహకరించవలసిందిగా , ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ కోరారు.

# తనకు సేవలు అందిస్తున్న బృందంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఢిల్లీ టూర్

## నాయకురాలు అంటే ఇలా ఉండాలి



న్యూఢిల్లీ, నంద్యాల, నేటి శుభోదయ ::: పార్లమెంట్ సభ్యురాలుగా ప్రజలకు దగ్గరుండి సేవ చేయడానికి తనతో పాటు నిరంతరం సొంత వాళ్ళలా పనిచేసే ప్రభుత్వ సెక్యూరిటీ, కంప్యూటర్ ఆపరేట్, ఫోటో, వీడియో గ్రాఫర్, ప్రయివేట్ సెక్యూరిటీ, వాహన డ్రైవర్లు, వ్యక్తిగత సిబ్బంది, వంట మనిషి బృందం అవసరం, తనతో పాటు నంద్యాల పార్లమెంట్ ప్రజల కోసం నిత్యం పనిచేస్తున్న బృందానికి ఆట విడుపులా వారి సంతోషంమే నా సంతోషమని భావించి ఐదు రోజులు తన సొంత ఖర్చులతో తన ఇంటిలోనే బస ఏర్పాటు చేసి, వాహనాలు సమాకూర్చి భారత పార్లమెంట్ తో పాటు, ఢిల్లీ నగరం, ఢిల్లీ చుట్టు ప్రక్కన ప్రసిద్ధ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలను చూసేలా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తన 13 మంది బృందానికి ఢిల్లీ టూర్ ఏర్పాటు చేసి మనసున్న మా ఎంపీ అనిపించుకున్న డాక్టర్ బైరెడ్డి శబరి. మొదటి రోజు దేశ గౌరవానికి ప్రతీక అయిన రాష్ట్రపతి భవన్, వీరుల త్యాగాలను స్మరింపజేసే ఇండియన్ గేట్ సందర్శన, భారతదేశ చరిత్ర, సంస్కృతి, దేశభక్తిని ప్రత్యక్షంగా చూసి అనుభవించే ఈ



ప్రయాణం మనసుకు గర్వాన్ని, హృదయానికి అపారమైన ఆనందాన్ని కలిగించిందనీ, భారతదేశ గొప్ప చరిత్రను తెలుసుకునేలా ఇలాంటి విలువైన అవకాశాన్ని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కల్పించారని, రెండో రోజు శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర భూమి మథురలో ఆలయ దర్శనం, బృందావనం లో ప్రేమ్ మందిర్, ఇస్కాన్ టెంపుల్, దుర్గమ్మ దేవి, మహా పరమేశ్వరుని, శనేశ్వరుడు ఆలయాలను దర్శించుకున్నారు. అనంతరం ప్రేమకు ప్రతీక అయిన ఆగ్రా తాజ్ మహల్, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఆగ్రా ఫోర్ట్‌ను సందర్శించి మరిచిపోలేని అనుభూతులను సొంతం చేసుకున్నారు. మూడవ రోజు పార్లమెంట్ భవనం లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలుగా తను ఉంటున్న ఆఫీస్, టీడీపీ పార్లమెంటరీ హాల్, తదితర వాటిని ప్రభుత్వ సెక్యూరిటీ అనుమతితో దగ్గరుండి చూపించి మధుర జ్ఞాపకంగా తన టీం తో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భారత పార్లమెంట్ భవనం ముందు గ్రూప్ ఫోటో మరచిపోలేని అనుభూతిని సొంతం చేసుకున్నామని, ఈ ప్రయాణం మనసుకు గర్వాన్ని, హృదయానికి అపారమైన ఆనందాన్ని కలిగించిందని, భారతదేశ గొప్ప చరిత్రను తెలుసుకునేలా ఇలాంటి విలువైన అవకాశం కల్పించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికీ ప్రత్యేకంగా వారు ధన్యవాదములు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుని బైటకు వస్తున్న

**కొప్పునూర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి**



నేటి శుభోదయ మహబూబ్ నాగర్ జిల్లా: చిన్నంబావి :మండల పరిధిలోని కొప్పునూర్లో ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తన సొంత జిల్లా మహబూబ్ నగర్లో బుధవారం ఉదయం ఓటు వేసి బైటకు వచ్చిన అనంతరం అక్కడే ఉన్న పాత్రికేయ మిత్రులు,పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ -ఓటు వేస్తే ఏం లాభం.నాకేం వస్తుంది అనుకోవడం పొరపాటు.ఓటు హక్కు కూడా మన జన్మహక్కు లాంటిదే.ఓటు హక్కు అనేది వజ్రాయుధం వంటిది.ప్రతి ఒక్కరు సరైన వ్యక్తులను ఎన్నుకునే ఆశాకిరణం. పిలిస్తే పలికి వెంటనే వచ్చి ఆదుకునే వారిని ఎన్నుకుంటే మన కష్టాలు కొంతవరకైనా తొలగిపోతాయి.మనకు ఏ ఇబ్బంది వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి స్పందించే వ్యక్తులను ఎన్నుకోవాలి.ఒక సందర్భంలో మహాకవి శ్రీశ్రీ అన్నట్టు పదండి ముందుకు.పదండి ముందుకు తోసుకుపోదాం పైపైకి అన్న చందంగా మనల్ని,మన ఊరిని అభివృద్ధి చేసే నైతిక విలువలు ఉన్న వ్యక్తులను ఎన్నుకునే దిశగా దూసుకుపోవాలి.అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ,ఎవరికీ ఏం జరిగిన నేనున్నానని ప్రజలు ఎదుర్కునే ఇబ్బందులను తీర్చే నాయకులు మనకు అవసరం. నోటుకు,మందుకు అమ్ముడుపోతే అప్పటిపూట తాగుతూ,ఊగుతూ జల్సా చేయవచ్చు. కానీ, ముందు, ముందు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది.చివరకు కన్నీరే మిగిలే పరిస్థితి వస్తుంది.ఒకప్పుడు ఓట్లను బహిష్కరించండి అన్న వారు ఎందరో జనజీవన స్రవంతిలో కలసిపోయి ఈనాడు ఎన్నికలలో పోటీ చేసి ఆ ఓటుతోనే గెలిచి మంత్రులుగా,ముఖ్యమంత్రులుగా,ప్రధాన మంత్రులుగా పనిచేస్తున్న విషయం మనం చూస్తూనే ఉన్నాము.అందుకే,ఇకముందు కూడా ఏ ఎన్నికలు వచ్చిన ప్రజల,మరీ ముఖ్యంగా బీద,బడుగు వర్గాల కష్టాలను గుర్తెరిగి వారిని ఆదుకునే మచ్చ లేని వారిని ఎన్నుకోవాలి.లేకపోతే,చీకట్లో నుంచి మళ్ళీ చీకట్లోకే పరుగెట్టే కాలం వస్తుంది.మనం ఇప్పుడున్న స్థితి నుంచి అదం:పాతాలలోకానికి కూరుకుపోయే ప్రమాదం ఉందని అన్నారు.

# నందుపల్లి గ్రామంలో సమాధుల వద్ద బోరు వేయించిన సర్పంచ్ దేశపాగ నరసింహ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 11:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ మాట్లాడుతూ.. గ్రామంలో.. ఎన్నో సంవత్సరాలుగా సమాధుల వద్ద నీటి సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు పక్కనే చెరువు ఉన్నప్పటికీ ఎండాకాలం వచ్చిన సందర్భంలో నీరు ఉండకపోవడంతో ఇబ్బందికరంగా మారి మహిళలకు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి నేటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న దృశ్యాన్ని గమనించిన సర్పంచ్ దాని పక్కన నే గ్రామపంచాయతీ నర్సరీ ఉండడంతో ఒకవైపు సమాధులకు మరోవైపు నర్సరీ కి నీరు అదేవిధంగా ఉంటుందని ఉద్దేశంతో.. బోరు వేయించినట్టుగా తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. గ్రామ సర్పంచ్ తో పాటు. ఉప సర్పంచ్ షేక్ ఎజాస్, దేశపగా లింగి సంతు, కల్వకోల్ మహేందర్, రంగుల రవి, దేశపాగ రమేష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కాశగోని జగదీష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు షేక్ షరీఫ్, షేక్ షరీఫ్, రేషన్ డీలర్ ఎండి అలీపాషా, గోరి చంద్రయ్య, కర్రే సత్తయ్య, ఆకన్ పల్లి అశోక్, షేక్ ఖలీల్, రంగుల శ్రవణ్, పంచాయతీ కార్యదర్శి జానయ్య, తో పాటు గ్రామ పెద్దలు యువకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి**

**ప్రపంచంలోనే మేటి నగరాలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ప్రణాళికలు**

**2047 కల్లా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యం**

**మధిర లో ఓటు వేసిన అనంతరం మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజాస్వామ్య పండుగ లో విజ్ఞులైన తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర పట్టణంలోని తొమ్మిదవ వార్డులో తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం భట్టి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచీకరణ తరువాత గ్రామాలు పట్టణాలుగా రూపాంతరం చెందుతున్నాయి, ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతుందని తెలిపారు. 2047 కల్లా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రాన్ని తీర్చిదిదెందుకు కోర్ ఫ్యూర్, రేర్ కోర్ అర్బన్, ఫెరి అర్బన్, రూరల్ అగ్రికల్చర్ ఎకానమీ విభాగాలుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోతున్నామని తెలిపారు. మిశ్రమలు విద్య వైద్యం మౌలిక వసతుల మేలు కలయిక ఈ ప్రణాళికలో ఉంటుందని తెలిపారు. ఎయిర్ ఇండెక్స్ సూచిక 250 దాటుతుంది ఢిల్లీ కలకత్తా వంటి నగరాల్లో నివసించడమే కష్టం అవుతుంది ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గాలి నాణ్యతను



పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్లలో ఆదాయం కోల్పోతున్నప్పటికీ బ్యాటరీ వివాహనాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పట్టణాల్లో మురుగునీటిని శుభ్రం చేసేందుకు పెద్ద సంఖ్యలో ఎస్టిపిలను నిర్మాణం చేస్తున్నామన్నారు. చెరువుల ను ఆక్రమణదారుల నుంచి విముక్తి కల్పించి పార్కులు, చెరువులను టూరిజం ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఉత్పత్తికి ప్రధానమైన విద్యుత్తు సరఫరాలో రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నామని, పేద కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు 200 యూనిట్ల వరకు విద్యుత్తు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మా ప్రభుత్వం వచ్చాక 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, గ్రామీణ ప్రాంతాల యువత పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ వెళ్లకుండా నియోజకవర్గ కేంద్రాల్లోని ఆన్లైన్లో ఉచితంగా శిక్షణ పొందేందుకు అంబేద్కర్ నాలెడ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల్లో దేశంలోని ప్రముఖ లెక్చరర్ల ద్వారా శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. స్కిల్స్ ఉంటేనే ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లభిస్తాయి అందుకే నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు నెలకొల్పామని తెలిపారు. పేద బిడ్డలకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో



విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో రూ 200 కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో నిర్మిస్తున్నామని అన్నారు . నిన్ను లేని పేదలకు 5 లక్షల రూపాయలతో ఇంద్ర మా ఇల్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

# భారతదేశ 5వ దివంగత రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ గారి ఆశయాలు సాధించాలి షేక్ హాజీ బాబా

**మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 11:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా మాట్లాడుతూ.. దివంగత నేత ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ గారీ 50వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాము.భారతదేశానికి ఐదవ రాష్ట్రపతిగా 1974 నుండి 1977 వరకూ పనిచేసాడు.ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ 1905, మే 13 న ఢిల్లీలో జన్మించాడు. అత్యధికంగా ఆర్డినెన్సులు జారీచేసిన రాష్ట్రపతిగా రికార్డులకెక్కాడు. స్వతంత్రోద్యమకాలంలో చురుకుగా పాల్గొన్న ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ 1966 నుండి రాష్ట్రపతి అయ్యేంతవరకూ కేంద్రమంత్రిగా పనిచేసాడు. రాష్ట్రపతిగా పదవిలో ఉన్నపుడే 11.02.1977 న మరణించాడు. ఆయన సేవలు భారతదేశ ప్రజలు ఎప్పటికీ మరువలేరని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు సాధించాలని ఆయన చూపించిన అడుగుజాడలలో నడవాలని ఈ సందర్భంగా షేక్ హాజీ బాబా పిలుపునిచ్చారు

# మల్లెమడుగు ప్లేయర్స్ కు గోల్డ్ మెడల్



ఖమ్మం, నేటి శుభోదయ ::: మంగళవారం సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మంలో జరిగిన సిఎం కప్ జిల్లాస్థాయి ఫుట్ బాల్ క్రీడలో బాలికల విభాగం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు విద్యార్థినిలు కే అనిత ,ఏ వెన్నెల, ఎస్.కె నసీమా, టీ నవ్యశ్రీ టి ఉమా లు గోల్డ్ మెడల్ బాలుర విభాగం నుండి జిల్లాస్థాయిలో ఎం జానీ,గోల్డ్ మెడల్, పూజిత రామన్నపేట కబడ్డీలో బాలికల విభాగం నుండి గోల్డ్ మెడల్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబమూర్తి, పిడి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే ఖో-ఖో బాలికల విభాగం నుండి సిల్వర్ మెడల్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సాంబమూర్తి, పిడి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియ జేశారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను విద్యార్థినిలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృష్ణవేణి, శారద ,అమ్మాజీ, వెంకటేశ్వర్లు ,అరుణ బాలమణి, రాజకుమారి, నవీన్ సాహూ, సురంగా అభినందించగా, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేణి 59 60 డివిజన్ కార్పొరేటర్స్ లలితా రాణి, నిరంజన్ కుమార్, గ్రామ పెద్దలు ఫీట్ల కృష్ణమూర్తి, బోజెడ్ల సూర్యం, కృష్ణ, జానీ మియా, వెంకయ్య, వైకుంఠ చారి, తాటికొండ శ్రీనివాస్, తిరుపతిరావు, సైదులు, బట్టబోతుల సతీష్ తదితరులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అని పి.డి కృష్ణయ్య వ్యక్తపరిచారు.

# స్వర్గీయ గడ్డం శైలజమ్మ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన

## గడ్డం ప్రసాద్ కుమార్



నేటి శుభోదయ వికారాబాద్ 11 ఫిబ్రవరి : స్వర్గీయ గడ్డం శైలజమ్మ జయంతి సందర్భంగా తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శైలజమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఆమె సమాజ సేవా స్ఫూర్తి, ప్రజల పట్ల ఉన్న అనురాగం, సేవా భావాన్ని స్మరించుకుంటూ ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గడ్డం అనన్య కూడా పాల్గొని శైలజమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన అనన్య, శైలజమ్మ ఆశయాలను సాధించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. గ్యాక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో వాటిని మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చెప్పారు. పేద ప్రజలకు సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, శైలజమ్మ ఆశీస్సులతోనే తాను రాజకీయాల్లోకి ప్రవేశించానని పేర్కొన్నారు. వికారాబాద్ ప్రజలు తనపై చూపుతున్న ప్రేమాభిమానాలకు ఎల్లప్పుడూ కృతజ్ఞతగా ఉంటానని, వారి కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరోత్తం రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి, సుభాష్ యాదవ్, టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి రఘుపతి రెడ్డి, వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, ధరూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని శైలజమ్మకు నివాళులు అర్పించారు. కార్యక్రమం భావోద్వేగభరిత వాతావరణంలో సాగింది.



# ప్రజాస్వామ్యంలో ప్రతీ ఓటు విలువైనది

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



నేటి శుభోదయ వికారాబాద్ 11ఫిబ్రవరి : వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డు నెంబర్ 6 పరిధిలోని పోలింగ్ స్టేషన్ 15లో జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్, అలాగే జిల్లా ఎన్నికల అధికారి అయిన ప్రతీక్ జైన్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యతను గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, అభివృద్ధి దిశగా సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యం లో తమ వంతు సహకారం అందించాలని కోరారు. జిల్లా ఎన్నికల అధికారి స్వయంగా ఓటు వేయడం ద్వారా ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.

**క్రీడలో ఫతిభ చాటిన తెలంగాణ సాంఘిక సంక్షేమ**

# గురుకుల మహిళా విద్యార్థినులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ లో తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం విద్యార్థినులు సత్తా చాటారు. సత్తా చాటిన వారికి బహుమతులు అందజేశారు. వారిలో అథ్లెటిక్స్ విభాగంలో ఎం.రమ్య సెకండ్ బికాం బిఏ 100 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ ని సాధించింది. జే.నవ్య సెకండ్ ఎంఎస్సీ ఎస్ అథ్లెటిక్ విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ని సాధించింది. ఎం రమ్య సెకండ్ బికాంబి ఏ అథ్లెటిక్ విభాగంలో 100 మీటర్ల గోల్డ్ మెడల్ ని గెలుచుకున్నారు. ఎం.మనీషా థర్డ్ ఎంఎస్సీ ఎస్ వంద మీటర్ల అథ్లెటిక్ విభాగంలో సిల్వర్ మెడల్ను గెలుచుకున్నారు. జె .నవ్య సెకండ్ ఎంఎస్సీ ఎస్ అథ్లెటిక్ లాంగ్ జంప్ విభాగంలో సిల్వర్ మెడల్ ని గెలుచుకున్నారు. సీఎం కప్ కప్ వారు నిర్వహించిన కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయి జట్టుకు సెలెక్ట్ అయ్యారు. జి.కావ్య శ్రీ థర్డ్ బికాంబీఏ,టి.అన్షిత ఫస్ట్ బీకాంబి ,ఎన్ . భావన ఫస్ట్ బీకాంసిఏ.,వి.మేఘన థర్డ్ బీజడ్ సి.,ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సునీత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.సునీత, కళాశాల కబడ్డీ కోచ్ శివ జ్యోతి, పిడీ వై.చామంతి గెలుపొందిన విద్యార్థినులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు సహకార అందించిన కబడ్డీ కోచ్, కళాశాల పిడి లను అభినందించారు. ముందు ముందు ఇంకా ఇంకా పథకాలు తీసుకొచ్చేలా విద్యార్థులను తయారు చేయాలని తెలియజేశారు.

# ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదు బాధ్యత

## డాక్టర్ మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 11 ఫిబ్రవరి: వికారాబాద్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోలింగ్ కేంద్రంలో వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తన సతీమణి డాక్టర్ సబితా ఆనంద్ మరియు కూతురు వినూత్న ఆనంద్తో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన ఓటుహక్కు అత్యంత విలువైనదని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఓటు వినియోగం కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా, ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాకుండా, సమాజం అభివృద్ధికి మార్గం చూపే బాధ్యత కూడా అని ఆయన స్పష్టం చేశారు. ప్రజలందరూ తమ ఓటు ద్వారా మంచి నాయకత్వాన్ని ఎన్నుకుని ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరచాలని కోరారు.

## కల్లూరు మున్సిపాలిటి ఎన్నికల బందోబస్త్ ను పర్యవేక్షిస్తున్న - అడిషనల్ డీసీపీ (అడ్మిన్)




ఖమ్మం, నేటి శుభోదయ ::: కల్లూరు మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల నేపథ్యంలో పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం సందర్శించి పోలీస్ బందోబస్త్ పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛా యుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## "త్రివేణి"లో ఎస్ ఎఫ్ ఐ టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలో త్రివేణి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కిమ్స్ హాస్పిటల్, వైద్యురాలు యార్లగడ్డ రజిత, త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పేపర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి రజిత మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యార్థులకు పరీక్షల పైన ఉన్న భయాన్ని పోగొట్టడం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం అని తెలియజేశారు. అదే విధంగా విద్యార్థిని విద్యార్థులు ఈ అధునాతన కాలంలో పోటీ ప్రపంచానికి అనుగుణంగా తమ తెలివితేటలు పెంచుకోవాలని విజ్ఞానవంతులుగా మేధావులుగా తయారవ్వాలని తెలిపారు. జిల్లా






కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాడటమే కాకుండా విద్యార్థులను మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధులుగా చేయడం కోసం ఈ టాలెంట్ టెస్ట్ పట్టణ, మండల స్థాయి లలో నిర్వహించడం జరుగుతోంది. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్ పిల్లలకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని , ఎగ్జామ్స్ పట్ల వారికున్న భయాన్ని పోగొట్టుకోవడానికి, అలాగే వారి యొక్క సృజనాత్మకతను పరీక్షించుకోవడానికి ఇట్లాంటి టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని విద్యార్థిని విద్యార్థులు అంతా ఈ చక్కని అవకాశాన్ని వినియోగించుకోవాలని, అలాగే గత 40 సంవత్సరాలుగా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర, జిల్లా కమిటీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పేపర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంగీత, జిల్లా సహాయ కార్యదర్శి సాత్విక, జిల్లా కమిటీ సభ్యురాలు సింధు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనాథ్ ,లోకేష్ ,రమణ, లోహిత్ కుమార్, సాయి గోపి, హారిక ,అశోక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని 22 గ్రామలకు నిధులు మంజూరు

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం(నేటిశుభోదయ) ఫిబ్రవరి 11.: ధర్పల్లి మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు 54.04లక్షల రూపాయలు విడుదలైనట్లు మండల పరిషత్ అధికారి రాజేష్ తెలిపారు. ఈ నిధులను గ్రామలలో పరిశుధ్య నిర్వాహణ, త్రాగునీటి సౌకర్యాల కల్పన కోసం ప్రాధాన్యత క్రమంలో వినియోగించలిని ఆయన సూచించారు. నిధులు విడుదల పట్ల సర్పంచ్ లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధికి ఈ నిధులు ఎంతో దోహదపడుతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలపడం జరిగింది.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఎస్ఎఫ్ఐ మద్దతు

### రంగారెడ్డి జిల్లా నాయకులు సిద్దు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా నాయకులు సిద్దు మాట్లాడుతూ... ఫిబ్రవరి 12న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఎస్ఎఫ్ఐ మద్దతు ప్రకటించిందని తెలియజేశారు దేశంలో జాతీయ విద్య విధానం 20-20 రద్దు చేయాలని వికాస్ విత్ భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లు 2025 రద్దు చేయాలని సమానత్వపు యు జి సి మార్గదర్శకాలు అమలు చేయాలి కేంద్రం ప్రవేశపెట్టిన యూనిట్ బడ్జెట్ సవరించి విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని హనీ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా నాయకులు సిద్దు డిమాండ్ చేశారు

## సిరిగిరిపురం గ్రామంలో బాధిత కుటుంబాలకు పంచాయతీ పాలకవర్గం అండగా ఉంటామని ఏకగ్రీవం

### సిరిగిరిపురం గ్రామంలో ఎవరైనా అకాల మరణం చెందుతే కుటుంబానికి అండగా ఉంటుందని పాలకవర్గం ఏకగ్రీవం



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 11:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శ్రీను మాట్లాడుతూ... గ్రామంలో అనారోగ్య కారణాలవల్ల ఇతర కారణాలవల్ల ఎవరైనా సరే మరణించినట్లయితే గ్రామపంచాయతీ పాలకవర్గం నుంచి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని పాలకవర్గం ఏకగ్రీవం చేయడం జరిగిందని తెలియజేశారు.. జెల్లెల్ల పుష్పమ్మ అనారోగ్యంతో మరణించడంతో పంచాయతీ పాలకవర్గం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శ్రీను మరియు ఉప సర్పంచ్ నాగరాణి మహేష్, వార్డు సభ్యులు.. సత్యనారాయణ చారి, కాసుల ప్రేమలత రవి, ఆవ జంగమ్మ, బండ స్వప్న నరసింహ, గండికోట బాబు, చిట్టే పార్వతాలు, గండికోట ఈదయ్య తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ప్రారంభానికి ముస్తాబవుతున్న రాధకృష్ణ ఆలయం



నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 11.: ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో రాధాకృష్ణ ఆలయం ప్రారంబోత్సవానికి సిద్ధమైంది. ఈ నెల 18వ తేదీ నుండి ఆలయంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని యాదవ సంఘం కార్యదర్శి నవీన్ బుధవారం తెలిపారు. 20వ తేదీన విగ్రహాల ప్రతిష్ఠాపన అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను కించపరచవద్దు

## కోర్టు వ్యాఖ్యలపై కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర అభ్యంతరం

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో పాండురంగ రెడ్డి మాట్లాడుతూ...స్వరాష్ట్ర సాధన కోసం పద్నాలుగేళ్ల పాటు సాగిన ఉజ్వల పోరాటంలో తమ జీవితాలను ధారపోసిన తెలంగాణ ఉద్యమకారుల పట్ల గౌరవనీయ హైకోర్టు చేసినట్లుగా వస్తున్న వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు వేలాది మంది ఉద్యమకారుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



### స్వాతంత్ర్య పోరాటానికి సమానమైన ఉద్యమం తెలంగాణ ఉద్యమం

"ఇంటి స్థలం, పింఛను ఇవ్వడానికి మీరేమైనా స్వాతంత్ర్య సమరయోధులా?" అని న్యాయస్థానం ప్రశ్నించడం ఉద్యమకారుల త్యాగాలను తక్కువ చేసి చూపడమే. 1969 నుండి 2014 వరకు సాగిన పోరాటం ఆధిపత్య పరాయి పాలన నుండి విముక్తి కోసం, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటం. ప్రాణాలకు తెగించి కొట్లాడిన ఉద్యమకారుల త్యాగాలను "బిక్ష"గా చూడటం సరైనది కాదు.

### ఎన్నికల హామీలు రాజ్యాంగబద్ధమైన హక్కు

ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు కేవలం ఓట్ల కోసం మాత్రమే కావు. అవి ఒక సామాజిక వర్గానికి లేదా బాధ్యతాయుతమైన పౌరులకు ఇచ్చే భరోసా. ప్రత్యేక రాష్ట్రంలో తమ బతుకులు మారుతాయని ఆశించడంలో తప్పు లేదు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరడం ప్రతి ఉద్యమకారుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. "ప్రభుత్వం ఎంతమందికని ఇవ్వగలుగుతుంది?" అన్న ప్రశ్న తగదు. అసలు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందే నీళ్లు, నిధులు, నియామకా కోసం. ఉద్యమకారుల పోరాటం వల్లే నేడు రాష్ట్ర ఖజానాకు ఆదాయం వస్తోంది, వేల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాష్ట్రం ఏర్పడటానికి మూలకారకులైన వారి సంక్షేమాన్నిచూడాల్సినబాధ్యత ప్రభుత్వంపై ఉంది.

### న్యాయస్థానాలకు విజ్ఞప్తి:

తెలంగాణ ఉద్యమకారులను కేవలం "లబ్ధిదారులు"గా చూడటం మానుకోవాలని, వారు ఈ రాష్ట్ర నిర్మాతలని పాండురంగా రెడ్డి గుర్తు చేశారు. కోర్టులు చట్టాలను గౌరవించడమే కాకుండా, ప్రజల సెంటిమెంట్లను మరియు చారిత్రక నేపథ్యాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి చేటు చేస్తాయని, తెలంగాణ సమాజం వీటిని సమర్థించదని ఆయన స్పష్టం చేశారు. న్యాయస్థానాలు, న్యాయమూర్తులు మరియు న్యాయవాదులు ఉద్యమకారులకు అండగా నిలవాలని ఆయన కోరారు. కప్పాటి పాండురంగా రెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుడు.

## సంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీలలో ప్రశాంతంగా కొనసాగుతున్న పోలింగ్..

**బ్యాలెట్ బాక్స్‌లు స్ట్రాంగ్ రూమ్‌కు చేరే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..**

**వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించి, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన చార్మినార్ జోన్-VI డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్.**

**ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుపై జిల్లా ఎస్పీ ని ప్రశంసించిన డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్.**




సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 11 నేటి శుభోదయ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా చార్మినార్ జోన్-VI డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్. సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలలో కొనసాగుతున్న పోలింగ్ సరళిని వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించారు.



జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అలజడి లేకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను డీఐజీ పరిశీలించి, ఈ విభాగం గురించి జిల్లా ఎస్పీ వివరిస్తూ, పోలింగ్ లొకేషన్లను లాంగిట్యూడ్, లాటిట్యూడ్ ఆధారంగా రూట్ వారీగా మ్యాపింగ్ చేసి, రూట్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది లైవ్ లొకేషన్లను గూగుల్ మ్యాపింగ్ ద్వారా అనుసంధానం చేసి రియల్ టైమ్ మానిటరింగ్ నిర్వహిస్తూ.. కంట్రోల్ రూమ్ ద్వారా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ పరిస్థితులను నిరంతరం కమ్యూనికేషన్ సాధనాలు, వెబ్ క్యాస్టింగ్ ద్వారా మానిటరింగ్ చేస్తూ, రూట్ మొబైల్ అధికారులు, స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏ ప్రాంతాల్లో ఎంత దూరంలో ఉన్నారో గుర్తించి, ఎలాంటి సమస్య తలెత్తినా అత్యంత సమీపంలో ఉన్న




సంభందిత బలగాలను వెంటనే ఘటన స్థలానికి పంపించే విధంగా సమన్వయం చేస్తోందని తెలిపారు. ఈ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ని మరియు జిల్లా టెక్నికల్ టీంను అభినందించారు. అనంతరం సంగారెడ్డి పట్టణంలోని కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో పోలింగ్ ప్రశాంతంగాకొనసాగుతోందని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టిందని వివరించారు. అలాగే బ్యాలెట్ బాక్స్‌లు స్ట్రాంగ్ రూమ్‌కు సురక్షితంగా చేరే వరకు అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ తదనంతరం ఎలాంటి అల్లర్లు జరగకుండా మరియు కౌంటింగ్ ప్రక్రియా సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ రఘునందన్ రావు, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, ఎలెక్షన్ సెల్ ఇన్స్పెక్టర్స్ ప్రవీణ్ రెడ్డి, సదా నాగరాజు, ఎస్ఐలు హిమబిందు, కావేరీ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా ఏఐ మిషన్‌తో మారనున్న భవిష్యత్తు

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృత్రిమ మేధస్సు రంగంలో భారత్ కు భారీగా పెట్టుబడులు**

**ఇప్పటివరకూ దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో విశాఖలో గూగుల్ దే రికార్డు**

**ఇండియా ఏఐ మిషన్‌తో యువతకు నైపుణ్య శిక్షణ**

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద**



ఏలూరు, ఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశంలోనే కాకుండా ప్రపంచానికి కూడా ఏఐ ప్రతిభను అందించేందుకు భారత ప్రభుత్వం ఏఐ రంగంలో నైపుణ్యాభివృద్ధి , శిక్షణ కార్యక్రమాలు చేపడుతోందన్నారు కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద. వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధస్సు రంగంలో యువతకు నైపుణ్యాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలు, ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడుల వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. స్టాన్‌ఫర్డ్ గ్లోబల్ ఏఐ వైబ్రెన్సీ 2025 నివేదిక ప్రకారం, ఏఐ పోటీతత్వం , ఎకోసిస్టమ్ చురుకుదనం విషయంలో భారత్ ప్రపంచంలో 3వ స్థానంలో నిలిచిందన్నారు. మార్చి 2024లో భారత ప్రభుత్వం దేశంలో సమగ్ర ఏఐ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం రూ. 10,372 కోట్ల వ్యయంతో ఇండియా ఏఐ మిషన్‌ను ప్రారంభించిందన్న కేంద్ర మంత్రి 24 నెలల లోపులోనే ఇండియా ఏఐ మిషన్ దేశంలో ఏఐ ఎకోసిస్టమ్ అభివృద్ధికి బలమైన పునాది వేసిందని తెలిపారు. ఇందులో భాగంగా స్వదేశీ ఫౌండేషన్ మోడల్స్ లేదా లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ అభివృద్ధి కోసం 12 బృందాలను ఎంపిక చేశామని, ప్రత్యేకమైన ఏఐ అప్లికేషన్ల అభివృద్ధికి 30 దరఖాస్తులను ఆమోదించటం జరిగిందన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇప్పటివరకూ 8,000కుపైగా అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 5,000 పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 500 పీహెచ్‌డీ విద్యార్థులకు శిక్షణా సహాయం అందించినట్లు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద వెల్లడించారు. ఇండియా ఏఐ మిషన్ లో భాగంగా నీలిట్ సహకారంతో టియర్-2 మరియు టియర్-3 నగరాలలో ఇప్పటికే 27 ఇండియా డేటా మరియు ఏఐ ల్యాబ్‌లు స్థాపించగా, మరో 543 ల్యాబ్‌లను ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉన్నామని చెప్పారు. ?27 ఇండియా ఏఐ డేటా మరియు ఏఐ ల్యాబ్‌లు స్థాపించబడ్డాయి. వీటిలో డేటా అనోటేషన్, డేటా క్యూరేషన్, డేటా క్లీనింగ్, డేటా సైన్స్ వంటి రంగాలలో ప్రాథమిక స్థాయి కోర్సులు అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

### విశాఖలో గూగుల్ రికార్డు

ఏఐ రంగంలో పెట్టుబడులపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇస్తూ స్టాన్‌ఫర్డ్ ఏఐ ఇండెక్స్ రిపోర్ట్ 2025 ప్రకారం, 2013 నుండి 2024 వరకు భారత్‌లో ఏఐ రంగంలో ప్రైవేట్ రంగం పెట్టుబడులు సుమారు 11.1 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరాయని తెలిపారు. గూగుల్ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌ను స్థాపిస్తున్నట్లు ప్రకటించిందని, సుమారు 15 బిలియన్ అమెరికన్ డాలర్ల ఈ పెట్టుబడి ఇప్పటివరకు భారత్‌లో గూగుల్ చేసిన అతిపెద్ద పెట్టుబడిగా నిలిచిందన్నారు. ?ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా పరిశ్రమలతో సంప్రదింపులు జరిపి కోర్సుల రూపకల్పన చేస్తున్నట్లు చెప్పిన కేంద్ర మంత్రి, సామర్థ్యాలకు అనుగుణంగా ఎప్పుడైనా, ఎక్కడైనా నైపుణ్య సర్టిఫికేట్లు పొందేందుకు పోర్టల్ సౌకర్యం కల్పించినట్లు వివరించారు. ఈ పోర్టల్ లో ఇప్పటివరకు 26.2 లక్షలకుపైగా అభ్యర్థులు నమోదు చేసుకోగా, వారిలో 16.65 లక్షలకుపైగా అభ్యర్థులు వివిధ కోర్సుల్లో చేరి/శిక్షణ పొందారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద వివరించారు. కేంద్రం మంత్రి సమాధానంపై స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. "ఇండియా ఏఐ మిషన్"తో దేశ ఐటీ రంగ రూపురేఖలు మారటంతో పాటు, యువత భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు చేరుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహాత్మాగాంధీ జాతీయ అవార్డుల కార్యక్రమంలో సేవా పురస్కారం అందుకున్న పి.నాగులు ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. హైదరాబాద్ నగరం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ అవార్డు కార్యక్రమంలో సంఘ సేవకులు, వికలాంగుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ పి.నాగులు కి వారు వికలాంగుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న సందర్భంగా వారి విశిష్ట సేవలను గుర్తించి వారికి సేవా పురస్కారం ను సినీ గాయకుడు నల్గొండ గద్దర్ నరసన్న చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం లను అందజేశారు .ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సినీ నటులు పసునూరి శ్రీనివాస్, పటాన్ చెరు పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ, టి ఆర్ పి ఎస్ సంగారెడ్డి జాయింట్ సెక్రటరీ వై.వి రమణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ముంబాయిలో జరిగిన డబ్లూఏఫ్ ఎస్ కేఓ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్-2026 పోటీలలో

### ఛాంపియన్ షిప్ ట్రోఫి గెలిచిన స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు

### దుబాయ్‌లో జరిగే ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీకి అర్హత సాధించిన విద్యార్థులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం స్థానిక శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు ఆసియా ఇంటర్నేషనల్ డబ్లూఏఫ్ ఎస్ కేఓ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్-2026 పోటీలలో అండర్-14 కుమిటే బాలుర విభాగంలో ఎస్.కె.అద్నాన్ బంగారు పతకం, కటా విభాగంలో సిల్వర్ పతకాలు సాధించారు. అండర్-12 కుమిటే బాలికల విభాగంలో రెడ్డిబోయిన సోనాక్షి సిల్వర్ పతాకాన్ని , కటా విభాగంలో బ్రాంజ్ పతకం సాధించారు . ఏప్రిల్ 26న దుబాయ్‌లో జరగబోయే ఇంటర్నేషల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీకి అర్హత సాధించినారు. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు ఆసియా ఇంటర్నేషనల్ స్థాయిలో తమ కరాటే నైపుణ్యాలను ప్రదర్శించి తిరుగులేని శక్తిగా నిలిచి వారి అత్యుత్తమ ప్రదర్శనతో చాంపియన్ షిప్ టోఫీ, అవార్డులు కైవసం చేసుకుని విజయ దుంధుభి మోగించి ప్రముఖుల చేత అభినందనలు పొందడం జరిగింది. స్కూల్‌లో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్‌రావు, కృష్ణవేణి ట్రోఫి, పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు, 14, 12 సంవత్సరాల వయస్సులోనే కరాటేలో ఆసియా ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ విజేతలు కావడం గొప్ప విషయం అంటూ తమ పాఠశాలలో ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను అమలుపరుస్తున్నందున అన్ని రంగాలలో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెంది అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, కోచ్ ఎస్.కె.ఖాసీం, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.

## డీకోన్ మోడ్యులర్ ఫ్యాక్టరీ ఇంటీరియర్ డిజైన్ స్టూడియో ప్రారంభం..

### ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ..: శేరిలింగంపల్లి డివిజన్ లో గల నార్నె ఈస్టేట్స్ మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డీకోన్ మోడ్యులర్ ఫ్యాక్టరీ ఇంటీరియర్ డిజైన్ స్టూడియోను బుధవారం రోజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కార్పొరేటర్ ఈసందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని, స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పది మంది యువతకు ఉపాధి కల్పించినందుకు డీకోన్ మోడ్యులర్ ఫ్యాక్టరీ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రోషిని, అనూప్ మీశ్రా, కయితీ కొండల్ రావు, సీనియర్ నేత చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతా

### నీతి నిజాయితీ, నిబద్ధతతో పనిచేసా

### రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు సూర్యనారాయణ



విజయవాడ, ఫిబ్రవరి 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై రాజిలేని పోరాటం చేసానని, యూనియన్ లలో వివిధ స్థాయిలలో నీతివంతంగా నిబద్ధతతో పనిచేసే అవకాశం లభించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ అన్నారు. విజయవాడ విద్యాధరపురంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు.యూనియన్ లోకి ప్రవేశించి 36 సంవత్సరాలైన సందర్భంగా కేక్ కట్ చేయించి సత్కారించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ 42 సంవత్సరాల తన ఉద్యోగ జీవితంలో 36 సంవత్సరాల పాటు ఉద్యోగుల యూనియన్లలో వివిధ స్థాయిలలో అత్యంత నీతివంతంగా నియమబద్ధంగా పనిచేసే అవకాశం లభించిందని అన్నా రు. ఆ అనుభవంతోనే ఈ సంస్థ ను ప్రారంభించానని భజనతో కాదు బాధ్యతతో - పార్టీలతో కాదు ప్రభుత్వం తో " అనే నినాదంతో



పనిచేస్తున్నామని అన్నారు. రాష్ట్రప్రభుత్వమహిళా ఉద్యోగుల సంఘ అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి మాట్లాడుతూ నీతి నియమాలతో పనిచేసే నాయకుడుతో కలిసి పనిచేయడంఅదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ సందర్భంగా అద్యక్షునికి అభినందనలు తెలుపుతూ తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలెండరునుసూర్యనారాయణకు అందచేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సంస్థ ప్రధాన కార్యదర్శి రమేష్, ఎన్.టి. ఆర్.జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరరావు,కూనప రెడ్డి, రామారావు, మహిళా విభాగ కోశాధికారి ఇందిరా దేవి తదితర సభ్యులు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో సామాన్య ఉద్యోగుల స్థాయి నుండి ఉన్నత ఉద్యోగుల సమస్యలను ఎంతో నిబద్ధతతో పరిష్కరిస్తున్న ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థ అధ్యక్షులు సూర్యనారాయణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సభ్యులు, అభిమానులు ఆకాంక్షించారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహణ.



బోనకల్ నేటి శుభోదయ ఫిబ్రవరి 11 : ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మండలం లోని స్థానిక షైన్ హై స్కూల్ లో బుధవారం పదవ తరగతి చదివే విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు 3000, 2000, 1000 రూపాయలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు బోర్డ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న సమయం లో ఈ పోటీ పరీక్ష విద్యార్థులకి ఎంతగానో ఉపయోగపడుతుందని,ఈ పరీక్షని నిర్వహించిన ఎస్ ఎఫ్ ఐ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కొత్తగూడెం,ఇల్లందు అశ్వరావుపేటలలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళని పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఇల్లందులో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తును పరిశీలించారు.మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.



# రూ.168 కోట్ల అభివృద్ధితో నేరేడ్‌మెట్-యాప్రాల్‌కు కొత్త రూపం

### ఐదేళ్ల పాలనను 'స్వర్ణయుగం'గా పేర్కొన్న 136వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి



నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 11:(**నేటి శుభోదయ**): నేరేడ్‌మెట్ 136వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గత ఐదేళ్లు నేరేడ్‌మెట్--యాప్రాల్ ప్రాంతాల అభివృద్ధి చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిపోతాయని ఆయన స్పష్టం చేశారు. మాటలకంటే పనులతోనే ప్రజల విశ్వాసం గెలుచుకున్నామని అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో రికార్డు స్థాయిలో రూ.168 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. రోడ్లు, డ్రైనేజీలు, థీమ్ పార్కులు, కమ్యూనిటీ హాల్లు, శ్మశానవాటికలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాత్రమే రూ.108 కోట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు.

### బాక్స్ డ్రెయిన్లతో వరద సమస్యకు శాశ్వత పరిష్కారం

డివిజన్‌లో తరచూ ఎదురయ్యే వరద సమస్యకు పరిష్కారంగా రూ.53 కోట్లతో బాక్స్ డ్రెయిన్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు చెప్పారు. యాప్రాల్‌లో నాగి రెడ్డి చెరువు నుంచి కాప్రా చెరువు వరకు రూ.43 కోట్లతో ప్రధాన డ్రెయిన్ నిర్మాణం, ఎంప్లాయీస్ కాలనీలో రూ.6 కోట్లు, అందాల్ హోమ్స్‌లో రూ.2 కోట్లు, బ్యాంక్ కాలనీలో రూ.3 కోట్లతో డ్రెయిన్ల పనులు పూర్తయ్యాయని వివరించారు.

### చెరువుల సుందరీకరణ, భద్రతపై ప్రత్యేక దృష్టి

ఆర్‌కేపురం చెరువు సుందరీకరణకు రూ.6 కోట్లు, నేరేడ్‌మెట్ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ.1 కోటి వెచ్చించినట్లు తెలిపారు. ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని రూ.30 లక్షలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేసినట్లు చెప్పారు.

### ఎంపీ సహకారంతో అదనపు అభివృద్ధి

ఈటల రాజేందర్ మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన తరువాత డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. ఎంపీ సిఫారసు లేఖల ద్వారా సుమారు రూ.4.16 కోట్ల విలువైన పనులకు మంజూరులు లభించాయని తెలిపారు. అమ్ముగూడ శ్మశానవాటిక అభివృద్ధి, కాలనీల్లో కొత్త బోర్‌వెల్స్ ఏర్పాటు, కొన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు ఈ నిధులతో చేపట్టామని వివరించారు.

### రాజకీయాలకు అతీతంగా సమాన అభివృద్ధి

రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం చేశామని, ఆ తర్వాత ప్రతి కాలనీ మనదే, ప్రతి ప్రజా సమస్య మన బాధ్యత అన్న నిబద్ధతతో పనిచేశామని కొతపల్లి మీనా ఉపేందర్ రెడ్డి తెలిపారు. పార్టీ భేదాలు లేకుండా ప్రతి కాలనీకి సమానంగా అభివృద్ధి అందించామని స్పష్టం చేశారు. డివిజన్‌లో సగానికి పైగా కాలనీల్లో 100 శాతం మౌలిక వసతులు కల్పించామని, మొత్తం మీద 60--70 శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయని చెప్పారు. మిగిలిన పనులు కూడా త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

### కొత్త ప్రతిపాదనలు సిద్ధం

ఇంకా రూ.15--20 కోట్ల విలువైన కొత్త అభివృద్ధి ప్రతిపాదనలను జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ మరియు జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్లకు సమర్పించినట్లు తెలిపారు. అభివృద్ధి ఆగదని, నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ ఐదేళ్ల కాలంలో తమకు అండగా నిలిచిన కాలనీ అధ్యక్షులు, సభ్యులు, అధికార యంత్రాంగం, మీడియా మిత్రులు మరియు ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పదవి ముగిసినా సేవ ఆగదని, నేరేడ్‌మెట్--యాప్రాల్ అభివృద్ధి కోసం ఎప్పటికీ ముందుండే నాయకత్వం తమదేనని ధీమా వ్యక్తం చేశారు.

# వినాయకనగర్ అభివృద్ధికి రూ.65 కోట్ల కృషి

### ఐదేళ్ల సేవా ప్రయాణంపై మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సమీక్ష......



నేరేడ్ మెట్,వినాయకనగర్, ఫిబ్రవరి 11:(**నేటి శుభోదయ**): వినాయకనగర్ డివిజన్‌లో ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తన సేవా కాలానికి సంబంధించిన ముఖ్యాంశాలను వెల్లడించారు. 2021 ఫిబ్రవరి 11న బాధ్యతలు స్వీకరించినప్పుడు డివిజన్‌లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉన్నదని ఆమె గుర్తుచేశారు. ఆ సమయంలో అనేక కాలనీల్లో సరైన రహదారులు లేకపోవడం, పాత డ్రైనేజీ వ్యవస్థ కారణంగా తరచూ మురుగు పొంగిపొర్లడం, స్వల్ప వర్షానికే నీటిమునిగిన పరిస్థితులు నెలకొనేవని పేర్కొన్నారు. ప్రధాన రహదారులపైనా డ్రెయిన్ల లీకేజీలు సమస్యగా ఉండేవని తెలిపారు. నిధుల కొరత, పరిమితుల మధ్య కూడా ప్రజల సహకారంతో మరియు జిహెచ్ఎంసి, నీటి బోర్డు, విద్యుత్ శాఖల సమన్వయంతో సుమారు రూ.65 కోట్ల నిధులు సమీకరించి డివిజన్ అభివృద్ధికి వినియోగించామని తెలిపారు. ముఖ్యంగా వరద సమస్య పరిష్కారానికి 19 స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు (ఆర్‌సీసీ పైప్ లైన్లు, బాక్స్ డ్రెయిన్లు) నిర్మించామని వివరించారు. దీనదయాళ్‌నగర్, కాకతీయనగర్, జె.కె.కాలనీ, రేణుకానగర్, శివనగర్, వినోభానగర్, చంద్రగిరి కాలనీ, వినాయకనగర్ బస్తీ, ఈస్ట్ ఆనంద్‌బాగ్ ప్రాంతాల్లో ఈ పనులు చేపట్టడంతో వరద ముప్పు గణనీయంగా తగ్గిందన్నారు. అలాగే నాలాల డిసిల్టింగ్ పనులు విస్తృతంగా నిర్వహించామని తెలిపారు. తన పదవీకాలంలో డివిజన్‌లో సుమారు 80 శాతం రహదారులు, 60 శాతం భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. తాగునీటి సరఫరా క్రమబద్ధీకరణ, పైప్‌లైన్ల మార్పులు, నీటి ఒత్తిడి సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో సింగిల్ ఫేజ్ లైన్లను త్రీఫేజ్‌గా మార్పు చేయడం, కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం, వంగిన స్తంభాలను సరిచేయడం, అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లు ప్రతిష్ఠించడం వంటి పనులు చేపట్టామని తెలిపారు. అనేక ప్రాంతాల్లో కొత్త వీధిదీపాలు ఏర్పాటు చేసి చీకటి సమస్యను నివారించామని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా చెత్త సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘాల సహకారంతో చెత్త పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అనధికార డంపింగ్‌ను పూర్తిగా నియంత్రించగలిగామని చెప్పారు. బండచెరువులోకి ప్రవేశిస్తున్న మురుగు నీటిని రూ.2.4 కోట్ల వ్యయంతో ఆర్‌సీసీ పైప్ లైన్ ద్వారా లాలాపేట ప్రధాన లైన్‌కు మళ్లించినట్లు తెలిపారు. బండచెరువు వాకర్స్ పార్క్, బేబీ పాండ్ వద్ద వీధిదీపాలు, బోర్‌వెల్ ఏర్పాటు చేసి పచ్చదనాన్ని పెంపొందించామని వివరించారు. చెరువు శుభ్రత కోసం రూ.15 లక్షలతో డిసిల్టింగ్ పనులు చేపట్టామని తెలిపారు. అక్రమ ఆక్రమణలతో నిలిచిపోయిన ఆనంద్‌బాగ్ పార్కును స్వాధీనం చేసుకుని అందమైన పార్క్‌గా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. అనేక కమ్యూనిటీ హాల్లకు మరమ్మతులు చేసి అసంపూర్ణ నిర్మాణాలను పూర్తి చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ సంఘాలు, ప్రజలు, జిహెచ్ఎంసి సిబ్బంది, నీటి మరియు విద్యుత్ శాఖల అధికారులు, పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. బడ్జెట్ పరిమితుల కారణంగా పనుల్లో జాప్యం జరిగిన సందర్భాల్లో ప్రజలు సహనంతో సహకరించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కొన్ని పనులు కొనసాగుతున్నాయని, అవి త్వరగా పూర్తి చేయడమే కాకుండా మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయింపచేసి ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్ల సేవా కాలం తనకు అపార సంతృప్తిని ఇచ్చిందని, ప్రజలతో కలసి పనిచేసే అవకాశం దక్కడం తన అదృష్టమని క్యానం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.

# బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన

రాజేంద్రనగర్,ఫిబ్రవరి11(నేటి శుభోదయ):బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రధాన రహదారి పరమేష్ కేఫ్ చౌరస్తా దగ్గర అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. గండిపేట మండల పరిధిలో ఉన్న బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి ఆశలు కల్పించి చివరికి దగా చేసిందని,అఖిలపక్షం పేరుతో బండ్లగూడ కార్పొరేషన్ ను సైబరాబాద్





మున్సిపల్ కార్పొరేషన్ లో కలిపే వరకు పోరాటం చేస్తామని,అఖిలపక్షం పేరుతో పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు ప్రజల్ని మభ్యపెట్టి దగా చేసిందని నిరసిస్తూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ ప్రభుత్వ వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజ్ మాట్లాడుతూ..బండ్లగూడ జాగీర్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది పరిపాలన తప్పిద మే కాదు ఇది ప్రజలపై చేసిన రాజకీయ ద్రోహం అని అన్నారు.అఖిలపక్షం పేరుతో సైబరాబాద్ లో కలిపే వరకు పోరాటం చేస్తాం అని ప్రజలకు ఆశలు చూపించి పెద్ద పెద్ద మాటలు మాట్లాడినా కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎక్కడున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.నార్సింగి,మణికొండ మున్సిపాలిటీలను సైబరాబాద్ కార్పొరేషన్ లో కలిపినప్పుడు అదే గండిపేట మండలంలో ఉన్నా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ని మాత్రం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఏంటి అని ఇది పొరపాటు కాదు,ఇది రాజకీయ స్పష్టమైన కుట్ర అని అన్నారు.అభివృద్ధి చెందుతున్న సైబరాబాద్ తో బండ్లగూడ కార్పొరేషన్ ని కలపాల్సిన చోట,ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి,వెనుక తలుపుల రాజకీయాలతో ఈ నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ దగా రాజకీయాలకు నిదర్శనమని నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.సర్కిల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..గండిపేట మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అసలు ముఖాన్ని చూస్తున్నారని,హామీలు ఇవ్వడం ఆశలు చూపించడం,చివరికి ప్రజలను మోసం చేయడం,ఇదే కాంగ్రెస్ రాజకీయ సంస్కృతి అని మరోసారి నిరూపితమైందని రవీందర్ రెడ్డి అన్నారు.అఖిలపక్షం పేరుతో పోరాటం చేస్తాం అన్నారు.కాంగ్రెస్ నాయకులు కానీ ఆ పోరాటం ఎక్కడ,ప్రజలతో ఇచ్చిన మాటలకు విలువ ఎక్కడ,నార్సింగి మణికొండలను సైబరాబాద్ లో కలిపినప్పుడు బండ్లగూడ జాగీర్ ని మాత్రం జిహెచ్ఎంసి లోకి తోసేయడం ప్రజల మీద చేసిన



నమ్మకద్రోహం అని రవీందర్ రెడ్డి అన్నారు.ఇది పరిపాలన నిర్ణయం కాదు ఇది కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రాజకీయ దురాలోచన అని రవీందర్ రెడ్డి అన్నారు.ప్రజల భవిష్యత్తుతో ఆడుకునే నిర్ణయం,ప్రజల అభివృద్ధిని అడ్డుకునే నిర్ణయం అని వారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించుకోవాలి ప్రజల సహనాన్ని బలహీనతగా భావిస్తే అది మీకే నష్టం,తప్పుడు నిర్ణయం మార్చే వరకు బండ్లగూడ జాగిర్ను సైబరాబాద్ కార్పొరేషన్ కలిపే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో కలిసి పోరాటం చేస్తుందని రవీందర్ రెడ్డి అన్నారు.సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ గండిపేట మండల ప్రజలకు చేసిన అన్యాయం చరిత్రలో గుర్తుండిపోతుందని,ప్రజలకు ఆశలు చూపించి అఖిలపక్షం పేరుతో నమ్మించి చివరికి దగా చేయడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని రాముడు యాదవ్ అన్నారు.అభివృద్ధి చెందుతున్న సైబరాబాద్ కార్పొరేషన్ ప్రాంతంలో కలపాల్సిన అవసరం ఉందని అందరికీ తెలుసు కానీ ప్రజల మాట వినకుండా,ప్రజల భవిష్యత్తును పక్కనపెట్టి బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ను జిహెచ్ఎంసిలో విలీనం చేయడం ప్రజల ఆకాంక్షల పై నీళ్ళు చల్లడ మేనని రాముడు యాదవ్ అన్నారు.మేము చాలా స్పష్టంగా చెబుతున్నాం ఈ నిర్ణయం ప్రజలకు వ్యతిరేకం ఈ నిర్ణయం అభివృద్ధికి అడ్డంకి ఈ నిర్ణయం పూర్తిగా తప్పుడు నిర్ణయం ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ ను సర్కిల్ గా కొనసాగిస్తూ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని,అలా జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజలతో కలిసి ఉద్యమం కొనసాగిస్తామని,ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బండ్లగూడ జాగిర్,కిస్మత్పూర్ హైదర్ షాకోట్ డివిజన్ ప్రజలు గండిపేట మండల ప్రజలు తగిన విదంగా బుద్ధిచెప్పుతారని రాముడు యాదవ్ అన్నారు.ఈ ఆందోళన నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్,నవీన్ ముదిరాజ్,శాంతి కుమార్,పెంటయ్య యాదవ్, పాండు,మల్లుల చందు,శాంతి నాయక్, రాజేష్,రాజ్ కుమార్, చంద్రశేఖర్,ఇంతియాజ్, రంజిత్,ఇస్మాయిల్, పెంటయ్య, గణేష్,రాకేష్,అఫ్రోజ్,వెంకటేష్, ఉదయ్ గౌడ్,నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు,

## రైతు బజార్ ఆరోపణలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలి

### గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



గన్నవరం, ఫిబ్రవరి 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గన్నవరం రైతు బజార్ లో అవినీతి జరుగుతుందంటూ వచ్చిన ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. గన్నవరం రైతు బజార్ లో దుకాణాల కేటాయింపులో అవినీతికి పాల్పడుతున్నట్లు, టమాట, దుంపల విక్రయాలు ఓ వ్యక్తి కనుసన్నల్లో జరుగుతున్నట్లు కొన్ని చానళ్లలో కథనం ప్రసారమైందన్నారు. ఛానల్ లో వచ్చిన కథనాలకు స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ రైతు బజార్ లో జరుగుతున్న కార్యకలాపాలపై ఆరా తీశారు. దుంపల విక్రయాల్లో అక్రమాలు జరుగుతున్నాయా లేదా అని అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. సదరు ఛానల్లో వచ్చిన ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజాలను నిగ్గు తేల్చాలని, అక్రమాలున్నట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. రైతులు, వినియోగదారుల శ్రేయస్సు కోసం ఏర్పాటుచేసిన రైతు బజార్లలో అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గన్నవరం నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలకు చోటు లేదని, అక్రమాలను ఎట్టి పరిస్థితులను సహించేది లేదని యార్లగడ్డ హెచ్చరించారు. గన్నవరం రైతు బజార్ నిర్వహణలో ఏవైనా లోటుపాట్లు ఉంటే పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## శంషాబాద్ జోన్ ను హైదరాబాద్ గ్రేటర్ కార్పొరేషన్ లో విలీనం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్న కోన్నమోల్ల శ్రీనివాస్





రాజేంద్రనగర్,ఫిబ్రవరి11(నేటి శుభోదయ):శంషాబాద్ జోన్ ను హైదరాబాద్ గ్రేటర్ కార్పొరేషన్ లో విలీనం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ కోన్నమోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి శంషాబాద్ జోన్ ప్రజల ఆగ్రహాన్నివ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోణమొల్ల శ్రీనివాస్,హరికృష్ణ,కుమ్మరి అర్జున్, పవిత్ర సాగర్, దేవేందర్,శ్రీకాంత్ యాదవ్,శివ ముదిరాజ్, మురళి గౌడ్, గౌస్,యాదగిరి,ఫయాజ్, సురేష్,టిల్లు, చంద్రశేఖర్ యాదవ్,అర్షద్,జాషువ,తదితరులు పాల్గొన్నారు .ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



## శంషాబాద్ ప్రాంతాన్ని ఆగం చేయాలనుకుంటున్నారా..




రాజేంద్రనగర్,ఫిబ్రవరి11(నేటి శుభోదయ):శంషాబాద్ ప్రాంతాన్ని ఆగం చేయాలనుకుంటున్నారా.. మూడు జోన్లుగా విభజించిన గ్రేటర్ ని నాలుగు జోన్ లో విభజిస్తే ఏమవుతుంది.కేవలం కార్పొరేటర్లు నామినేట్ పదవుల కోసమే నా అందరూ పాకులాడేది ప్రాంతం కోసం కాదా..శంషాబాద్ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తారా..ప్రజల స్థితిగతులను తెలుసుకోరా,ఎందుకు ఈ రాజకీయ వ్యభిచారము.. మూకుమ్మడిగా కలిసి ఉద్యమిస్తూ ప్రాంతాన్ని కాపాడుకోలేమా..మరో గ్రేటర్ మున్సిపల్ ఏర్పాటు చేయలేరా.. అది శంషాబాద్ గా నామకరణం చేయలేరా..స్థానిక ప్రజాప్రతినిధులు ఉలుకు పలుకు లేదు..పదవులు అలంకరణ కాదు, ప్రాంతం ముఖ్యం..కాబట్టి రాజీనామాకు సిద్ధపడండి.. కాంగ్రెస్ కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు.

## రేషన్ పంపిణీ కేంద్రం కొరకు వినతిపత్రం సమర్పించిన గ్రామ సర్పంచ్




నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (నేటిశుభోదయ) ఫిబ్రవరి11.: సిరికొండ మండలంలోని గోప్యతండా గ్రామ పంచాయతీ పరిధిలో రేషన్ సరఫరా కోసం గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామానికి సమీపంలో రేషన్ పంపిణీ కేంద్రం లేకపోవడంతో కొండాపూర్ గ్రామంలో గల రేషన్ పంపిణీ కేంద్రానికి సుమారు 3 కిలోమీటర్లు వెళ్ళి సరుకులు తెచ్చుకోవాల్సి వస్తోందని గ్రామంలోని మహిళలు, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాన్ని గ్రామసభలో చర్చించిన గ్రామస్తులు తమ గ్రామంలోనే రేషన్ పంపిణీ కేంద్రం ఏర్పాటు చేయలిని ఏకగ్రీవంగా తీర్మానించారు.

## జంభుపట్నం గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులకు 'కంబాల' చేయూత..

### పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం 25 కీలో బియ్యం పంపిణీ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె); అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. కోరుకొండ మండలం కొత్త జంబూపట్నం గ్రామానికి చెందిన కాకర పల్లి దేవి అనే మహిళా తాటాకిల్లు ఇటీవలే జరిగిన కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయింది. ఇంట్లో వంట సామాగ్రి, సామాన్లు మొత్తం దగ్ధమయ్యాయి. ఈ విషయాన్ని జంబూపట్నం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు నాగ రమేష్, శ్రీమతి వీరాంజలి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం, 25 కిలోల బియ్యం ప్రకటించారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో వాటిని రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బుధవారం బాధితుల వద్దకు వెళ్లి వారికి అందజేసి, పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, చింతల కన్నారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



రాజేంద్రనగర్,ఫిబ్రవరి11(నేటి శుభోదయ): జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం.జీహెచ్ఎంసీ,మల్కాజ్‌గిరి,సైబరాబాద్ లను కార్పొరేషన్లుగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు.జీహెచ్ఎంసీ కార్పొరేషన్ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్,సైబరాబాద్ కార్పొరేషన్ కమిషనర్‌గా శ్రీజన,మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కమిషనర్‌గా వినయ్ కృష్ణా రెడ్డిలను నియమించిన ప్రభుత్వం.వీరితో సహా 10 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ.సింగరేణి సిఎండీగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

## భారత ఓడరేవులు( పోర్టల్ ) ఉద్యోగ ఫలితాల్లో సత్తా సాటిన తెలంగాణ యువకుడు

### సివిల్ ఇంజనీరింగ్ లో జాతీయస్థాయిలో 5వ ర్యాంక్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ రైల్వే కాలనీకి చెందిన షేక్ సలీం బుధవారం వెలువడిన జాతీయ ఓడరేవులు( పోర్టల్ ) సివిల్ ఇంజనీరింగ్ ఫలితాలలో (హాల్ టికెట్ నెంబర్ ఐపి 525007943) 160 మార్కులకు గాను 146.25 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో ఐదవ ర్యాంక్ ను కైవసం చేసుకున్నాడు. దేశవ్యాప్తంగా సివిల్ ఇంజనీరింగ్ అర్హత కలిగిన 14 పోస్టులు వెలువడిగా వీటిలో 9 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు ఉండగా 5 అసిస్టెంట్ మేనేజర్ ( ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఫెసిలిటీస్ ) పోస్టులు ఉన్నాయి. వీటిలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు అర్హత సాధించాడు. ఈ నియామక పరీక్ష 2025 డిసెంబర్ 2వ తేదీన నిర్వహించారు. నాగులవంచ రైల్వే కాలనీలో 2002 జనవరి 2 తేదీన జన్మించిన సలీం 1 నుండి 10వ తరగతి వరకు ఖమ్మంలోనే కేంద్రీయ విద్యాలయంలో, ఇంటర్మీడియట్ న్యూ విజన్ కళాశాల విద్యను అభ్యసించి 2020 ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించి తెలంగాణలో ఐదో ర్యాంకు సాధించాడు. ఎన్ఐటి వరంగల్ నందు 2024 లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో బీటెక్ పూర్తి చేశారు. సివిల్ ఇంజనీరింగ్ లో ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్(ఐఈఎస్) సాధించడమే తన లక్ష్యమని తెలిపారు. ఇతని తండ్రి నాగుల్ మీరా ఖమ్మంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మామిళ్ళగూడెం నందు ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్నాడు.జాతీయస్థాయిలో తమ గ్రామానికి చెందిన యువకుడు విజయం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## పలకా బలపం పట్టాల్సిన చేతులు!..

### పలుగుపార పట్టాయి!..

### అభం!శుభం!తెలియని చిన్నారులపరిస్థితి?!...



వి.ఆర్.పురం,ఫిబ్రవరి11(నేటి శుభోదయ ప్రతినిధి) నివ్వెరపోయే నిజాలు పలకా బలపం పట్టాల్సిన చేతులు "పలుగు" పార పట్టాయి".గిరిజనుల కోసం వెచ్చించే నిధులు ఏంచేస్తున్నారు. ఏజెన్సీపల్లెల్లో ఇలాంటి దృశ్యాలు ఎన్నో!కనీసం ఒంటినిండా దుస్తులు కూడాలేని అభం,శుభం,తెలియని అమాయక పిల్లల పరిస్థితి చూస్తే మీకే అర్థంమౌతుంది చిరిగిన బట్టలు, రక్తహీనతతో ఉన్న ఈ చిన్నారులను చూస్తే హృదయం తర్రుక్కుపోతుంది. దేశం ఎంతో సాధించింది.ఇదేనా? చదువుకుధూరంమౌతున్న గిరిబిడ్డలు ఎందరో? బహిరంగ సభల్లోమాటలుకాదు,అసెంబ్లీ లాబీల్లో ప్రసంగాలుకాదు నిజజీవితంలో ఏజెన్సీగ్రామాల్లో తొంగిచూడండి పరిస్థితి మీకే అర్థమవుతుంది (తెలుస్తుంది) ఇంకా అర్ధాకలితో చిద్రంఔతున్న బ్రతుకులు ఎన్నో ఉన్నాయి చూడండి. పోషకాహారం లేక "ఒంటికి బట్టలులేక",కడుపుకి తిండిలేక"సరైన టైంకీ చదువులేక సమస్యలు ఎదుర్కొంటున్న పల్లె బ్రతుకులు ఎన్నో...(మళ్లీ మంచి కథనంతో!)



## మోడల్ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బుద్వేల్ గ్రామానికి చెందిన స్మశాన వాటిక అభివృద్ధిలో శూన్యం

రాజేంద్రనగర్,ఫిబ్రవరి11(నేటి శుభోదయ):రాజేంద్రనగర్‌లో చూస్తుంటే,మునుపెన్నడూ లేనటువంటి అభివృద్ధి,మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.గత 30 ఏళ్ల క్రితం మారుమూల గ్రామంగా ఉన్న ప్రాంతం,ప్రధానమైన మోడల్ రాజేంద్రనగర్ నియోజకవర్గంగా ఎదగడం అతిశయోక్తి కాదు.ఈ అభివృద్ధికి కృషి చేసిన నాయకులకు శతకోటి వందనములు.పేరుపేరునా అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.అయితే,ఇన్ని మార్పులు జరిగినప్పటికీ,దశాబ్దాలుగా బుద్వేల్ గ్రామంలో స్మశాన వాటికలు ఉన్న ఒక మోడల్ స్మశాన వాటిక లేకపోవడం విచారకరం.గత పది సంవత్సరాలుగా ఈ అంశంపై ఎన్నో సమావేశాలు జరిగినా,అవి తర్వాత నిర్వీర్యం కావడం బాధాకరం.కొత్త కాలనీలు ఏర్పడటం,డ్రైనేజ్,రోడ్లు,ఎలక్ట్రికల్ లైన్లు వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్న ఈ సమయంలో,కొత్తగా ఏర్పడినటువంటి కాలనీ నివాసతులకు బుద్వేల్ గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా ఒక మోడల్ స్మశాన వాటిక నిర్మించడం అత్యవసరం.రాబోయే జిహెచ్ఎంసి కార్పొరేషన్ ఎన్నికల సందర్భంలో ప్రతి కాలనీ వాసులు తమ ప్రతినిధులను ప్రశ్నించి,ఈ అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని కోరుతున్నాను.కిస్మత్‌పూర్ బిర్జు వైపు వెళ్తున్న ప్రాంతంలో,మూసీ నది పక్కన ఉన్న అనుకూల స్థలంలో మరి ఎక్కడైనా మూసి నది పక్కన ఒక ఆధునిక,శుభ్రమైన మోడల్ స్మశాన వాటిక నిర్మించాలని గ్రామ ప్రజల తరఫున,కొత్తగా ఏర్పడిన కాలనీ అధ్యక్షుల తరఫున,అలాగే అన్ని రాజకీయ పార్టీల నాయకులు,సీనియర్ నాయకులను మరీ మరీ వేడుకుంటున్నాను.బుద్వేల్ గ్రామం కొత్త--పాత నివాసితుల సమిష్టి కృషితో అభివృద్ధి చెందుతోంది.అదే విధంగా,ఈ మౌలిక సదుపాయం కూడా త్వరలోనే సాకారం కావాలని సాయి కృష్ణ కాలనీ బి.శ్రీనివాస్ ఆశిస్తున్నాను అని కోరారు.

## రోడ్డు పక్కన చెత్తను డంపు చేస్తున్న ఆటో డ్రైవర్ కు రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి ఉప కమిషనర్ పదివేల రూపాయల జరిమానా




రాజేంద్రనగర్,ఫిబ్రవరి11(నేటి శుభోదయ): రోడ్డు పక్కన చెత్తను డంపు చేస్తున్న ఆటో డ్రైవర్ కు రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి ఉప కమిషనర్ పదివేల రూపాయల జరిమానా విధించారు. బండ్లగూడ ప్రాంతానికి చెందిన హుస్సేన్ ఆటోలో చెత్తాచెదారాలతో పాటు కుళ్ళిపోయిన ఉల్లిగడ్డను తీసుకువచ్చి ఆర్మీ స్కూల్ ప్రాంతంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో బుధవారం ఉదయం డంపు చేస్తున్నాడు.ఇదే సమయంలో పారిశుద్ధ పనులను పర్యవేక్షిస్తూ వస్తున్న ఉప కమిషనర్ సురేందర్ రెడ్డి విషయాన్ని గమనించి ఆటో డ్రైవర్ హుస్సేన్ ను ఆపి వివరాలు అడిగి తెలుసుకున్నారు.రెండు పక్కన చెత్తాచెదారాలను డంపు చేయడం జిహెచ్ఎంసిఆక్ట్‌ప్రకారం విరుద్ధమన్నారు. చెత్తను డంపు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ఉప కమిషనర్ పదివేల రూపాయల జరిమానా విధించారు. మరోసారి డంపు చేస్తే వాహనాన్ని జప్తు చేస్తామని హెచ్చరించారు.










## ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ఆలోచనా ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి!..

### పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ బహుకరణ!..




వి.ఆర్.పురం,ఫిబ్రవరి11(నేటి శుభోదయ ప్రతినిధి): వరరామచంద్రాపురం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ఆలోచనలు ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఎం.ఈ.ఓ,సి.హెచ్ బాబూరావు,కోరారు.బుధవారం జిల్లాపరిషత్, పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాఠశాలలోని 6,తరగతి నుండి 10వతరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న 382 మంది బాల, బాలికలకు సురక్షితమైన తాగునీరు అందించటంకోసం సుమారు రూ.60,000/- వేల రూపాయల విలువచేసే మినరల్ వాటర్ ప్లాంట్ ను తమసొంత డబ్బులతో కొనుగోలుచేసి మానవత్వంచాటుకున్నారని వివరించారు.విద్యార్థిని, విద్యార్థులకు తాగునీరు అందించేందుకు తమసొంత డబ్బులతో పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందించిన జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి - 2 చిచ్చడి.బాబురావుఅభినందించారు. ప్రభుత్వాలు అన్నీ చేయలేవని,మనంపనిచేసే పాఠశాలలకు,అక్కడ విద్యను అభ్యసిస్తున్నవిద్యార్థిని,విద్యార్థులకుమనవంతుగా,మనంఏదోఒకటి చేయాల్సినఅవసరం ఉందని ఆయనగుర్తు చేశారు.వరరామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల ఆలోచనా తీరును ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోడె.అజయ్,ఉపాధ్యాయిని, ఉపాద్యాయులుమానె.వెంకటలక్ష్మి, చిక్కా రాజేశ్వరి,కుంజా అనురాధ,సున్నం చంద్రరావు, కారం.సత్తిబాబు,కూర ప్రసాద్, పి రాజేష్,ఎం డి అన్వర్, గడ్డం శ్రావణి,కె శ్యామల,కె శిరోమణి, జి చైతన్య,భూషణం,బొర్రా నవీన్ కుమార్,వెంకటకృష్ణ,కె రమేష్, తెల్లం సుబ్బారావు,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరేయటం ఖాయం

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ ఐదో వార్డు పోలింగ్ బూత్ లో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఓటు హక్కు వినియో గించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జండా ఎగరవేయటం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ కు పట్టం కట్టారని అన్నారు . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు సారథ్యంలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. పేదల కోసం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు మహిళలకు వడ్డీ లేని రుణాలు ఉచిత బస్సు ఉచిత విద్యుత్ రైతులకు రుణమాఫీ రైతుబంధు పథకం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు . తెలంగాణలో జరిగే మున్సిపల్ కార్పొరేషన్లు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన అన్నారు. వైరా మున్సిపాలిటీ 20 వార్డులకు 20 కాంగ్రెస్ గెలుచుకు తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి, డాక్టర్ కాపా మురళీకృష్ణ , కౌన్సిలర్ అభ్యర్థులు డాక్టర్ కాపా చంద్రకళ , మిట్టపల్లి రాఘవరావు పాల్గొన్నారు.

## బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ నక్క నాగేశ్వరరావు మృతదేహానికి నివాళులర్పించారు





బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 11: కర్లపాలెం మండలం చింతయపాలెం పంచాయతీ రాళ్లచెరువుకు చెందిన నక్క నాగేశ్వరరావు కు మంగళవారం అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో బాపట్ల ఏరియా హాస్పిటల్ కు తరలించారు చేరుకునే లోపే మృతి చెందారు అని తెలిసింది మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించడానికి కూడా డబ్బు లేక ఆ కన్నీళ్ళతోనే ద్విచక్ర వాహనంపై మృతదేహాన్ని ఎక్కించి దాదాపు 10 కిలోమీటర్లు తీసుకువచ్చిన హృదయ విదారక ఘటనకు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ చలించి పోయి ఆ కుటుంబాన్నీ కలిసి పరామర్శించి జనసేన పార్టీ ఎప్పుడు వారికి అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల ఎంపీ డి ఓ శ్రీనివాసరావు, జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సివిల్ సభ్యురాలు ఉ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, జిడుగు రాజేష్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, మరియు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో విద్యార్థునలకు స్లో సైక్లింగ్ పోటీలు...



బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 11 : ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ.... యువజన వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు రోటరీ మండపం నందు వివిధ స్కూల్స్ విద్యార్థునలకు స్లో సైక్లింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. సీనియర్లు స్లో సైక్లింగ్ పోటీలలో ఫస్ట్ ప్రైజ్ పి. గీతిక లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ సెకండ్ ప్రైజ్ పి.వాణి బాపట్ల పబ్లిక్ హైస్కూల్ థర్డ్ ప్రైజ్ జి.లాస్య శ్రీ లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ జూనియర్స్ పోటీలలో స్లో సైక్లింగ్ లో ఫస్ట్ ప్రైజ్ అద్వైత అక్షర విద్యా భవన్ సెకండ్ ప్రైజ్ అక్షర లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ థర్డ్ ప్రైజ్ యు. కార్తిక లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ వారు గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, యువజన వారోత్సవాలు చైర్మన్ ఎస్ రమేష్ బాబు, ఇ. హరిబాబు, సీనియర్లు బుర్లె రామసుబ్బారావు, కొల్లా శ్రీనివాసరావు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 11 నేటి శుభోదయ : నిజామాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా కొనసాగింది. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్,ఆర్మూర్,భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో అన్ని చోట్ల పోలింగ్ మంగళవారం ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది.ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు చేరుకోవడం ప్రారంభించారు.ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 8.25 శాతం పోలింగ్ నమోదయ్యింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 6.49 శాతం,ఆర్మూర్ లో 11.05 శాతం,బోధన్ లో 14.24 శాతం,భీంగల్ లో 9.38 శాతం పోలింగ్ నమోదయ్యింది.ఉదయం 11 గంటల సమయానికి



సగటు పోలింగ్ 22.54 శాతం జరుగగా,నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18.94 శాతం,ఆర్మూర్ లో 29.60 శాతం, బోధన్ లో 32.35 శాతం,భీంగల్ లో 31.09 శాతం పోలింగ్ నమోదయ్యింది.మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి ఓటింగ్ అనూహ్యంగా పుంజుకుంది.సగటున 39.68 శాతం ఓటింగ్ జరుగగా,నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 35.49 శాతం,ఆర్మూర్ లో 47.93 శాతం,బోధన్ లో 50.69 శాతం,భీంగల్ లో 51.53 శాతం పోలింగ్ నమోదయ్యింది.మధ్యాహ్నం మూడు గంటల సమయానికి సగటున 48.55 శాతం ఓటింగ్ జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 43.18 శాతం,ఆర్మూర్ లో 60.07 శాతం,బోధన్ లో 61.77 శాతం,భీంగల్ లో 63.65 శాతం పోలింగ్ నమోదయ్యింది.కాగా,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి నిజామాబాద్ నగరంలోని ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్,అర్సపల్లి పాఠశాల,మాలపల్లిలోని బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను,ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలోని రాం మందిర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ హైస్కూల్,పెర్కిట్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును,పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.హెల్ప్ డెస్క్ లు,మెడికల్ క్యాంపు,వీల్ చైర్ ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా?అని తనిఖీ చేశారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును,స్థానిక పరిస్థితులను కలెక్టర్,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,అబ్జర్వర్ సీహెచ్.సత్యనారాయణ రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.కలెక్టర్ నేతృత్వంలో నాలుగు మున్సిపాలిటీల పరిధిలోనూ ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.జిల్లాలో మొత్తం 729 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా,భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ



మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం,బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఓటరు ఐ.డీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద




అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని,వెబ్ క్యాస్టింగ్ జరిపించామని,మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు.నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు.ఈ నెల 13న ఉదయం 8.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు.కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.కాగా,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి సైతం పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు.ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి,పోలీసు బందోబస్తు మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు.

## చందోలు ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ వాహన తనిఖీ నిర్వహించారు




బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్): బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వరరావు ఆదేశాలమేరకు చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ ఎన్ హెచ్ 216వద్ద విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా, వాహనదారుల లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇన్సూరెన్స్ వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు అవగాహన కల్పించడంతోపాటు, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మర్రి వెంకట శివ కుమార్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని ఆయన కోరారు. ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్, సీటు బెల్ట్ ప్రాణాలకు రక్షణ కల్పిస్తాయని గుర్తుచేశారు. ప్రతి వాహనంలో ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పనిసరిగా ఉండాలి. ముఖ్యంగా, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజూ నిర్వహించే ఈ తనిఖీలు వాహనదారులను ఇబ్బంది పెట్టడం కోసం కాదని, ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించి ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ లక్ష్యమ ని చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ స్పష్టం చేశారు.




## ఘనంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు





మంథని, ఫిబ్రవరి -11, నేటి శుభోదయ: మంథని మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పుట్ట శైలజ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంథని పట్టణంలోని రాజగృహాలో మంథని మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పుట్ట శైలజ జన్మదిన వేడుకల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ - శైలజ దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరంకేక్ కట్ చేసి స్వీట్లు అందజేశారు. ఈసందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజకు అభిమానులు, నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందూరు మున్సిపల్ కార్పొరేషన్ పై భాజపా జెండా ఎగరబోతుంది..

### ఓటు హక్కు వినియోగించుకున్న అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ దంపతులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 11 నేటి శుభోదయ : మరో రెండు రోజుల్లో వెలువడనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఫలితాలలో అత్యధిక మెజారిటీ స్థాయిలో ఇందూరు మున్సిపల్ కార్పొరేషన్ పై భాజపా జెండా ఎగరబోతుందని అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఎమ్మెల్యే దంపతులు నగరంలోని హరిచరణ్ మార్వాడి పాఠశాలలోనీ పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనంతరం ఆయన నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలలోకి వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మన ఇందూరు-మన మేయర్ నినాదంతో ఈ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ముందుకెళ్లిన భారతీయ జనతా పార్టీ కి నగరంలోని అన్ని డివిజన్లలోని ప్రజలు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన అన్నారు.మెజారిటీ స్థాయిలో అన్ని డివిజన్ లలో ప్రజలు కమలం పువ్వుకు ఓటు వేసి పార్టీ తరఫున నిలిచారని ఆయన అన్నారు.అదేవిధంగా బిజెపి పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు చదువే బలమైన పునాది

### అడ్వకేట్ ఆకారి రాజేశం



మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి-11 నేటి శుభోదయ: మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉంది. ఆ భవిష్యత్తును వెలుగులోకి తీసుకువచ్చేది చదువే. కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు" అని నంది మేడారం కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న అడ్వకేట్ ఆకారి రాజేశం అన్నారు. బుధవారం నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన, పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. చదువుకు ఉన్న ప్రాముఖ్యతను వివరించుతూ, "ఈ రోజుల్లో పోటీ ప్రపంచం మరింత కఠినంగా మారింది. మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదు, పటిష్టమైన లక్ష్యం, క్రమశిక్షణ, సమయపాలన కూడా చాలా ముఖ్యం" అని సూచించారు. "పదవ తరగతి పరీక్షలు మీ జీవితంలో మొదటి మెట్టు. ఈ మెట్టును ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో అధిరోహించాలి. ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు మీ సొంతం అవుతాయి" అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఇదే సందర్భంగా ఆయన పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించడం తన చిన్న సహాయం మాత్రమేనని పేర్కొన్నారు. అదేవిధంగా, ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచే ఇద్దరు ప్రతిభావంతులైన విద్యార్థులకు తన వంతు ఆర్థిక సహాయం అందజేస్తానని ప్రకటించారు. "గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం మన అందరి బాధ్యత. ప్రతిభకు ప్రోత్సాహం లభిస్తేనే మరింత మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరగలరు" అని ఆయన అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన సందర్శనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటరు దేవుళ్ళు ఎవరికి మొగ్గు చూపారో నాయకుల్లో సందేహాలు

### ఇచ్చిన హామీలు పై ఎంతవరకు నిజంఅవుతుంది

### నాయకులపై సందేహాలు

### ప్రతి పార్టీ శిబిరంలో వ్యూహాలు

### ప్రజల మధ్య ఎవరు ఉంటారో

### ప్రజలకు సందేశాలు

### అభివృద్ధి కోసం ప్రజల ఎదురుచూపులు



నేటి శుభోదయ వికారాబాద్ 11 ఫిబ్రవరి : మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయ వాతావరణం పూర్తిగా



మారిపోతుంది. ప్రచారం సమయంలో ఊహాగానాలు, హామీలు, విమర్శలు, ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తాయి. ప్రతి పార్టీ తమదే గెలుపు అని అంచనా వేసుకుంటుంది. కానీ అసలు తీర్పు మాత్రం ఓటరు దేవుళ్ల చేతిలోనే ఉంటుంది. వారు ఎవరికి మొగ్గు చూపారో అన్న ఆసక్తి, ఆత్రుత ఇప్పుడు నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఎన్నికల వరకు జరిగిన ప్రచారం ఒక ఎత్తయితే, ఇప్పుడు ఫలితాల కోసం ఎదురుచూపులు మరో ఎత్తు. గత కొద్ది రోజులుగా జరిగిన బేరాలు, ప్రలోభాలు, రాజకీయ వ్యూహాలు అన్నీ ముగిశాయి. ఇక మిగిలింది ప్రజల తీర్పు మాత్రమే. పోలింగ్ పూర్తయిన క్షణం నుంచి ప్రతి అభ్యర్థి, ప్రతి పార్టీ శిబిరంలో లెక్కలు వేసుకోవడం మొదలవుతుంది. ఎవరి బలం ఎంత? ఎక్కడ ఎలాంటి ఓటింగ్ శాతం నమోదైంది? ఎవరు మౌనంగా ఓటేశారు? అన్న విశ్లేషణలు సాగుతాయి. ఎన్నికల సమయంలో వ్యక్తుల మధ్య కనిపించిన తీవ్ర పోటీ, విమర్శలు, రాజకీయ విభేదాలు ఫలితాల తర్వాత చాలా వరకు తగ్గిపోతాయి. ఎందుకంటే రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు, శాశ్వత మిత్రులు కూడా ఉండరు. అవసరాల ప్రకారం కలిసిపోవడం, దూరమవడం సహజం. ఎన్నికల వరకు ఒకరినొకరు తీవ్రంగా విమర్శించిన నాయకులు, ఫలితాల తర్వాత అభివృద్ధి పేరిట ఒకే వేదికపై కనిపించడం ఆశ్చర్యం కాదు. ఈ మొత్తం ప్రక్రియలో ఓటర్లు చాలా విషయాలు గ్రహిస్తున్నారు. ప్రచార సమయంలో ఇచ్చిన హామీలు ఎంతవరకు నిజమవుతాయో, ఎవరు నిజంగా ప్రజల మధ్య ఉంటారో, ఎవరు ఎన్నికల సమయంలో మాత్రమే కనిపిస్తారో ప్రజలు గమనిస్తున్నారు. డబ్బు, ప్రలోభాలు తాత్కాలికం కానీ అభివృద్ధి, సేవ శాశ్వతం అన్న సత్యాన్ని ఓటరు అర్థం చేసుకుంటున్నారు. మొత్తానికి, ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ. ఫలితాలు ఎవరి పక్షాన వచ్చినా, చివరికి గెలవాల్సింది ప్రజలే. నాయకులు మారవచ్చు, పదవులు మారవచ్చు, కానీ ప్రజల ఆశలు, అభివృద్ధి అవసరం మాత్రం మారదు. ఇప్పుడు అందరి చూపు ఫలితాలపై ఉంది - ఆ తీర్పు ఎలా ఉండబోతుందో తెలియడానికి ఇంకొన్ని గంటలు లేదా రోజులు మాత్రమే మిగిలాయి.

## కాంగ్రెస్,బీజేపీల అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన గులాబీ సేన

### జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలలో బీఆర్ఎస్ సత్తా చాటుతాం

### పార్టీ నేతలు,కార్యకర్తలు అభినందనీయులు

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఆర్మూర్ ఫిబ్రవరి11 నేటి శుభోదయ : మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్, బీజేపీలుకుమ్మక్కై ఎన్ని అరాచకాలు, అక్రమాలకు పాల్పడినప్పటికీ బీఆర్ఎస్ విజయం కోసం ధైర్యంగా పోరాడిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా హృదయ పూర్వకఅభినందనలుఅని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని మొత్తం పురపాలక సంఘాలలో పార్టీ శ్రేణులు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్ కు కొండంత బలాన్నిచ్చిందన్నారు.రెండేళ్ల కాంగ్రెస్ ఘోరమైన పరిపాలనలో ప్రజల ఉసురు పోసుకున్న పాపాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూటగట్టుకున్నారని ఆయన అన్నారు.ఓటమి భయంతోనే రేవంత్ రెడ్డి సూచనలతో కాంగ్రెస్ నేతలు ఈ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని రీతిలో దౌర్జన్యకాండకు దిగారని ఆయన ఆరోపించారు.పోలీసులు అధికార పార్టీకి బాహాటంగానే వత్తాసు పలికారని ఆయన విమర్శించారు.అక్రమంగా లూటీచేసిన ప్రజాధనంతో,ప్రజాతీర్పునే మార్చాలన్న కాంగ్రెస్ కుట్రలను నిజామాబాద్ జిల్లా ప్రజలు తిప్పికొట్టారన్న అభిప్రాయాన్ని జీవన్ రెడ్డి వ్యక్తం చేశారు.జిల్లాలో పోలీసుశాఖను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులపై సాగించిన వేధింపులు,అరాచకాలు,అక్రమ దాడులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.పార్టీ గెలుపు కోసం వీరోచిత పోరాటం చేసిన జిల్లా పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కాగా ఎన్నికల హామీలను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని నిలువునా ముంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మునిసిపల్ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టుగా మారనున్నాయన్న ఆశాభావాన్ని జీవన్ రెడ్డి వ్యక్తం చేశారు.

## నాగిలిగొండ గ్రామంలో పశు వైద్య శిబిరం



చింతకాని, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశువైద్యాధికారి రూప కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతులకు



పశు పోషణ గురించి అయన వివరించారు. అనంతరం పశువులకు నత్తల నివారణ కోసం ఇంజక్షన్లు వేశారు. 42 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏపూరి పద్మ, ఉప సర్పంచ్ చాట్ల శ్యామల,మండల పశు వైద్యాధికారి రాంజీ, సిబ్బంది నవీన్ కుమార్, రజిని, మాజీ ఎంపీటీసీ సభ్యులు పదిమల వెంకట నరసయ్య, గ్రామ పెద్దలు ఎస్కే హుస్సేన్ చాట్ల రమేష్,గోపాల్ మిత్ర సభ్యులు, రైతులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోండి

### మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్



నేటి శుభోదయ వికారాబాద్ 11 ఫిబ్రవరి :: ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు 25వ వార్డులో తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి విలువైన హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అనే సందేశాన్ని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ప్రజలు అందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని, సమర్థులైన నాయకులను ఎన్నుకుని పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని బలపరచడానికి ఓటు అత్యంత ప్రభావవంతమైన ఆయుధమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసిన వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక అభినందనలు



రాజేంద్ర నగర్,ఫిబ్రవరి11(నేటి శుభోదయ): మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు..ఎస్ వెంకటేష్.రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవ్పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల పోరాట పటిమను ప్రశంసిస్తూ వారి సందేశం మాటల్లో..,ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ పురపాలక సమరంలో మీరు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్ కు కొండంత బలాన్నిచ్చింది, పార్టీలో ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది. రెండేళ్ల పాలనలో ఘోరమైన పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో ఇంతటి దౌర్జన్యకాండకు దిగారు.కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో మొదలైన పరాభవం,పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే అడుగడుగునా రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు.అక్రమంగా లూటీచేసిన వేలకోట్ల ప్రజాధనంతో,ప్రజాతీర్పునే మార్చాలన్న ఈ కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు.పోలీసుశాఖను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులపై సాగించిన వేధింపుల పర్వానికి తెరదించారని ఆయన ఆరోపించారు.

## ఆర్మూర్ లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయ కుమార్ ఆర్మూర్ ఫిబ్రవరి 11 నేటి శుభోదయ: బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్, బోధన్,భీంగల్ లో జరుగుతున్నటువంటి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సరళిని ఆర్మూర్ లో నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పోలింగ్ బూతులలో పోలింగ్ సరళిని క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..ప్రజలు తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగ పరచుకోవాలని,సిబ్బంది ఎక్కడ కూడా అలసత్వం వహించరాదని,ఓటర్లతో,ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని,ఎన్నికల ప్రవర్తన నియమాలను తూ.చా తప్పకుండా ప్రతి ఒక్కరూ పాటించాలని తెలియజేశారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయం, సంతోష్ నగర్ లలోని విద్య హైస్కూల్లో పోలింగ్ బూతులను క్షుణ్ణంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసీపి వెంకటేశ్వర్ రెడ్డి,ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ, ఏ.ఆర్.ఓ భూమేశ్వర్,ఎన్నికలకు సంబంధించిన అధికారులు పాల్గొనడం జరిగింది.



## ఓటు హక్కు వినియోగించుకున్న అంబేద్కర్ యూత్ సభ్యులు



గజ్వేల్, ఫిబ్రవరి 11, 2026 : **(నేటి శుభోదయ):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బుధవారం నాడు గజ్వేల్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తమ ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకున్నారు. పట్టణంలోని 1వ వార్డు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సంఘం సభ్యులు క్యూలైన్‌లో నిలబడి తమ ఓటు వేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కుల, మత, వర్గ విభేదాలు లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి సమానంగా కల్పించిన అత్యంత శక్తివంతమైన ఆయుధం 'ఓటు హక్కు' అని వారు కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదు, అది ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యువత రాజకీయ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ అభివృద్ధిని కాంక్షిస్తూ, రాజ్యాంగం కల్పించిన ఈ ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, తద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**- సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్**

**తాజా కూరగాయలతో పోషకాహారం అందించాలని సూచన**



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాలను సందర్శించిన సందర్భంగా వంటగదిని సమగ్రంగా పరిశీలించి, వంట చేసే ప్రదేశం మరియు పాత్రల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులను భోజన నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అక్కడే మధ్యాహ్న భోజనం చేసి ఆహార రుచి, నాణ్యత, పోషక విలువలను స్వయంగా పరిశీలించారు. భోజనం సంతృప్తికరంగా ఉందని పేర్కొంటూనే, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నాణ్యతను మరింత మెరుగుపరచాలని వంట ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. తాజా కూరగాయలు మరియు నాణ్యమైన సరుకులను మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, దేవాదాయ శాఖ చైర్మన్ సత్యనారాయణ, వార్డు సభ్యులు బండ మల్లేష్ యాదవ్, బుర్రి మల్లేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సిపి,పోలీసులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 11 నేటి శుభోదయ: నిజామాబాద్ నగరంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తున్న క్రమంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మానవత్వాన్ని చాటుకున్నారు.ఖిల్లా చౌరస్తా లో గల పోలింగ్ కేంద్రం వద్ద నడవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధుడిని చూసిన ఆయన వెంటనే స్పందించి స్వయంగా వీల్ చైర్ను నెట్టుకుంటూ వెళ్లి సదరు వృద్ధుడు ఓటు వేయడానికి సహకరించారు.ఉన్నతాధికారి హోదాలో ఉండి కూడా సామాన్యుడి పట్ల ఆయన చూపిన ఈ చొరవ అక్కడున్న ఓటర్లను సిబ్బందిని విశేషంగా ఆకట్టుకుంది. ఇదిలా ఉండగా నిజామాబాదు పోలింగ్ కేంద్రం వద్ద ఒక వృద్ధుడు అనారోగ్యంతో ఒక్కసారిగా కింద పడిపోగా,అక్కడే విధుల్లో ఉన్న జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది తక్షణమే స్పందించారు.పరిస్థితిని గమనించిన పోలీసులు ఆయనను వెంటనే స్ట్రెచర్‌పై పడుకోబెట్టి,అక్కడికి చేరుకున్న అంబులెన్స్ వరకు జాగ్రత్తగా మోసుకెళ్లారు.అనంతరం ఆయనను మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.ఎన్నికల విధుల్లో ఉండి కూడా వృద్ధుడి ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా పోలీసులు వ్యవహరించిన తీరుపై ప్రజలు సర్వత్రా ప్రశంసలు కురిపించారు.



# అటవీ ఉత్పత్తుల రేట్లు పెంచాలని కోరుతూ ఐటీడీఏ ముందు అఖిలభారత రైతు కూలీ సంఘం ధర్నా



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): అటవీ ఉత్పత్తుల రేట్లు పెంచాలని కోరుతూ చింతూరు ఐటిడి ఎ ముందు అఖిలభారత రైతుకూలీ సంఘం నాయకులు (ఏ ఐ కె యం యస్) కుంజా దూలయ్య ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపీవో రామ తులసి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఐటీడీఏ ముందు గిరిజన రైతులతో ఆయన మాట్లాడుతూ అటవీ ఉత్పత్తులైన చింతపండు, కొండచీపురులు, జిగురు మొదలగు ఉత్పత్తులపై కొత్తగా రేట్లు పెంచి కొనుగోలు చేయాలని ధర్నా నిర్వహించారు. రంపచోడవరం జిల్లా కేంద్రంలో



జీడిపప్పు తయారీ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలని కోరారు. జీడి పంట, అటవీ ఉత్పత్తుల మీద కోట్లాది రూపాయలు కేంద్ర ప్రభుత్వం లాభాలు గడిస్తున్నా రైతులకు గిట్టుబాటు ధరలు పెంచడం లేదన్నారు. జీడిపప్పు పంట ఇతర దేశాలకు 75% ఎగుమతి అవుతుందని ప్రతి సంవత్సరం 60 కోట్ల రూపాయల లాభాలు గడుస్తుందని పేర్కొన్నారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయల జీడిపిక్కలు వ్యాపారం జరుగుతుందన్నారు. కదిరి మామిడి సెంటర్లో ప్రతి ఏడాది 60 కోట్ల రూపాయల పైగా దళారీలు వ్యాపారం చేస్తున్నారని ఆదివాసి రైతుల వద్ద తక్కువ ధరలకు కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరలకు అమ్మే సొమ్ము చేసుకుంటున్నారన్నారు. అలాగే చింతపిక్కలను 20 రూపాయలకు కొనుగోలు చేసి,పొడి చేసిన అనంతరం ఇతర దేశాలకు 400 రూపాయలు అమ్మి దత్తిపొందుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం ?100 సంపాదిస్తుందే కానీ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదన్నారు. గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులైన ఉసిరి, జిగురు, కరక్కాయ, చీపుర్లు, ఇందు గా పిక్కలు, కాఫీ, రాజ్మా గింజలు దేశంలోని పెద్ద ఫ్యాక్టరీలకు, దేవాలయాలకు ఎగుమతి చేసి కోట్లాది రూపాయలు గడుస్తుందని పేర్కొన్నారు. అటవీ ఉత్పత్తులపై స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం 50 శాతం గిట్టుబాటు ధరలు చెల్లించాలని, అలా గిట్టుబాటు ధరలు పెంచుకోవాలంటే, తూకాలలో మోసాలు జరగకుండా ఉండాలంటే అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు బాధ్యత తీసుకుంటుందని పేర్కొన్నారు. గిట్టుబాటు ధరల కోసం, వ్యాపారస్తుల దోపిడి మోసాలను అరికట్టడానికి ఐటిడిఏ ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పోరాడాలని కోరారు. తమ డిమాండ్లలో అటవీ ఉత్పత్తులు సేకరించే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే పది లక్షల రూపాయల నష్టపరిహారం మరణించిన వారి కుటుంబాలకు చెల్లించాలని, ఎకరానికి వడ్డీ లేని రుణం 20వేలు ఇవ్వాలని, జీడి పండ్ల నుండి రసం తీసుకుని ఉపయోగించే యూనిట్లు గ్రామాల్లో ఏర్పాటు చేయాలని, వాతావరణం అనుకూలించక జీడిపంట నష్టపోతే హెక్టార్కు లక్ష రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని, పనసకాయ గింజలు కేజీకి ?100 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కత్తుల బాల రెడ్డి, ఐ రమణ, కుంజా విక్రమ్, పోడియం పోదయ్య, సున్నం సిద్దు , వంజం మూర్తి, వంజం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రథశాల నుంచి వెలుపలికి కదిలిన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి రథం..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); చరిత్ర ప్రసిద్ధి చెందిన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి రథం బుధవారం ఉదయం రథశాల నుంచి బయటికి కదిలింది. స్థానిక స్వామివారి ఆలయం ఆవరణలో రథశాలలో ఉన్న రథాన్ని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్వీ రంగరాజు బట్టర్, ఆలయ ప్రధాన అర్చకులు సారధ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బయటకు తీసుకొచ్చారు. ఈనెల 27వ తేదీ నుంచి స్వామివారి కల్యాణోత్సవాలు (బ్రహ్మోత్సవాలు) వైభవోపేతంగా నిర్వహించనున్న సంగతి విధితమే. ఈ నేపథ్యంలో స్వామివారి రథాన్ని మరమ్మత్తులు వగైరా పనులు పూర్తి చేసి, ముస్తాబు చేసేందుకు బయటకు తీశారు. స్థానిక నాయకులు, స్వామి భక్తులు, కోరుకొండ వడ్డీల సంఘం సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో రథాన్ని కోరుకొండ మెయిన్ రోడ్ లోని ఆలయ ట్రష్టీ రంగరాజు భట్టర్ స్వామి ఇంటి వద్ద రోడ్డుపై నిలిపారు. ఉత్సవాల లోపు అన్ని విధాల మరమ్మత్తులు పూర్తిచేసి ఫిట్నెస్ సాధించేలా రూపొందించడానికి స్థానిక విశ్వకర్మ కళాకారులు, నిపుణులు పర్యవేక్షణలో రథాన్ని శక్తివంతంగా తయారు చేస్తున్నారు. అన్నవరం దేవస్థానం దత్తత దేవాలయంగా కొనసాగుతున్న కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం ఉత్సవాలు ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహించడానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, అన్నవరం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, రీజినల్ ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ వి త్రినాధరావు సారధ్యంలో భారీ సన్నహాలు చేస్తున్నారు. కాగా స్వామివారి ఆలయం గ్రామం లోపల ఉండడంతో కోరుకొండ బస్టాండ్ జాతీయ రహదారి పైన ఉత్సవాల సమాచారం తెలిసే విధంగా భారీ 'స్వాగత ద్వారశీ లైటింగ్ను గేట్' ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ప్లాస్టిక్ వాడకాన్ని నివారించండి : పాలెపు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంతో పాటు వివిధ కూరగాయల మార్కెట్ లో ప్లాస్టిక్ వాడకాన్ని నివారించండి అని 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం నగరంలో గల పాత బస్టాండ్ సమీపంలో గల వీధి వ్యాపారుల ప్రాంగణం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలెపు విజయ వెంకటరమణ పాల్గొని చిన్న తరహా వ్యాపారాలకు , వినియోగదారులు ప్లాస్టిక్ వాడకాన్ని నివారించండి అంటూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశాల మేరకు స్థానిక 44వ డివిజన్ లో గల కార్పొరేషన్ కూరగాయలు మార్కెట్ లో ప్లాస్టిక్ కవర్స్ ని మార్కెట్లో ఉపయోగించరాదని అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు . అవగాహన అనంతరం ప్లాస్టిక్ వాడకాన్ని నివారించండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అక్కడి వ్యాపారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కవర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, గా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, ఎస్సై మల్లయ్య, జవాన్ నాగరాజు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో మూడు పార్టీల అభ్యర్థుల కలయిక



నేటి శుభోదయ వికారాబాద్ 11 ఫిబ్రవరి : వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల మధ్య రాజకీయంగా పోటీ, వాదోపవాదాలు సహజం. అయితే ఆ పోటీ కేవలం ఎన్నికల వరకు మాత్రమే పరిమితం కావాలి గాని, వ్యక్తిగత వైరం లేదా విభేదాలుగా మారకూడదు. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు ఉంటాయి, పార్టీలు వేరుగా ఉండవచ్చు, సిద్ధాంతాలు వేరుగా ఉండవచ్చు. కానీ వ్యక్తిగతంగా మనమందరం ఒకే పట్టణానికి చెందినవాళ్లం, ఒకే సమాజంలో జీవిస్తున్నవాళ్లం. ఎన్నికలు పూర్తయ్యాక గెలిచిన వారు గానీ, ఓడిన వారు గానీ ప్రజల అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేయాల్సిన బాధ్యత అందరిదీ. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ పరస్పరం సహకరించుకుంటేనే వికారాబాద్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది. ఎవరు గెలిచినా అది ప్రజల విజయం, ఎవరు ఓడినా అది కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమే. ఎన్నికల తరువాత ద్వేషాలు, విభేదాలు పక్కన పెట్టి పరస్పర గౌరవంతో కలిసి పనిచేస్తే పట్టణ అభివృద్ధి వేగవంత మవుతుంది. అందరం ఒకటిగా ఉంటేనే వికారాబాద్ మరింత అభివృద్ధి చెందుతుంది.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పోలీసు నిఘా

**షాద్ నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ శిరీష రాఘవేంద్ర**

**షాద్ నగర్ లో ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్**

**ఎన్నికల సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీసీపీ సిహెచ్ శిరీష రాఘవేంద్ర..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 11 : షాద్ నగర్ మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా భారీ పందోబస్తును ఏర్పాటు చేశామని సామస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘాను పెట్టినట్లు షాద్ నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపి) సిహెచ్ శిరీష రాఘవేంద్ర తెలిపారు. బుధవారం పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని పలు వార్డులను ఆమె స్థానిక ఎసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సిఐ విజయ్ కుమార్ తదితరులతో కలిసి బందోబస్తు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. పట్టణంలో మొత్తం 28 వార్డులు ఉన్నాయని, ఇందులో 8 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని తెలిపారు. 350 మంది ప్రత్యేక పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుగుతున్నాయని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు. ఇలాంటి ప్రలోభాలకు భయభ్రాంతులకు గురికాకుండా ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని ఆమె సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లు, ఇతర సమస్యలను పరిశీలించి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 11 గంటల వరకు 26% పోలింగ్ జరిగిందని ఆమె వివరించారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, అదేవిధంగా ఓటర్లు ఐదు గంటల లోపల పోలింగ్ కేంద్రం ఆవరణలో చేరుకుంటేనే ఓటు వేయవచ్చని 5 గంటల తర్వాత ఓటు వేసేందుకు అనుమతి లేదని ఆమె తెలిపారు..

## కాంగ్రెస్ - బిఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వివాదం

**10వ వార్డులో బాహాబాహి**

**ఇరు వర్గాలను చెదరగొట్టిన పోలీసులు**

**ఎసిపి లక్ష్మీనారాయణ జోక్యంతో సద్దుమణిగిన పరిస్తితి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 11 : షాద్ నగర్ పట్టణంలోని పదవ వార్డులో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది. పదో వార్డు వద్ద కాంగ్రెస్ నాయకులు జమ్రద్ ఖాన్ వర్గం, పిల్లి శేఖర్ వర్గాలకు చెందిన కార్యకర్తలు పోలింగ్ కేంద్రం నిషేధాజ్ఞల వెలుపల ఓటర్ల విషయంలో జోక్యం చేసుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య మాట పెరిగి వివాదానికి దారితీసింది. అక్కడే బందోబస్తు నిర్వహిస్తున్న కేశంపేట సిఐ నరహరి, ఎస్సై విజయ్ తదితర పోలీస్ సిబ్బంది వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు జమృత్ ఖాన్, 11వ వార్డు టిఆర్ఎస్ నాయకుడు పిల్లి శేఖర్ సంఘటన స్థలం వద్ద గట్టిగా అరవడంతో అదే సమయంలో అక్కడికి చేరుకున్న ఏసీపి లక్ష్మీనారాయణ, పట్టణ సిఐ విజయకుమార్ ఇరువర్గాలను అక్కడి నుండి చెదరగొట్టారు. ఇలాంటి వివాదాలకు ఉద్రిక్తతకు తావివ్వకుండా శాంతి వాతావరణం నెలకొల్పేందుకు ఇరువర్గాలను దూరం పంపించేశారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది. శాంతిభద్రతలకు ఎవరైనా ఆటగాం కల్పించాలని చూస్తే ఎవరిని ఉపేక్షించమని ఎసిపి లక్ష్మీనారాయణ హెచ్చరించారు..

## మల్లయ్య చెరువులో చేపల వేటకు వెళ్లిన భాస్కర్ మృతదేహం లభ్యం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి ఫిబ్రవరి 11: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని నందిగామ మండలం రంగపూర్ శివారులో ఉన్న మల్లయ్య చెరువులోకి చేపల వేటకు వెళ్లిన భాస్కర్(26) మృతదేహం బుధవారం ఉదయం వెలికి తీశారు.షాద్నగర్ ఫైర్ డిపార్ట్మెంట్ ఎస్ఐ కిషన్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది గాలింపు,సహాయక చర్యల్లో సిడి తాశీడ సర్పంచ్ గబ్రు చౌహన్, రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ తనయుడు గోవు రవికుమార్ , రెవెన్యూ అధికారులు. పలువురు రాజకీయ ప్రముఖులు. వెలికితీతలో శ్రమించిన నర్సప్పగూడ గ్రామానికి చెందిన గజ ఈతగాడు నీరటి రాజు -భాస్కర్ మృత దేహాన్నిచూసి గుండెలు బాదుకున్న, భార్య, కుటుంబ సభ్యులు, బంధుజనం శోకసముద్రంలో ధన్సింగ్ తండా,సిడి తాండ,తాటి గడ్డతండా, రంగాపూర్,సల్వేంద్ర గూడ తోపాటు చుట్టూరా ప్రజలు మల్లయ్య చెరువు వద్ద నిరీక్షణ.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలింపు

# బోధన్ లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ బోధన్ ఫిబ్రవరి 11 నేటి శుభోదయ: బోధన్ లో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సరళిని నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పోలింగ్ బూతులలో పోలింగ్ సరళిని క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..ప్రజలు తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగ పరచుకోవాలని,సిబ్బంది ఎక్కడ కూడా అలసత్వం వహించరాదని,ఓటర్లతో,ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని,ఎన్నికల ప్రవర్తన నియమాలను తూ.చా తప్పకుండా ప్రతి ఒక్కరూ పాటించాలని తెలియజేశారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బోధన్ శక్కర్ నగర్ లోని మధుమలాంచ హై స్కూల్,శేఖర్ నగర్ లోని బస్తీ దవాఖాన పోలింగ్ బూతులను క్షుణ్ణంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా బోధన్ ఎ.సి.పి శ్రీనివాస్,బోధన్ ఎస్హెచ్ఓ వెంకటనారాయణ,సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్,బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సంతోష్ రెడ్డి,ఎన్నికల సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

# షాద్నగర్ మున్సిపాలిటీలో దొంగ పాలైన పోలీసు కూతురి ఓటు



**చందన ఓటుకు.. దొంగ ఓటర్ల చేతు..**
**మొదటి ఓటు వేసే అవకాశం..**
**కానీ దొంగల పాలైన ఓటు..**
**ఎన్నికల అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 11: షాద్నగర్ నియోజకవర్గం లో మొదటిసారిగా వచ్చిన ఓటు హక్కును వినియోగించుకుందామని ఆశగా పోలింగ్ కేంద్రానికి వెళ్లిన యువతికి ఊహించని షాక్ తగిలింది.అప్పటికే ఆమె ఓటును ఎవరో వేసి వెళ్ళిపోవడం చూసి దిగ్భ్రాంతికి గురైంది. పట్టణంలోని ఎనిమిదో వార్డులో చందన అనే యువతకి ఎదురైన పరిస్థితి ఇది. పైగా తన తండ్రి సత్యనారాయణ పోలీసు కావడం గమనార్హం. ఆమెకు మొట్టమొదటిసారి ఈ విడత ఓటు హక్కు వచ్చింది. తొలి ఓటును వినియోగించుకోవాలని ఉత్సాహంతో ఆమె పోలింగ్ కేంద్రానికి రాగా అక్కడ ఆమె ఓటు అప్పటికే ఎవరో వేసి ఉండడంతో ఆమె ఆవేదనకు గురైంది. కార్డులు పరిశీలించకుండా, ఫోటోలు చూడకుండా ఎన్నికల అధికారులు అలా ఓటు ఎలా వేయనిచ్చారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటిసారి ఓటు వేద్దామని ఎంతో ఆశతో వచ్చానని, కానీ తన ఓటు లేకపోవడం చూసి తీవ్ర మనోవేదనకు గురయ్యానని అన్నారు. తన ఓటు విషయంలో అధికారులు చేసిన నిర్లక్ష్యంపై ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు..

## లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**- బైక్ ర్యాలీ చేస్తున్న కార్మికులు.**



నేటి శుభోదయవెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి: కార్మికులను, ఉద్యోగులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్స్ ను నవంబర్ ఒకటవ తేదీ నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి తెచ్చిన బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దామని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు యేసురత్నశీ, వెలుగోడు మండల కార్యదర్శి నాగమోహన్ నాయకులు వెంకటయ్య , ఎర్ర బాషా పిలుపునిచ్చారు. వెలుగోడు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నుండి ఇంద్రానగర్ , అరుగుల సెంటర్, మదీనా మసీద్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో నెగ్గిన వారానికి కేంద్ర ప్రభుత్వం లేబర్ కొడ్స్ అమలులోకి తెచ్చింది తెచ్చింది. విద్యుత్ సవరణ బిల్లును విత్తనాల సవరణ బిల్లును బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు సంయుక్త కిసాన్ మోర్చా ఫిబ్రవరి 12న సమ్మెకు పిలుపునిచ్చాయి. కార్పొరేట్ల ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్ కొడ్స్ ను అమలుకు తెచ్చింది కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవడానికి ఈ చట్టం తెచ్చింది. రాష్ట్రంలో ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచుతూ రాత్రి సమయాల్లో మహిళలను పనిచేయాలని కేబినెట్ నిర్ణయించింది. కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులు రైతాంగం వ్యవసాయ కార్మికులు కదిలి లేబర్ కిడ్స్ కి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ధ్వంసం చేసింది ఇప్పటివరకు గ్రామీణ పేదలకు ఉన్న ఉపాధి గ్యారెంటీ పోయింది. ప్రాణాలు పోయిన విద్యుత్ యజమాని ప్రజలకు నష్టపరిహారం ఇవ్వనక్కర్లేదని అను విద్యుత్తు చట్టాన్ని మార్చింది. ప్రైవేటు విత్తన సవరణ బిల్లును పార్లమెంటులో చట్టాలు కావడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఖాదర్ బాషా, అంజి , షేక్ బాషా, నూరుల్లా , మదార్వలి దుర్గా, విజయ్, అబ్దుల్లా రహమతుల్లా, ఇస్మాయిల్ హుస్సేన్ భాష , కలిముల్లా , మోదిన్ మహమ్మద్ , వలి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి



నేటి శుభోదయ వెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి.: వెల్పనూరు : సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు అన్నారు. బుధవారం నియోజకవర్గానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.23 లక్షలు విలువగల చెక్కులను వెల్పనూరు నందు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి గారు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మంథని లో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

## స్పష్టమైన మెజార్టీ దిశగా కాంగ్రెస్ మంథని మున్సిపాలిటీ లో 76.76 శాతం ఓట్లు పోలింగ్



మంథని, ఫిబ్రవరి -11, నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ లో బుధవారం జరిగిన ఎన్నికల్లో 76.76 శాతం ఓట్లు పోలయ్యాయి. పురుషులలు 5393 మంది మహిళలు 5663 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. మొత్తం ఓట్లు 14.402 ఓట్లు ఉండగా 11056 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు, 76.76 శాతం ఓట్లు పోలైనట్టు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా గంట వరకు మందకోడిగా సాగింది. 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఓటర్లు అధిక సంఖ్యలో రావడంతో కొన్ని పోలింగ్ బూతుల్లో ఓటర్లు బార్లు తీరారు. మంథని మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడం విశేషం. 1వ వార్డులో 1326 ఉండగా 981 పోలయ్యాయి. 2వ వార్డులో 1050 కోట్లు ఉండగా 818 ఓట్లు పోరాయ్యాయి. 3వ వార్డులో 1126 ఓట్లు ఉండగా 856 ఓట్లు పోలయ్యాయి. నాలుగో వార్డులో 1063 ఓట్లు ఉండగా 892 ఓట్లు పోలయ్యాయి. 5వ వార్డులో 1015 ఓట్లకు గాను 885 ఓట్లు పోలయ్యాయి. 6వ వార్డులో 1050 ఓట్లకు గాను 927 ఓట్లు పోలయ్యాయి. 7వ వార్డులో 1094 ఓట్లకు గాను 915 ఓట్లు పోలయ్యాయి. 8వ వార్డులో 1146 ఓట్లకు గాను 906 ఓట్లు పోలయ్యాయి. 9వ వార్డులో 1089 ఓట్లకు గాను 708 ఓట్లు పోలయ్యాయి. 10వ వార్డులో 1111 ఓట్లకు గాను 759 కోట్లు పోలయ్యాయి. 11వ వార్డులో 1120 ఓట్లకు గాను 903 ఓట్లు పోలయ్యాయి. 12వ వార్డులో 1088 ఓట్లకు గాను 794 ఓట్లు పోలయ్యాయి. 13వ వార్డులో 1069 ఓట్లకు గాను 697 ఓట్లు పోలయ్యాయి. విజయం పై రాజకీయ పార్టీల్లో ఎవరికివారు ధీమాగా ఉన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు దక్కించుకునే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటా పోటీగా ప్రచారం నిర్వహించాయి. 12 వార్డుల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పోటీలో ఉండడంతో వారికి వచ్చే ఓట్ల ప్రభావం కొన్ని వార్డులో అభ్యర్థుల గెలుపు ఓటములపై ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతోపాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు లు మంథని లోనే మకాం వేసి కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను అప్రమత్తంచేసి ఓటింగ్సరలని పెంచే విధంగా వ్యూహం రచించారు. దీంతోకాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్థానాలు లభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేశారు.

# షాద్ నగర్ పట్టణంలో ఎన్నికల తీరును పరిశీలించిన కమిషనర్

## ఎన్నికలు ప్రశాంతతగా జరిగేందుకు ఓటర్లు సహకరించాలి ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి సురేందర్ బాబు పోలింగ్ తదితర విషయాలను వివరించిన డిసిపి సిహెచ్ శిరీష రాఘవేంద్ర



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి ఫిబ్రవరి 11 : షాద్నగర్ నియోజకవర్గం మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు శాంతియుతంగా ఓటును వేయాలని, పోలీసులకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు స్పష్టం చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఒకటో వార్డులో మున్సిపల్ ఎన్నికల కేంద్రాన్ని కమిషనర్ సుధీర్ బాబు పరిశీలించారు. స్థానిక డిసిపి సిహెచ్ శిరీష రాఘవేంద్ర ఒకటో వార్డులో పోలింగ్ కేంద్రాన్ని కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతో.. ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశాల్లో కూడా ఉన్నఫలంగా ఓటు హక్కు ఉండదని, కానీ భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన ప్రధానమైన ఓటు హక్కు 18 ఏళ్లకే మనకు వర్తిస్తుందని ఇలాంటి శక్తివంతమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా వినియోగించుకోవాలని సుదీర్ బాబు సూచించారు. ఎన్నికల్లో డబ్బు మద్యం తదితర ప్రలోభాలకు గురి చేసిన సందర్భంగా రోజువారిగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో కేసులు నమోదయ్యాయనీ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయని ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, మనమందరం కలిసి పనిచేయాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల ఫలితాలు వచ్చాక విజయోత్సవ ర్యాలీల పేరిట ప్రజలకు ఇబ్బందులు సృష్టించవద్దని కమిషనర్ వెల్లడించారు. డిసిపి కార్యాలయ ఏర్పాటుకు స్థల పరిశీలన జరిగిందని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానంగా చెప్పారు.

### మీడియాతో కాసేపు సుధీర్ బాబు..

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎస్పీగా విధులు నిర్వహించిన సమయంలో పనిచేసిన పాత్రికేయులతో కమిషనర్ జి సుధీర్ బాబు కాసేపు సరదాగా మాట్లాడారు. సీనియర్ పాత్రికేయులతో ఆయన సంతోషంగా ముచ్చటించారు. పాలమూరు ప్రజలు ఎంతో మంచి వారని ఇక్కడి ప్రాంతం ఎంత అభివృద్ధి చెందిన ఇంకా స్నేహపూర్వకంగా అందరితో కలిసి ఉండడం నచ్చిందని అన్నారు. ప్రాంతం మారిన మనుషులు మారలేదని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులతో కమిషనర్ సుధీర్ బాబు ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు సుధీర్ బాబుతో ఫోటోలు దిగారు. కమిషనర్ వెంట డిసిపి సిహెచ్ శిరీష రాఘవేంద్ర పట్టణ సిఐ విజయ్ కుమార్ కొత్తూరు సిఐ నర్సయ్య ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

## ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లాలోని 5 మునిసిపాలిటీలలో మొత్తం పోలింగ్ 82.50 శాతం నమోదు ఏదులాపురం మునిసిపల్ లోని పోలింగ్ స్టేషన్ ను క్షేత్రస్థాయిలో, కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి మునిసిపల్ ఎన్నికల పోలింగ్ సరళిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: మునిసిపల్ ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 5 మున్సిపాలిటీలలోని 116 వార్డులకు జరిగిన పోలింగ్ లో మొత్తం 82.50 శాతం ఓటింగ్ నమోదైందని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 15.37 శాతం, 11 గంటల వరకు 37.10 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 59.41 శాతం పోలింగ్ నమోదైందని, సాయంత్రం 3 గంటల వరకు 72.93 శాతం పోలింగ్ నమోదైందని, 5 గంటల వరకు 82.30 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, మొత్తంగా ఖమ్మం జిల్లాలో 1,41,875 మంది ఓటర్లకు గాను 117043 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోగా, ఇందులో 55,506 మంది పురుష ఓటర్లు, 61,520 మంది మహిళా ఓటర్లు, 17 మంది ఇతరులు ఉన్నారు. మొత్తంగా జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 82.50 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు.



పోలింగ్ జరిగిన ఏదులాపురం మున్సిపాలిటీలో 85.45 శాతం, వైరా మున్సిపాలిటీలో 83.71 శాతం, సత్తుపల్లి మున్సిపాలిటీలో 77.81 శాతం, కల్లూరు మున్సిపాలిటీలో 87.08 శాతం, మధిర మున్సిపాలిటీలో 78.19 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా కలెక్టరెట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పురపాలక ఎన్నికల్లో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను తనిఖీ చేసి ఓటింగ్ సరళిని పరిశీలించి, పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు కల్పించిన వసతులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు పవన్ కుమార్ కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించారు. వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ లో డిఆర్ఓ పద్మశ్రీ, సిపిఓ శ్రీనివాస్, టెక్నీకల్ మేనేజర్ హనుమా చారి, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# నేటి దూడలే రేపటి పాడి పశువులు

## - లేగ దూడల ప్రదర్శన నిర్వహిస్తున్న అధికారులు.

నేటి శుభోదయ వెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి.: రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా వెలుగోడు మండలంలోని బోయరేవుల గ్రామం నందు లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమం లో కర్నూలు జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ నేటి దూడలే రేపటి పాడి పశువులు కావున దూడలకు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు త్రాపించుకోవాలని





మరియు టీకాలు సకాలంలో వేయించుకొని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. వెలుగోడు ప్రాంతీయ పశు వైద్యశాల, సహాయ సంచాలకులు డాక్టర్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు లింగ నిర్ధారిత వీర్యం ని వినియోగించుకొని 90శాతం పెయ్యదూడలను పొంది తద్వారా పాల ఉత్పత్తిని పెంచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టిడిపి మండల కన్వీనర్ శేషిరెడ్డి మాట్లాడుతూ మేలైన యాజమాన్య పద్ధతులను పాటించుట కొరకు మినీ గోకులాలు మరియు హరిత గోపాలం ద్వారా పశు గ్రాసాల సాగును వినియోగించుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మొత్తం 70 దూడలు రావడం జరిగినది. రైతు సోదరులకు బహుమతులు లివర్ టానికులు మరియు మినరల్ బ్లాకులు శేషిరెడ్డి చేతుల మీదుగా అందజేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో లేగ దూడల కిట్స్ ను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షులు కలాం , వెలుగోడు అధ్యక్షులు రసూల్ , గ్రామ సర్పంచ్ పెద్ద స్వామన్న , సూర్య నారాయణ రెడ్డి, పశువైద్యాధికారులు డాక్టర్ .కిషోర్ కుమార్ రెడ్డి, డాక్టర్ సుమన్ , పారా సిబ్బంది ,ఏహెచ్ఏ లు మరియు గోపాల మిత్రులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు



నేటి శుభోదయ వెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి: వెలుగోడు మండల రైతు సోదరులకు వ్యవసాయ శాఖ వారు వినూత్నంగా క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు బుకింగ్ చేసుకునే విధంగా ప్లే స్టోర్ లో యువరైజేషన్ కిసాన్ యాప్ ద్వారా అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ అధికారిని స్వాతి తెలిపారు. ఈ యువరైజేషన్ ఆప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డ్రోన్ సేవలను సులభంగా బుకింగ్ చేసుకొనవచ్చును. ఈ డ్రోన్ల ద్వారా పురుగుమందులు మరియు ఎరువులు పిచికారి చేసుకోవడానికి చాలా తక్కువ సమయము మరియు వ్యయము గణనీయంగా తగ్గుతుందని రైతులందరికీ తెలియజేయడం జరిగింది. యువరైజేషన్ కి సంబంధించిన పోస్టర్లను విడుదల చేసి ఈ యాప్ ఏ విధంగా పనిచేస్తుంది అని రైతులకు వివరించడం జరిగింది.

# ఏదులాపురం మున్సిపల్ ముగిసిన పోలింగ్



### 85.35 శాతం నమోదు

ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీలో జరిగిన ఓటింగ్ ప్రక్రియ ముగిసింది. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 32 వార్డులకు గాను ఒక వార్డు ఏకగ్రీవం కావడంతో 31 వార్డులకు బుధవారం పోలింగ్ జరిగింది. 31 వార్డుల పరిధిలో మొత్తం 32 వార్డులకు గాను ఒక వార్డు ఏకగ్రీవం కావడంతో 31 వార్డులకు బుధవారం పోలింగ్ జరిగింది. 31 వార్డుల పరిధిలో మొత్తం 43,811 మంది ఓటర్లు ఉండగా వారిలో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి గాను 37,391 మందిఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



పురుషులు 177 మంది కాగా మహిళా ఓటర్లు 1,962 మంది ఉన్నారు. మొత్తం మున్సిపాలిటీ పరిధిలో 85.35 శాతం పోలింగ్ నమోదైనట్లు సంబంధిత అధికారులు ప్రకటించారు.వార్డు నెంబర్ 20 పరిధిలోని 44వ పోలింగ్ కేంద్రంలో 96.3 శాతం పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా 22వ వార్డు 47వ పోలింగ్ కేంద్రంలో 66.98 శాతం పోలింగ్ నమోదు జరిగింది. ఈ నెల 13వ తేదీన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ప్రియదర్శి మహిళా కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు భారీ బందోబస్తు చేపట్టడంతో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

# 36కి పైగా డివిజన్లలో ఎర్రజెండా రెపరెపలు ఖాయం

### కొత్తగూడెం కార్పొరేషన్ పై ఎగిరేది కంకి-కొడవలే

### అధికార గర్వాన్ని అణచివేసిన ఓటరు, సిపిఐ అభ్యర్థుల గెలుపు తథ్యం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజా పక్షాన పోరాడుతున్న సిపిఐ అభ్యర్థుల విజయం ఖాయమని, 36కు పైగా డివిజన్లలో ఎర్రజెండా రెపరెపలాడబోతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన ఎన్నికల సరళిని ఆయన 60 డివిజన్ల వ్యాప్తంగా పర్యటించి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటర్లు ఎంతో చైతన్యవంతంగా పాల్గొన్నారని, సిపిఐ ఎన్నికల గుర్తు కంకి-కొడవలికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల ఉత్సాహం చూస్తుంటే సిపిఐ అభ్యర్థుల మెజారిటీ స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అధికార పక్షానికి బుద్ధి చెప్పిన ఓటరు ఎన్నికల సమయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొందరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఓటర్లను ప్రభావితం చేయాలని చూశారని కూనంనేని విమర్శించారు. అక్కడక్కడ పోలీసుల తీరు వల్ల చిన్నపాటి అసంతృప్తికర సంఘటనలు ఎదురైనప్పటికీ, ప్రజలు శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. అధికార పక్ష ప్రలోభాలను కాదని, ప్రజా సమస్యలపై నిలబడే సిపిఐకే ఓటర్లు పట్టం కట్టారని ఆయన విశ్లేషించారు.



### యంత్రాంగానికి అభినందనలు



ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా సాగేలా కృషి చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు కి కూనంనేని అభినందనలు తెలిపారు. రెండు రోజుల్లో జరగబోయే ఓట్ల లెక్కింపులో ప్రజల తీర్పు స్పష్టంగా వెల్లడవు తుందని, కొత్తగూడెం అభివృద్ధిలో సిపిఐ కీలక పాత్ర పోషించబోతోందని ఆయన స్పష్టం చేశారు.

# అశ్వరావుపేటలో హై టెన్షన్

### అశ్వరావుపేటలో ఏం జరుగుతుంది

### నియమ నిబంధనలు గాల్లో తేలుతున్న వైనం

### గెలుపు కోసం అభ్యర్థులు హోరాహోరీ పోటీలు

### మొదటి స్థానం కోసం పాకులాడుతున్న పార్టీలు

### ఒకరిపై ఒకరు నిందలు మోపుతున్న పార్టీ కార్యకర్తలు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు సందడి బుధవారంతో సద్దుమణిగింది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర విభజన తర్వాత జిల్లాల విభజన జరిగిన అనంతరం మొట్టమొదటిసారి జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో అన్ని పార్టీల అభ్యర్థులు, హోరా హోరీగా నువ్వా నేనా అంటూ పోటీ చేస్తున్న సందర్భాలు అనేకంగానే ఉన్నాయి, ఆదేశానుసారం స్వతంత్ర అభ్యర్థులు కూడా గట్టి పోటీనే ఇస్తుండటం అధికార పార్టీకి కూడా చెమటలు పట్టాయని చెప్పుకొస్తున్నారు, రాత్రికి రాత్రి ఓటర్లను కూడా ప్రలోగింప చేసి డబ్బుతో నోరు నొక్కేశారు అన్న వాస్తవాలు కూడా అనేకంగానే అశ్వరావుపేట మండల కేంద్రంలో వినిపిస్తున్నాయి, భారీ స్థాయిలో మొట్టమొదటిసారి అనేక పార్టీల నుంచి 22 స్థానాల్లో పోటీ చేయటం గమనర్హం గా మారింది, ఎన్నికల నియమ నిబంధనలు ప్రకారం పాటించవలసిన నియమాలు కొన్ని సెంటర్లలో గాలికి వదిలేసారు అన్న వాస్తవాలు కూడా ప్రస్తుతం చర్చిని అంశం అయింది, కొందరేమో గెలుపోటములు సహజం, పోటీలో బరిలో దిగటం లక్ష్యం అంటూ చెప్పు వస్తా ఉండటం విడ్డూరంగా మారింది, ఫలితాలను శుక్రవారంకు ఎన్నికల యంత్రంగం పొడిగించడంతో అభ్యర్థుల్లో మరింత హై టెన్షన్ మొదలైంది, అశ్వరావుపేటలో అత్యధికంగా 89.54% పోలింగ్ అవ్వగా అత్యంపంగా 66.43% ఓట్లు పోలైనట్టు ఎన్నికల అధికారులు చెప్పుకొస్తున్నారు, శుక్రవారం ఫలితాలు విడుదల తర్వాత సంబరాలకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలు అశ్వరావుపేట ను తీర్చిదిద్దుతారా, లేక సర్దుకుపోతారా అన్న సందేహాలు కూడా సందిగ్ధంగానే ఉన్నాయి,

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు, ఎగ్జిట్ పోల్స్

### తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ విజయం అంచనా

### దాదాపు 70 నుంచి 85 మున్సిపాలిటీలు గెలుచుకోనున్న అధికార పార్టీ కాంగ్రెస్

### బీఆర్ఎస్, బీజేపీలు చాలా వెనుకబడి ఉన్నాయని తేల్చిన సర్వేలు

### నిజామాబాద్, కరీంనగర్‌లలో బీజేపీకి, మిగిలిన కార్పొరేషన్లలో కాంగ్రెస్‌కు ఆధిక్యం

### ఫిబ్రవరి 13న వెలువడనున్న అధికారిక ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణలో బుధవారం ముగిసిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఈ ఎన్నికల పోలింగ్ అనంతరం విడుదలైన సర్వేలన్నీ కాంగ్రెస్‌కే పట్టం కట్టాయి. ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఓటర్లను ఆకట్టుకోవడంలో విఫలమైనట్లు ఈ అంచనాలు స్పష్టం చేస్తున్నాయి. వివిధ సర్వే సంస్థల అంచనాలను పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ దిశగా పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం కాంగ్రెస్ 68 నుంచి 76 మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని వెల్లడించగా, బీకాన్ సర్వే ఏకంగా 80-85 పీఠాలు గెలుచుకుంటుందని పేర్కొంది. ఇదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ 8 నుంచి 36 స్థానాలకు, బీజేపీ 3 నుంచి 6 స్థానాలకు పరిమితం కావచ్చని ఈ సర్వేలు అంచనా వేశాయి. వార్డుల వారీగా చూస్తే, ఆపరేషన్ చాణక్య సర్వే మరింత లోతైన విశ్లేషణ అందించింది. మొత్తం మున్సిపల్ వార్డుల్లో కాంగ్రెస్‌కు 1400-1449 వార్డులు (48 శాతం ఓట్లు), బీఆర్ఎస్‌కు 745-793 వార్డులు (26 శాతం ఓట్లు), బీజేపీకి 358-399 వార్డులు (13 శాతం ఓట్లు) దక్కే అవకాశం ఉందని తెలిపింది. ఆశ్చర్యకరంగా జనసేన పార్టీ 30-35 వార్డులు గెలుచుకునే అవకాశం ఉందని పేర్కొనడం గమనార్హం. ఇక 7 మున్సిపల్ కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ హవా స్పష్టంగా కనిపిస్తోంది. అయితే, ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో బీజేపీ ఆధిక్యం ప్రదర్శించవచ్చని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. మహబూబ్‌నగర్, మంచిర్యాల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లలో కాంగ్రెస్ ఏకపక్ష విజయం సాధిస్తుందని తెలిపింది. కొత్తగూడెంలో కాంగ్రెస్‌కు, సీపీఐకి మధ్య గట్టిపోటీ ఉండగా, బీఆర్ఎస్ మూడో స్థానానికే పరిమితం కావచ్చని సర్వేలు చెబుతున్నాయి. సామాజిక వర్గాల వారీగా ఎస్సీ, ముస్లిం మైనారిటీ ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ఈ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమైతే తెలంగాణ పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ తన పట్టును మరింత బలోపేతం చేసుకున్నట్లే. అయితే ఇవి కేవలం అంచనాలు మాత్రమేనని, అసలు ఫలితాలు ఫిబ్రవరి 13న జరిగే ఓట్ల లెక్కింపు తర్వాతే వెల్లడవుతాయి. ఈ ఫలితాలపై రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# సొంతింటి కోసం ఎదురుచూస్తున్నారా..?

### తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త





హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రజలకు అదిరిపోయే శుభవార్త అందించింది. సొంతింటి కల ప్రతీఒక్క సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఉంటుంది. దీనిని సాకారం చేసుకునేందుకు జీవితాంతం కష్టపడుతూ ఉంటారు. అయితే వీరి సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అనేక పథకాలు చేపడుతోంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూం ఇళ్లు వంటి పథకాలను అమలు చేస్తోంది. ఈ క్రమంలో నగరాల్లో నివసించే సామాన్యులు తక్కువ ధరకే ఇళ్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఇందుకోసం కొత్త పాలసీని రూపొందించనుంది.

### ఎఫర్డబుల్ హౌసింగ్ పాలసీ

త్వరలో ఎఫర్డబుల్ హౌసింగ్ పాలసీని రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం ఫిబ్రవరిలో నూతన మార్గదర్శకాలు విడుదల చేయాలని డెడ్ లైన్ విధించారు. ఈ పాలసీ రూపకల్పనలో పాలుపంచుకునేందుకు రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ విధానంలో సీబీఆర్ఐ కన్సల్టెన్సీకి బాధ్యతలు అప్పగించింది. ఇక మార్చి నాటికి తుది పాలసీని సిద్ధం చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. కేబినెట్ సమావేశంలో ఈ పాలసీని ఆమోదించనున్నారు. అనంతరం పాలసీని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మార్చిలో కేబినెట్‌లో ఆమోదముద్ర వేసిన తర్వాత కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పీపీపీ విధానంలో నగరాలు, పట్టణాల్లో ఇండ్లు నిర్మించి పేదలకు అందించనున్నారు. పట్టణాల్లో నివసించే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు సొంతిల్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

### తక్కువ ధరకే ఇళ్లు అందజేత

మొత్తం మూడు విడతలుగా ఇళ్ల సముదాయాలను ప్రభుత్వం నిర్మించనుంది. ఇక హైదరాబాద్‌లో మురికివాడల్లో భవనాలను నిర్మించి ప్రజలకు ఇవ్వనున్నారు. ఇక టైర్ 2 పట్టణాల్లో కూడా ఇళ్ల టవర్లను నిర్మించి అందించ నున్నారు. ఇప్పటికే ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేసింది. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో స్థలాలను గుర్తించింది. ఇక్కడ ఇళ్ల సముదాయాలను నిర్మించి తక్కువ ధరలకు లబ్ధిదారులకు అందించనున్నారు. ప్రస్తుతం నగరాలు, పట్టణాల్లో ఇళు కొనాలంటే కోట్లు, లక్షల రూపాయల్లో ఉంటున్నాయి. మధ్యతరగతి ప్రజలు వీటిని కొనలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రభుత్వమే ఇళ్లను నిర్మించి అతి తక్కువ ధరకే ప్రజలకు పంపిణీ చేస్తారు. దీని వల్ల సామాన్యుల సొంతింటి కల నెరవేరుతుంది. ఇందుకు అనుగుణంగా పాలసీ రూపొందించాలని రేవంత్ రెడ్డి సూచించారు. త్వరలోనే పాలసీ గైడ్‌లైన్స్ జారీ కానున్నాయి.

# పురపోరు అయిపోగానే, పదవుల భర్తీ?



### మంత్రి పదవులు, నామినేటెడ్ పోస్టులెవరికి?

హైదరాబాద్, నేటి శుభోదయ ::: మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ చేయనున్నారా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట. అయితే కొందరు తమకు పదవులు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని అల్టిమేటం జారీ చేస్తున్నారట. ఇంకొందరు అయితే తమకు పదవులు ఇవ్వకపోయినా సరే, కానీ వేరే పార్టీ నుంచి వచ్చిన వలస నేతలకు పోస్టులు ఇవ్వొద్దని అగ్రనేతలకు తేల్చి చెబుతున్నారట. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర స్టార్ట్ కానుందట. క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోందట. మరోవైపు కులసంఘాల కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీపై కూడా ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే మున్సిపల్ ఎన్నికల కోడ్ రావడంతో పదవుల భర్తీకి బ్రేకులు పడ్డట్లు చెప్పుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులు భర్తీ చేస్తామని చెబుతున్నారట ప్రభుత్వ పెద్దలు. క్యాబినెట్ బెర్తుల కోసం హస్తం పార్టీలో హెవీ కాంపిటేషన్ ఉంది. సామాజిక వర్గాల వారీగా అమాత్య యోగం కోసం పోటీ పడుతున్నారు నేతలు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి గట్టి పట్టుబడుతున్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి పరిగిలో హాట్ కామెంట్స్

ఢిల్లీకి వెళ్లి పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నారు. ఇంతలో సీఎం రేవంత్ రెడ్డి పరిగి సభలో చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని మున్సిపల్ శాఖ మంత్రిని చేస్తానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్ ఫ్లోలో అలా మాట్లాడారా లేక రంజిత్‌రెడ్డిని మంత్రి చేయబోతున్నారా అనేది డిస్కషన్ పాయింట్‌గా మారింది. ఈ క్రమంలోనే వలస వచ్చిన నేతలకు కాకుండా పార్టీలో ముందు నుంచి ఉన్నవారికి గతంలో హామీ ఇచ్చినవారికి అమాత్య పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు నేతలు. ఇక బీసీ వర్గం నుంచి కూడా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేరు ప్రధానంగా చర్చకు వస్తున్నా విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వంటి వారు పోటీ పడుతున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వం భర్తీ చేయాల్సిన కీలక పదవుల్లో మహిళా కమిషన్ ఒకటి. మహిళా కమిషన్ ఛైర్మన్‌తో పాటు సభ్యులుగా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కీలకంగా వ్యవహరించిన మహిళలకే అవకాశం ఇవ్వాలని హస్తం పార్టీ మహిళా నేతలు కోరుతున్నారు. అయితే ఈ పదవిని ప్రస్తుత జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఇవ్వబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఫిబ్రవరి 10తో గ్రేటర్ మేయర్ విజయలక్ష్మి పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఆ త్వరాత ఎన్నికల కోడ్ ముగియగానే విజయలక్ష్మికి మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి కట్టబెట్టబోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై మహిళా కాంగ్రెస్ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతగానో కష్టపడిన తమను కాదని వేరే పార్టీలో పదవులు అనుభవించిన వారికి మహిళా కమిషన్ లాంటి కీలక పదవి ఇవ్వడం సరైన పద్ధతి కాదని పార్టీ పెద్దల దగ్గర గోడును వెళ్లబోసుకున్నారట.

### పోస్టులు ఎవరికి?

వాస్తవానికి ఇప్పటివరకు పనిచేసిన మహిళా కమిషన్ ఛైర్మన్ కేవలం ఏడాదిన్నర మాత్రమే పదవిలో కొనసాగారు. కమిషన్ పదవీకాలం ఐదేళ్లు కాగా మూడున్నరేళ్లు ఈ పదవిలో ఉన్న సునితా లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో రాజీనామా చేశారు. దీంతో మిగిలిన ఏడాదిన్నర కోసమే నేరెళ్ల శారదకు అవకాశం ఇచ్చారు. ఏడాదిన్నర కాలం కూడా సమర్థవంతంగా పనిచేశారన్న పేరు కూడా తెచ్చుకున్నారు. దీంతో ఆమెకు ఎక్స్‌టెన్షన్ ఖాయమనే అంతా భావించారు. అయితే కేకే కూతురు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి పదవీకాలం ఈ నెల 10తో ముగుస్తుండడంతో ఆమెకు మహిళా కమిషన్ ఛైర్మన్ పోస్టు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసమే ఇప్పటివరకు శారదకు ఎక్స్ టెన్షన్ ఇవ్వకుండా కొత్త వారితో భర్తీ చేయకుండా ఆపారన్న టాక్ నడుస్తోంది. దీనిపై ఒరిజినల్ కాంగ్రెస్ మహిళా నేతల్లో అసహనం వ్యక్తం అవుతోంది. డిమాండ్లు, అభ్యంతరాలు, ఆశావహులు ఈక్వేషన్స్ ఎలా ఉన్నా మార్చి ఫస్ట్ వీక్‌లో కాంగ్రెస్ పార్టీలో పదవుల పందేరం మాత్రం పక్కా అన్న టాక్ వినిపిస్తోంది. అయితే పదవుల పందేరంలో ఒరిజినల్ కాంగ్రెస్ వర్సెస్ కొత్త కాంగ్రెస్ నేతల్లో ఎవరి ఆశలు నెరవెరుతాయో చూడాలి మరి.

# శ్రీశైలానికి వచ్చే భక్తులకు మెరుగైన ఏర్పాట్లు

## దర్శనానికి వచ్చే భక్తులు సంయమనం పాటించాలి



శ్రీశైలం/నంద్యాల, , ఫిబ్రవరి 11 :- శ్రీశైల బ్రహ్మోత్సవాల సందర్భంగా క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం శ్రీశైలం కమాండ్ కంట్రోల్ రూంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం సమన్వయంతో దేవాదాయ, అటవీ, పోలీసు, రెవెన్యూ తదితర శాఖలు సమగ్ర చర్యలు చేపట్టాయని తెలిపారు. ఈ ఏడాది కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. నిన్న ఒక్కరోజే స్వామి, అమ్మవార్లను సుమారు 71 వేల మంది భక్తులు దర్శించుకున్నారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం స్పర్శ దర్శనం, అలంకార దర్శనం కోసం వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పర్శ దర్శనానికి కొంత సమయం ఎక్కువగా, అలంకార దర్శనం తక్కువ సమయంలో పూర్తవుతుందని చెప్పారు. అధిక రద్దీ కారణంగా దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టే అవకాశం ఉన్నందున భక్తులు సహనంతో వ్యవహరించాలని సూచించారు. శ్రీశైలం క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక భావనతో దర్శనానికి వస్తారని, అదే భక్తి భావాన్ని దర్శనం పూర్తయ్యే వరకు కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే క్షేత్ర పరిశుభ్రతను కాపాడేందుకు భక్తులు ఉపయోగించిన ఆహార పదార్థాల అవశేషాలు, ప్లాస్టిక్ వస్తువులను తప్పనిసరిగా డస్ట్‌బిన్స్‌లో వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల సహకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రవాణా సౌకర్యం కోసం అదనంగా 460 బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ఇతర శైవ క్షేత్రాల్లో కూడా ఇదే తరహా ఏర్పాట్లు చేపట్టామని, మహానంది క్షేత్రంలో శివరాత్రి సందర్భంగా సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

# శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



శ్రీశైలం/నంద్యాల,ఫిబ్రవరి 11 :- మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సుల ఫ్రీక్వెన్సీ, రాకపోకల సమయాలు, వివిధ ప్రాంతాలకు బయలుదేరే బస్సుల షెడ్యూల్ తదితర అంశాలపై ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో బస్సులు సమయపాలన పాటిస్తున్నాయా లేదా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయా అన్న విషయాలను ప్రయాణికులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. భక్తులకు స్పష్టమైన సమాచారం అందించేందుకు బస్టాండ్‌లో సమర్థవంతమైన



పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి, ఏ బస్సు ఏ ప్లాట్‌ఫారమ్ వద్దకు వస్తుందో, ఏ సమయానికి బయలుదేరుతుందో నిరంతరం ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రద్దీ సమయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, భక్తులు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. అలాగే ప్రయాణికులకు కూర్చునే సదుపాయాలు తగినంతగా ఉన్నాయా లేదా, పారిశుధ్య పరిస్థితి ఎలా ఉందో, టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా జరుగుతోందా లేదా అన్న విషయాలను పరిశీలించారు. బస్టాండ్‌లో ఫ్యాన్లు సక్రమంగా పనిచేయాలనీ, త్రాగునీటి సదుపాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా, అవసరమైతే అదనపు బస్సులు నడపాలని, రాత్రి వేళల్లో కూడా సేవలను బలోపేతం చేయాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు.

# ఆర్బీఐ ఆర్థిక సాక్షరత వారోత్సవాల సందర్భంగా నంద్యాలలో ఆర్థిక సాక్షరత శిబిరం




నంద్యాల, ఫిబ్రవరి 11: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక సాక్షరత వారోత్సవాల సందర్భంగా నేడు నంద్యాల పట్టణంలోని రామకృష్ణ పీజీ కళాశాల ఆడిటోరియంలో ఆర్థిక సాక్షరత శిబిరం విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రామకృష్ణ డిగ్రీ కళాశాలల చైర్మన్ శ్రీ రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డీఎం) నంద్యాల ఎం. రవీందర్ కుమార్, ఆర్‌సెటీ (ఆర్సెటీ) డైరెక్టర్ నంద్యాల, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ నోడల్ అధికారి, వివిధ బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు, కళాశాల సిబ్బంది, సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ (సీఎఫ్ఎల్) సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 160 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొని ఆర్థిక అవగాహనపై విలువైన సమాచారాన్ని పొందారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్థిక సాక్షరతపై అవగాహన కల్పిస్తూ క్విజ్ పోటీ నిర్వహించారు. విజేతలకు రామకృష్ణ చేతుల మీదుగా మెమెంటోలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పొదుపు, బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీలు మరియు ఆర్థిక ప్రణాళికపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# పన్నుల వసూళ్లకు సంబంధించి బకాయిల వసూలుపై కఠినంగా వ్యవహరించాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




కర్నూలు, ఫిబ్రవరి 11:- జిల్లాలో పన్నుల వసూళ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బకాయిలపై కఠినంగా వ్యవహరించి వాటిని వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ ను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిఎస్టి అమలు చేయడంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్షన్ 51 ప్రకారం అన్ని ప్రభుత్వ విభాగాలు, స్థానిక సంస్థలు జిఎస్‌టి రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. అదే విధంగా వారు ప్రతి నెల 20వ తేదీ లోపు రిటర్న్ ఫైల్ చేయాలన్నారు. లావాదేవీలు లేకపోయినా 'నిల్' రిటర్న్ దాఖలు చేయడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో కొనసాగుతున్న అన్ని మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల (ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్) వివరాలను కమర్షియల్ ట్యాక్స్ వారికి అందించాలని, తద్వారా కాంట్రాక్టర్లు సరిగ్గా పన్నులు చెల్లిస్తున్నారో లేదో తనిఖీ చేయవచ్చని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నకిలీ బిల్లులతో వ్యాపారం చేస్తూ పన్ను ఎగవేస్తున్న 'బోగస్ డీలర్ల'పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. మైనింగ్ లైసెన్సులు ఇచ్చే ముందే రిజిస్ట్రేషన్ వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కలెక్టర్ మైన్స్ అధికారులను ఆదేశించారు. బకాయిలు ఉన్న వారి ఆస్తులకు సంబంధించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్తుల బదిలీ జరగకుండా రిజిస్ట్రేషన్ శాఖ, అలాగే నిధుల రికవరీ కోసం బ్యాంకర్లు కమర్షియల్ ట్యాక్స్ శాఖకు తగిన సహకారం అందచేయాలన్నారు. ఇంజనీరింగ్ విభాగాల్లో (ఆర్‌డబీ, పంచాయతీ రాజ్ మొదలైనవి) జీఎస్టీ రిజిస్ట్రేషన్ ఉంటేనే టెండర్లు కేటాయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జీఎస్టీ రేట్లు తగ్గినప్పుడు ఆ ప్రయోజనం నేరుగా వినియోగదారులకు అందుతుందో లేదో లీగల్ మెట్రాలజీ అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ మాట్లాడుతూ పన్నుల వసూళ్ళు, బకాయిలు తదితర అంశాల గురించి వివరించారు సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం చేరుతున్న భక్తులకు కల్పించిన సౌకర్యాలపై సమగ్ర పర్యవేక్షణ



శ్రీశైలం / నంద్యాల, ఫిబ్రవరి 11 :- మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కూర్చొని క్యూలైన్లు, ట్రాఫిక్ నిర్వహణ, దర్శనాల ఏర్పాట్లు, అన్నదాన భోజనాల వసతులు, పార్కింగ్ ప్రదేశాలు, నడకదారి భక్తుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక విశ్రాంతి కేంద్రాలు, తాగునీరు, వైద్య శిబిరాలు తదితర సదుపాయాలను సిసి కెమెరాల ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ముఖ్యంగా తొక్కిసలాటకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో దర్శనాలు జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నడకదారిలో వచ్చే భక్తులకు ప్రత్యేక వైద్య బృందాలు, మొబైల్ అంబులెన్సులు, తాగునీటి సదుపాయాలు, శుచితా ఏర్పాట్లు, భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని వాహనాలను నియంత్రిత పార్కింగ్ ప్రదేశాలకు మళ్లిస్తున్నామని, భక్తులు పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. క్యూలైన్లలో తొందరపడకుండా, చిన్నపిల్లలు మరియు వృద్ధులను ప్రత్యేక శ్రద్ధతో చూసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఎక్కువసేపు ఎండలో నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తగినంత తాగునీరు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన పక్షంలో వెంటనే భద్రతా సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ వ్యవస్థలను వినియోగించుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణ స్పందన కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి, భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు.

# అసలు కాంగ్రెస్, సీపీఐకి ఎక్కడ చెడింది..?



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ పాలిటిక్స్‌లో ఊహించని ట్విస్టులు తెరమీదకు వస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐతో పొత్తు, తెలంగాణ జన సమితి మద్దతులతో కాంగ్రెస్ లబ్ది పొందగలిగింది. అధికారంలోకి రావడంతో ఆ రెండు పార్టీల బంధాన్ని అలాగే కంటిన్యూ చేయాలని భావించింది కాంగ్రెస్ పార్టీ. ముందస్తుగా ఆ పార్టీలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం హామీలను అమలు చేయాలనుకుంది. సీపీఐకి ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును కేటాయించింది. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్ ను కూడా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా నామినేట్ చేసింది. ఇక నామినేటెడ్ పదవుల విషయంలో కూడా పదవులు ఇచ్చి బంధాలను కంటిన్యూ చేసుకోవాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ బంధం నిన్న మొన్నటి వరకు అంతా బాగానే ఉన్నా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తూట్లు పడ్డాయి. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ ఎవరికి వారే పోటీ చేశారు. సీపీఐ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక నియోజకవర్గం కొత్తగూడెం. కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే మాత్రమే కాదు. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూడా. అలాంటి వ్యక్తి ప్రాతినిధ్యం వహిస్తున్న కొత్తగూడెంలోనే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు సీపీఐకి పొత్తు కుదరలేదు. దీంతో రాష్ట్రంలోని మిగతా చోట్ల కూడా కాంగ్రెస్తో పొత్తుకు బీటలు వారిందనే టాక్వినిస్తోంది. మున్సిపల్ ఎన్నికల సైరన్ మోగిన మొదట్లో రెండు పార్టీలు కలిసే పని చేయాలని భావించాయి. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా సీపీఐతో కలిసే పనిచేస్తాయంటూ పలుసార్లు స్టేట్మెంట్లు ఇచ్చారు. కానీ కొత్తగూడెం పొత్తు విషయంలో రెండు పార్టీలు పంతం పట్టాయి. కొత్తగూడెంలో తమ ఎమ్మెల్యే ఉండటంతో మున్సిపల్ టికెట్లలో తమకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ ఇక్కడ కాంగ్రెస్ ససేమిరా అంటూ మొండికేసింది. మెజారిటీ సీట్లు తమకే కావాలని కాంగ్రెస్ పట్టుపట్టింది. దీంతో ఆఖరి వరకు వేచి చూసిన సీపీఐ ఒంటరి పోరుకు మొగ్గు చూపింది. దీంతో కొత్తగూడెం ఎఫెక్ట్ రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాలపై కూడా పడింది. చాలా మున్సిపాలిటీల్లో సీపీఐ, కాంగ్రెస్ ఎవరికి వారే పోటీ చేశారు. కొన్ని చోట్ల సీపీఐ నేతలు బీఆర్ఎస్ తోనూ జట్టు కట్టారు.

### ఓ కీలక మంత్రే కారణమని రెండు పార్టీల్లో చర్చ

కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ మధ్య గ్యాప్ రావడానికి ఓ కీలక మంత్రే కారణమని రెండు పార్టీల్లో చర్చ జరుగుతోంది. కొత్తగూడెం విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మొదటి నుంచి కూడా స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో కొత్తగూడెం నుంచే పోటీ చేయాలని ఆయన భావించారు. కానీ పొత్తు కుదరడంతో కొత్తగూడెం సీటును సీపీఐకి ఇచ్చి తాను పాలేరుకు షిఫ్ట్ కావాల్సి వచ్చింది. కానీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా కొత్తగూడెం నుంచే పోటీ చేయాలనే ఆలోచనలో పొంగులేటి ఉన్నారట. అందుకే కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐని కాదని ఒంటరి పోరాటానికి మొగ్గు చూపేలా స్కెచ్ వేశారట. ఇప్పుడు సీపీఐ రాష్ట్ర నాయకత్వం మంత్రి పొంగులేటి తీరుపై గుర్రుగా ఉందట. పొంగులేటి తీరు వల్లే రెండు పార్టీల మధ్య పొత్తుకు బీటలు వారాయని రగిలిపోతున్నారట. కాంగ్రెస్, సీపీఐ మధ్య భవిష్యత్‌తో అయినా పొత్తు ఉంటుందా.? ఇప్పుడు వచ్చిన గ్యాప్ కంటిన్యూ అవుతుందా అనేది ఎన్నికల ఫలితాలను బట్టే తేలే అవకాశం ఉంది.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాలల సంరక్షణ కేంద్రాలు

# సక్రమంగా నిర్వహించాలి

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, ఫిబ్రవరి 11 : జిల్లాలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలు, జువెనైల్ జస్టిస్ చట్టం-2015 ప్రకారం సక్రమంగా పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. నిబంధనల అమలులో ఎలాంటి లోపాలు ఉన్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ లో బాలల సంరక్షణ కేంద్రాల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన జిల్లా స్థాయి సిఫార్సుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ 4 బాలల సంరక్షణ కేంద్రాలను ఆమోదించింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల భద్రత, ఆరోగ్యం, విద్య, ఆహారం, నివాస వసతి, వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలన్నారు. ప్రైవేట్ బాలల సంరక్షణ కేంద్రాలకు సంబంధించి పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాలను తరచు తనిఖీ లు చేయాలన్నారు. . ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే కేంద్రాలు అన్నీ సమర్థంగా పనిచేయాలని పేర్కొన్నారు.. బాలలపై నిర్లక్ష్యం, సౌకర్యాల లోపం వంటి అంశాలు ఏ సంస్థలోనైనా తలెత్తితే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలల భవిష్యత్తు కోసం ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాయిస్ ఫాతిమా, సిపిఒ భారతి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శారద, జిల్లా చైల్డ్ ప్రొహిబిషన్ అధికారి దివాకర్, పోలీస్ శాఖ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 17 వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, ఫిబ్రవరి 11:- విద్యార్థులందరూ తప్పనిసరిగా నులి పురుగులు నివారించే అల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో ఈ నెల 17 వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 17 వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1-19 సంవత్సరాల లోపు విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ విద్యాశాఖల అధికారులను, ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు..అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటిఐ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరిచేత ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు కూడా వేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 6 నెలలకు ఒక సారి 1సం. నుండి 19 సం.ల లోపు చిన్నారులకు, విద్యార్థులకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు..1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల ఉన్న వారికి ఒక మాత్ర వేసుకోవాలన్నారు. నులిపురుగులు శరీరంలో ఉండడం వల్ల చదువులో ఏకాగ్రత లోపించడం, రక్తహీనత, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తాయన్నారు. విద్యార్థులు ఈ మాత్రలు తీసుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అల్బెండజోల్ మాత్రలను పిల్లలకు పంపిణీ జరుగుతుందని, ఒక వేళ ఆ రోజున మాత్రలు వేసుకోని పక్షంలో వారికి మాప్ అప్ కార్యక్రమం ద్వారా ఈనెల 24 వ తేదీన అల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, ఐసిడిఎస్ పిడి విజయ, సంబధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా ప్రభుత్వ శాఖలు సేవలను అందించాలి

## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



కర్నూలు, ఫిబ్రవరి 11: ప్రజలు సంతృప్తి చెందేలా ఆయా ప్రభుత్వ శాఖలు సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల పనితీరుపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి సేకరిస్తున్న ఫీడ్ బ్యాక్ సానుకూలంగా వచ్చే విధంగా ఆయా శాఖలు మంచి సేవలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశంలో జిల్లా ర్యాంక్ ముందు స్థానంలో ఉండాలని కలెక్టర్ సూచించారు. రేషన్ కు సంబంధించి రేషన్ సరుకులు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సరుకుల నాణ్యత బాగుండేలా చూడాలని డీఎస్ఓను ఆదేశించారు. దీపం కు సంబంధించి గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రవర్తన మర్యాదగా ఉండాలని, బిల్లు మొత్తం కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేయకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఎస్వో ను ఆదేశించారు. విద్యుత్ సేవలకు సంబంధించి విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండి, విద్యుత్ సరఫరా లో లోపాలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ ఎస్ ఈ ని ఆదేశించారు. పాఠశాల విద్యకు సంబంధించి పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరయ్యేలా చూడాలని, పిల్లలకు అర్థమయ్యేలా విద్యాబోధన ఉండాలని కలెక్టర్ డిఇఓ ను ఆదేశించారు.. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వడ్డించాలని, రుచి, నాణ్యత బాగుండాలని, వేరు శనగ చిక్కి కూడా నాణ్యతగా ఉండేలా చూడాలని కలెక్టర్ డిఇఓ ను ఆదేశించారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ల ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని,కచ్చితంగా హాజరు నమోదు చేయాలని కలెక్టర్ జడ్పీ సీఈవో ను ఆదేశించారు.. ప్రజలకు మంచి సేవలు అందించి రిజిస్ట్రేషన్ శాఖ కు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ జిల్లా రిజిస్ట్రార్ ను ఆదేశించారు.. సమావేశంలో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, డీఎస్వో రాజా రఘువీర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ప్రదీప్ కుమార్, డిఇఓ సుధాకర్, సమగ్ర శిక్ష ఏపీసీ లోకరాజు, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ..

కర్నూలు, ఫిబ్రవరి 11 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కర్నూలు నందు రికార్డు అసిస్టెంట్ మరియు ఫ్రెంట్ ఆఫీస్ కోఆర్డినేటర్ రెగ్యులర్ ఉద్యోగ పోస్ట్ ల కొరకు ఇచ్చిన నోటిఫికేషన్ నెంబర్. 1/2026, 3/2026 ప్రకారం ఈ నెల 18 వ తారీఖున నిర్వహించే వ్రాత పరీక్షకు అర్హత గల అభ్యర్థులు మరియు అనర్హత కలిగిన అభ్యర్థుల లిస్టులను డిస్టిక్ కోర్టు వెబ్సైట్ www.ecourtskurnool.com మరియు https://kurnool.dcourts.gov.in నందు పొందుపరచడమైనది.అభ్యర్థులు ఈ వెబ్సైట్ నందు తమ పేర్లను చూసుకొని ఈ నెల 18న ఉదయం 9-00 గంటలకు శ్రీ ప్రసున లా కాలేజీ, కర్నూలు నందు జరగబోయే వ్రాత పరీక్షకు హాజరు కావాల్సిందిగా అర్హత గల అభ్యర్థులను కోరడమైనది. అర్హత గల అభ్యర్థులకు హాల్ టికెట్లు వారు ఇచ్చిన అడ్రస్ కు పోస్టు నందు రాలేకపోయినచో వారు జిల్లా న్యాయ సేవా సదన్ కర్నూలు నందుగల హెల్ప్ డెస్క్ ను 17వ తారీఖున సంప్రదించవలసినదిగా కోరడమైనది. కావున అర్హత గల అభ్యర్థులకు అందరికీ తెలియజేయడ మేమనగా నియామక ప్రక్రియ మొత్తము రాత పరీక్ష,నైపుణ్య పరీక్ష మరియు ఇంటర్వ్యూల ద్వారా పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా మరియు మెరిట్ ఆధారంగా మాత్రమే నిర్వహించబడును.అభ్యర్థులు ఎవరిని నమ్మి ప్రలోభాలకు లోను కావద్దని విజ్ఞప్తి చేయడమైనది. జి. కబర్ధి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు, మరియు బి.లీలా వెంకట శేషాద్రి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కర్నూలు.

## బంగ్లాదేశ్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



ఢాకా : బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికలు ఫిబ్రవరి 12 జరగనున్నాయి. 2024 ఆగస్టులో ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు సంబంధించి ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆదేశాలకు వ్యతిరేకంగా యువత దేశవ్యాప్త నిరసనలు చేపట్టింది. ఈ నిరసనల్లో దాదాపు 15 వందల మంది చనిపోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిపోయారు. ఆ తర్వాత మొహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. దాదాపు సంవత్సరన్నర తర్వాత బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 50 శాతం పోలింగ్ బూత్‌ల వద్ద ఘర్షణలు జరిగే అవకాశం ఉంది. దీంతో పోలీసులు పోలింగ్ బూత్‌ల వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారని ఎన్నికల అధికారులు వెల్లడించారు. అలాగే ఆ దేశ రాజధాని ఢాకాలో పోలీసులు కెమెరాలు ధరించి భారీగా మోహరించారు. దాదాపు 90 శాతం బూత్‌లు సిసిటివిల పర్యవేక్షణలో ఉన్నాయని అధికారులు వెల్లడించారు. కాగా, ఈ ఎన్నికలు బంగ్లా దేశ ఎన్నికల చరిత్రలో ఇప్పటివరకు జరగని విధంగా జరగనున్నాయి. ఈ ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఘర్షణలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చూసేందుకు భారీస్థాయిలో పోలీసులు మోహరించనున్నారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించనున్నామని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసుల్ని కోరామని ఎన్నికల కమిషనర్ అబ్దుల్ ఫజల్ మొహమ్మద్ సనావుల్లా తెలిపారు. రాజధాని ఢాకాలో 2,131 పోలింగ్ కేంద్రాల్లో.. 1,614 కేంద్రాలు హై రిస్క్‌గా ఉన్నట్లు గుర్తించామని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ బహరుల్ ఆలం అన్నారు. ఎన్నికలు నిష్పాక్షికంగా జరపడానికి దేశవ్యాప్తంగా దాదాపు 958,000 మంది పోలీసులు మోహరించినట్లు ఎన్నికల కమిషనర్ అబ్దుల్ ఫజల్ పేర్కొన్నారు.

## డెమోక్రటిక్ పాలిత రాష్ట్రాలకు నిధుల నిలిపివేత : ట్రంప్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా డెమోక్రటిక్ పాలిత రాష్ట్రాల ఆరోగ్య భద్రత సహా ఇతర ప్రాజెక్టులకు నిధులను నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం నిర్ణయించింది. . నిధులను కోల్పోకుండా ఉండేందుకు ఆయా దేశాలు ఏవైనా చర్యలు తీసుకోవాలా లేదా అనే దానితో సహా ఈ అంశానికి సంబంధించి పూర్తి వివరాలు విడుదల కావాల్సి వుంది. గతవారం న్యూయార్క్ పోస్ట్ మొదటిసారి వార్తను వెల్లడించిన నివేదిక ప్రకారం.. యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ మరియు యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్‌లకు 5.1బిలియన్ డాలర్లకు పైగా గ్రాంట్లను రద్దు చేయాలని నిర్ణయించినట్లు నిర్వహణ మరియు బడ్జెట్ కార్యాలయ అధికారి మీడియాకి తెలిపారు. నగదు కోతలపై చర్చించడానికి అధికారం లేనందున ఆ అధికారి పేరు వెల్లడించేందుకు నిరాకరించారు. కాలిఫోర్నియా, కొలరాడో, ఇల్లినాయిస్ మరియు మిన్నెసోటాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఆ అధికారి తెలిపారు. ఈ ప్రణాళికపై వైట్‌హౌస్ నుండి తమకు ఎటువంటి సమాచారం అందలేదని నాలుగు రాష్ట్రాల గవర్నర్ల కార్యాలయాలు మంగళవారం తెలిపాయి. తనకు ఇష్టంలేని కొన్ని రాష్ట్రాలను రాజకీయపరంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసేందుకు ట్రంప్‌యంత్రాంగం పదేపదే యత్నిస్తోందని ఇల్లినాయిస్ గవర్నర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈచర్య తప్పు మరియు చట్టవిరుద్ధమని, తమ ప్రజల హక్కుల కోసం పోరాడతామని ఇల్లినాయిస్ పేర్కొంది.

## మహా శివరాత్రికి 2243 ప్రత్యేక బస్సులు



హైదరాబాద్: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు రవాణా పరమైన అసౌకర్యం కలగకుండా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 2243 ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ నెల 15న మహా శివరాత్రి కాగా, ఈనెల 14 నుంచి 16వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులను సంస్థ నడపనుంది. ప్రధానంగా శ్రీశైలానికి 781, వేములవాడకు 416, ఏడుపాయలకు 249, కీసరగుట్టకు 326, వేలాలకు 127, కాళేశ్వరానికి 71తో పాటు రాష్ట్రంలోని కొమురవెల్లి, అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు 273 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్‌ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు భక్తులకు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, చైర్లు, తాగునీరుతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను సంస్థ ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం శివరాత్రికి నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో 1.5 టైమ్స్ వరకు టికెట్ ధరలను సవరించింది. రెగ్యులర్ సర్వీస్ టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ నెల 14నుంచి 16తేది వరకు (మూడు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరణ టికెట్ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఏడుపాయలకు తిరిగే స్పెషల్ బస్సుల్లో 15 వతేది నుంచి 17 తేది వరకు(మూడు రోజులు) సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డ్ లను సంస్థ ఏర్పాటు చేస్తుంది. శివరాత్రి ఆపరేషన్స్‌పై ఉన్నతాధికారులతో సంస్థ విసి అండ్ ఎండీ ఐపీఎస్ వై.నాగిరెడ్డి ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. శివరాత్రి పండుగకు శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ పకడ్బందీగా ఏర్పాట్లను చేస్తోంది. 43 శైవ క్షేత్రాలకు 2243 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గత శివరాత్రి కన్నా ఈ సారి 208 బస్సులను అదనంగా సంస్థ నడపనుంది. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహా శివరాత్రి స్పెషల్ బస్సుల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు రాష్ట్రంలో ప్రయాణానికి ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. తమ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలంకు వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామని,టికెట్ల బుకింగ్ మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000,040-234500332లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## పోలింగ్ ఆపేస్తా.. బూత్‌లోకి దూసుకెళ్లిన జగ్గారెడ్డి

సంగారెడ్డి: సంగారెడ్డి మున్సిపాలిటీ 34వవార్డులో ఉ?ద్రిక్తత చోటుచేసుకుంది. సీఐ కాంగ్రెస్ అభ్యర్థి చొక్కాను పట్టుకున్నారన్న సమాచారంతో పోలింగ్ బూత్‌కు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి.. పోలింగ్ ఆపేస్తానంటూ బూత్‌లోకి దూసుకెళ్లారు. పోలీసులపై జగ్గారెడ్డి బూతు పురాణం అందుకున్నారు. తన కాలర్ పట్టుకున్నారంటూ సీఐపై కాంగ్రెస్ అభ్యర్థి ఆరోపిస్తున్నారు. పోలీసులు, జగ్గారెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో తోపులాట జరిగింది. ఘటనా స్థలానికి కాంగ్రెస్ నాయకులు భారీగా చేరుకుంటున్నారు. సీఐ శివకుమార్ ఇక్కడకు రావాలని పోలీసులతో జగ్గారెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సంగారెడ్డిలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం చేయడానికే సీఐ వచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి రిగ్గింగ్‌కు పూర్తిగా సపోర్ట్ చేశాడని మండిపడ్డారు. వార్డులో ఎన్నికలు రద్దు చేయాలంటూ జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పలు మున్సిపాలిటీల్లో ఉద్రికత్త చోటుచేసుకున్నాయి. పలుచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. భౌతిక దాడులకు కూడా దిగారు. మహబూబాబాద్ 14వ వార్డులో ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థిపై బీఆర్ఎస్ అభ్యర్థి చేయి చేసుకున్నారు. భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద టెన్షన్ వాతావరణం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ శ్రేణులు డబ్బుల పంపిణీ చేస్తున్నారంటూ.. స్థానికుల సమాచారంతో పోలింగ్ కేంద్రం వద్దకు పోలీసులు చేసుకున్నారు. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి అనుచరులు డబ్బులు వదిలేసి పరారీ అయ్యారు. లక్షకు పైగా నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# బంగ్లాకు పరీక్షా సమయం



ఏణ్ణర్థంక్రితం విద్యార్థి ఉద్యమం ధాటికి మాజీ ప్రధాని షేక్ హసీనా అధికారాన్నీ, దేశాన్నీ వదిలిపెట్టిన నాటినుంచీ రాజకీయ, సామాజిక అస్థిరతలో కూరుకుపోయిన బంగ్లాదేశ్‌లో గురువారం సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ఆర్థిక నిపుణుడు అయిన మహ్మద్ యూనస్ ప్రధాన సలహాదారుగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం ఉన్న వైషమ్యాలను మరింత పెంచి పోషించింది. జవాబుదారీతనం లేని అధికారంతో ఆయన తీసుకుంటున్న వరస నిర్ణయాలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమై, తక్షణం ఎన్నికలు నిర్వహించాలని ఒత్తిళ్లు పెరగటంతో ఇవి తప్పనిసరి అయ్యాయి. మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు తారిఖ్ రెహ్మాన్ ఆధ్వర్యంలోని బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్‌పీ) గెలుపుగుర్రంగా కనబడటమే గత ఎన్నికలకూ, ప్రస్తుత ఎన్నికలకూ కొట్టొచ్చి నట్టు కనబడుతున్న తేడా. పదిహేనేళ్లపాటు దేశాన్నేలిన షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్‌పై నిషేధం విధించటంతో ఆ పార్టీ జాడలేదు. పాకిస్తాన్ నుంచి విడివడి 1971లో స్వతంత్ర ప్రయాణం ప్రారంభించిననాటి నుంచీ బంగ్లాదేశ్‌కు ఆటుపోట్లు తప్పడం లేదు. సైనిక కుట్రలు, మత ఛాందసవాదం షరా మామూలైన పాకిస్తాన్ చీడ దానికి కూడా అంటి, ఆటుపోట్లు ఎదుర్కొంటూనే ఉంది. 17 కోట్ల 30 లక్షల జనాభాతో ప్రపంచంలోనే ఎనిమిదో స్థానంలో ఉన్న బంగ్లా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ వంటి సంస్థలు ప్రశంసిస్తూ ఉండేవి. అదే జరిగుంటే హసీనా పదవికి ముప్పు వచ్చి ఉండేది కాదు. కానీ ఆర్థిక అసమానతలకు తోడు పేదరికం, అవినీతి, కక్షసాధింపు ఆమెను దెబ్బతీశాయి. 2022 నుంచి బంగ్లా ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్‌ల నుంచి వందలకోట్ల డాలర్ల రుణాలు తీసు కొస్తున్నా మారిందేమీ లేదు. ఆ డబ్బంతా పాలకపార్టీని ఆశ్రయించుకున్నవారి జేబుల్లోకి పోయింది. అధిక ధరలు, ఉపాధిలేమి సగటు మధ్యతరగతి, దిగువతరగతి కుటుంబా లను తీవ్రంగా దెబ్బతీశాయి. బీఎన్‌పీయే విజేతగా నిలుస్తుందని సర్వేలు చెబుతున్నా ఆ పార్టీకి అంత మంచి పేరేమీ లేదు. తూర్పు పాకిస్తాన్‌గా ఉన్నకాలంలో అప్పటి పాక్ పాలకులు తీవ్ర అణచివేత చర్యలకు పాల్పడినా, అనంతరకాలంలో అధికారంలోకొచ్చిన బీఎన్‌పీ ఆ దేశంతో అంట కాగిందనీ, అవినీతిలో కూరుకుపోయిందనీ జనం గుర్తు చేసుకుంటున్నారు. అందుకే రెహ్మాన్ కొత్త బాణీ అందుకుని అన్ని సభల్లోనూ గత తప్పులకు క్షమాపణ కోరుతున్నారు. 1971 విముక్తి పోరాటంలోనూ, 2024 ప్రజాస్వామ్య ఉద్యమంలోనూ మరణించిన వారికి నివాళులర్పిస్తున్నారు. బీఎన్‌పీ మాదిరే పాకిస్తాన్ అనుకూల పార్టీగా పేరున్న జమాతే ఇస్లామీ(జేఈఐ)కు ఉన్న అనుకూలాంశమల్లా ఆ పార్టీ ఎప్పుడూ అధికారంలో లేకపోవ టమే! మహిళల హక్కుల విషయంలో ఆ పార్టీది ఛాందసవాద ధోరణి. దీన్ని బీఎన్‌పీ తనకు అనుకూలంగా మలుచుకుని, తమ పాలనలో లింగవివక్ష ఉండబోదంటోంది. అయితే యూనస్ ప్రభుత్వం ఏర్పడ్డాక హిందువులపై పెరిగిన దాడుల్ని తామే దృఢంగా ఎదిరించి, రక్షణగా నిలిచామని జేఈఐ చెప్పుకుంటోంది.

కానీ ఆ దాడులు ఆగింది లేదు. ఎన్నికల ప్రకటన వెలువడ్డాక అవి మరింత ఎక్కువయ్యాయి. మంగళవారం హిందూ వ్యాపారి సుసేన్ చంద్ర సర్కార్‌ను ఆయన దుకాణంలోనే దుండగులు కాల్చిచంపారు. బంగ్లాలో ఎవరు పాలకులైనా చైనా, పాకిస్తాన్‌ల ప్రభావం దండిగానే ఉంటుంది. బీఎన్‌పీ ఈ విషయంలో బహిరంగంగా ఏమీ చెప్పకపోయినా, జేఈఐ తన పాక్ అనుకూలతను చాటుకోవటంతో పాటు ఇటీవల చైనా దౌత్యవేత్తలతో భేటీ అయింది. విషాదమేమంటే, హసీనాను పదవీచ్యుతురాలిని చేయటంలో కీలకపాత్ర పోషించిన జెన్ జీ తరానికి ఈ ఎన్నికల్లో పెద్దగా ప్రాధాన్యం లేదు. విద్యార్థుల నాయకత్వంలోని నేషనల్ సిటిజెన్ పార్టీకి ఆశించినంత మద్దతు లభిస్తున్న దాఖలా లేదు. నిరుడు తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధులతో పాటు 30 రాజకీయ పార్టీలు పాల్గొన సదస్సు ఆమోదించిన 'జూలై ఛార్టర్'పై కూడా గురువారం రిఫరెండమ్ జరగబోతోంది. ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్చేందుకే, చరిత్ర వక్రీకరించేందుకే దీన్ని తీసుకొచ్చారని వామపక్షాల విమర్శ. మొత్తానికి బంగ్లాదేశ్ భవితవ్యం ఎలా ఉండబోతున్నదో ఈ ఎన్నికలూ, రిఫరెండమ్ తేల్చబోతున్నాయి.

# రక్షణకు ప్రాధాన్యం, వికాసానికి పరీక్ష

బడ్జెట్‌లో అంకెల గారడీలు, రాజకీయ వ్యూహాలు ఎలా ఉన్నా.. మంచీ చెడులను నిరంతరం విశ్లేషించుకుంటూ, అవసరమైన చోట మార్పులను స్వాగతిస్తూ, ఆచరణలను ఉన్నతంగా మార్చుకుంటూ ముందుకు సాగిపోవాల్సిందే. ఈ బడ్జెట్‌లో గత ఏడాదితో పోలిస్తే రక్షణ రంగానికి 15% కేటాయింపులు పెంచడం పట్ల 'ఆపరేషన్ సిందూర్' ప్రాముఖ్యతను గుర్తిస్తూ చైనా, పాకిస్తాన్ వంటి దేశాలకు స్వీట్ వార్నింగ్‌గా చెప్పవచ్చు.. నవ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలను సమకూర్చుకునే క్రమంలో సైనిక ఆధునికీకరణ అవసరమే.. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 'నేషన్ ఫస్ట్' అనే నినాదాన్ని మరోసారి వెల్లడించింది. మనం బలంగా ఉండడం అనేది యుద్ధం చేయడానికా..? యుద్ధం ఆపడానికా..? అనేది కాలమే నిర్ణయిస్తుంది. అంతరిక్ష పరిజ్ఞాన పద్దుతో భవిష్యత్తులో ఇస్రో చేసే మానవ సహిత యాత్రలకు, రోదసీ కేంద్ర నిర్మాణానికి అనుకూలంగా పెట్టిన బడ్జెట్ కొంతవరకు మన సాంకేతిక అభివృద్ధిలో భాగమనే చెప్పవచ్చు..




### విద్యకు కేటాయింపులు నిరాశాజనకం!

వైద్య రంగానికి కృత్రిమ మేధను అనువర్తిస్తూ బడ్జెట్ ప్రతిపాదన స్వాగతించదగినదే.. కానీ ఈ ప్రపంచాన్ని మార్చగల ఒకే ఒక ఆయుధం విద్య మాత్రమే అన్న నెల్సన్ మండేలా స్ఫూర్తి ఈ బడ్జెట్‌లో పెద్దగా కనిపించలేదనే చెప్పవచ్చు. స్టెమ్ రంగాల్లో చదువుకునే విద్యార్థినుల దృష్ట్యా జిల్లాకు ఓ వసతిగృహం ప్రకటన 'బాలికా విద్య' ప్రాముఖ్యతను గట్టిగానే సమాజానికి చెప్పింది. బయో ఫార్మా శక్తిగా భారత్ ఎదగాలనే ఆలోచన మంచిదే.. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సమీ పిస్తున్న వేళ 'కొంత రాజకీయ చతురతతో' కూడిన బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు అర్థమవుతుంది. జనాకర్షక పథకాల ప్రకటనలకు దూరమైనప్పటికీ.. దీర్ఘకాలిక పురోగతి, ఉత్పాదకత పెంపుపై ప్రత్యేక దృష్టి, తయారీ రంగంలో ఉద్యోగాల సృష్టికి అధిక ప్రాధాన్యం ఈ బడ్జెట్‌లో పొందుపరిచారు. మూలధన వ్యయానికి 12.22 లక్షల కోట్లు కేటాయించడం, టాక్స్ ఇయర్ విధానం ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి అమలు వంటివి ఆహ్వానించదగ్గ పరిణామాలే..

### రేర్ ఎర్త్ ఖనిజాలపై ప్రత్యేక దృష్టి..

ప్రపంచంలోని రేర్ ఎర్త్ ఖనిజాల నిల్వల్లో 8 శాతం భారత్‌లో ఉన్నట్లు అంచనా. ఇప్పటివరకూ వీటిని తవ్వి తీసే ప్రాసెసింగ్ మన దగ్గర లేదు. దీన్నికై బడ్జెట్‌లో 'ప్రత్యేకత' ఉండడం ఓ మంచి పరిణామం. సెమీ కండక్టర్ మిషన్ 2.0, ఎలక్ట్రానిక్స్, హరిత ఇంధనాలు, కర్బనాన్ని భూగర్భంలో నిలువ చేసే పరిజ్ఞానాలకు ప్రాధాన్యత ఇవ్వడం భవిష్యత్తు శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్‌ను అగ్రగామిగా నిలపాలనే ఉద్దేశమే.. పరిశ్రమలతో విద్య అనుసంధానం 'యూనివర్సిటీ టౌన్ షిప్స్' ఆచరణలో ఎంత మాత్రం రాణిస్తుందో వేచి చూడాల్సిందే.. దివ్యాంగజన్ కౌశల్ యోజన.. కృత్రిమ మేధ సాయంతో కృత్రిమ అవయవాల తయారీని ప్రోత్సహించడం మానవీయ కోణమే. భారత్ నుంచి అంతర్జాతీయంగా డేటా సెంటర్ సర్వీసులను అందించే విదేశీ సంస్థలకు 20 ఏళ్ల పాటు పన్ను విరామం ప్రకటించడంలో భిన్న స్వరాల కార్పొరేట్ రాజకీయ వ్యూహాల మిశ్రమ స్పందనలు వినిపిస్తున్నాయి. ఛాంపియన్, ఎస్ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేక కార్యచరణ ప్రవేశ పెట్టడం.. కొంతమేరకు సూక్ష్మ, మధ్య, చిన్న తరగతి పరిశ్రమలకు ఊతమనే చెప్పవచ్చు.. వ్యవసాయం, చేపల పెంపకం, పాడి పరిశ్రమల రాయితీలు.. భారత్ విస్తార్, రసాయనాలు, క్యాపిటల్ గూడ్స్, జౌళి, క్రీడా సాధనాల ముడిపదార్థాల వంటి రంగాల్లో బడ్జెట్ కేటాయింపు పర్వాలేదనిపించింది. స్వయం సహాయక సంఘాల సభ్యురాళ్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం కోసం 'షీ మార్ట్'ల ఏర్పాటు అభినందనీయం.

### ఆచరణలో నిబద్ధత చూపాలి!

దశాబ్ద కాలంగా మన దేశంలోనే కాక.. ప్రపంచంలో సైతం మోడీ నాయకత్వ ప్రతిభా చిహ్నాలు బలంగానే కనిపిస్తున్నాయి. అందుకే వరుసగా మూడోసారి మనదేశంలో మెజారిటీ ప్రజలు ఆయనకే పట్టం కట్టారు. ట్రంప్ సుంకాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మక ధోరణులు, ఆధిపత్య అగ్రరాజ్యాల యుద్ధాల కవ్వింపు చర్యలు, పర్యావరణంలో కాలుష్య పెను మార్పుల వంటివి దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం 'స్వదేశీ' మంత్రంతో.. అభివృద్ధికి ఊతమిస్తూ.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే క్రమంలో.. ప్రగతి పథంలో అందరినీ కలుపుకొని వెళ్లడం అనే మూడు కర్తవ్యాలతో 2047 లక్ష్యంగా ముందుకు వెళ్లడం ఆహ్వానించదగ్గ పరిణామం అయినప్పటికీ... ఆచరణలో అదే నిబద్ధత, అంకిత భావం రాజకీయాలకు, కుల మత ప్రాంత అంతరాలకు అతీతంగా ఉండాలనీ ఆశిస్తూ.. వీలైనంత త్వరలోనే అభివృద్ధి భారతంలో మనమంతా జనగణమన పాడుదామని ఆకాంక్షిద్దాం.

# తెలుగు రాష్ట్రాలకు పంగనామాలు..

'అంతన్నాడు ఇంతన్నాడే గంగరాజు.. నట్టేట్లో ముంచేశాడే గంగరాజు' అన్న నానుడి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌ను చూసిన తెలుగు ప్రజల మనస్థితిని అచ్చుగుద్దినట్లుగా ప్రతిబింబిస్తోంది. ఆశలు, హామీలు, మాటల మాయాజాలం మధ్య చివరికి చేతిలో మిగిలిందేమిటంటే.. నిర్లక్ష్యం, వివక్ష, ప్రాంతీయ అన్యాయం. రూ.45.48 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో దేశ అభివృద్ధి పేరుతో రంగరించిన గణాంకాల మధ్య, రెండు తెలుగు రాష్ట్రాల అవసరాలు మాత్రం పూర్తిగా అదృశ్యం అయ్యాయి.. ఈ బడ్జెట్ కేవలం ఆర్థిక పత్రం కాదు.. తెలుగు రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న రాజకీయ వైఖరికి స్పష్టమైన ప్రతిబింబం. ఇక తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించడంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, జీహెచ్ఎంసీ పరిధిలో అభివృద్ధి పనులు, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్రం సహకారం లభించలేదు.




### తెలంగాణాను విస్మరించి..

అలాగే 10,000 కోట్ల బయోఫార్మా శక్తి పథకంలో, జీనోమ్ వ్యాలీ వంటి బలమైన బయోఫార్మా వ్యవస్థ, టీకా తయారీలో తెలంగాణ కీలక పాత్ర ఉన్నప్పటికీ రాష్ట్రానికి అవకాశం కల్పించలేదు.. ఇక ఎలక్ట్రానిక్ భాగాల తయారీ, కెమికల్ పార్కులు, స్పోర్ట్స్ గూడ్స్ తయారీ, ఆరెంజ్ ఎకానమీ, మెడికల్ వాల్యూ హబ్స్, అంతర్గత జల మార్గాలు, సెమీకండక్టర్‌ల అభివృద్ధి వంటి రంగాల్లో కూడా తెలంగాణను పక్కన పెట్టారు.. సింగరేణి బొగ్గు ప్రాంతంలో అరుదైన ఖనిజాల ఆనవాళ్లు ఉన్నప్పటికీ, వాటి అన్వేషణ ప్రాజెక్టుల్లో సైతం రాష్ట్రానికి చోటు కల్పించలేదు.. అభివృద్ధి కార్యక్రమాల కోసం 4% ఆర్థిక లోటు అనుమతి ఇవ్వాలని తెలంగాణ విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించగా, తెలంగాణకు మాత్రం 4.3% లోటు కొనసాగించాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతూ, రాజకీయాలకు అతీతంగా తెలంగాణకు చెందిన ఎంపీలందరూ కలిసి ప్రధాని నరేంద్ర మోడీని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలవాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది.

### అప్పులతో కట్టుకోవలసిన అమరావతి..

ఇక బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ లేవు.. విశాఖ ఎకనామిక్ జోన్‌కు ?5,000 కోట్లు కోరినా, బడ్జెట్‌లో చూపించలేదు. పోలవరంకు క్రితం బడ్జెట్ మరణ శాసనం రాస్తే దాన్ని సవరించు కోలేదు.. 150 అడుగుల ఎత్తున పూర్తిస్థాయిలో నీరు నిలబెట్టి, 960 వీఔ దాదాపుగా పూర్తయిన పవర్ ప్రాజెక్టు నడవాలంటే అవసరం, పునరావాసం పూర్తి ప్యాకేజీకి ఇంకా ఇవ్వాల్సిన దాదాపు 37 వేల కోట్లలో ఒక్క రూపాయి ఈ బడ్జెట్లో పెట్టలేదు.. ఇక అమరావతి పునర్నిర్మాణం ఇతర కొన్ని నగరాల అభివృద్ధి పథకంలో భాగమే ?1,128.91 కోట్లు.. (ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ కోసం ?432.09 కోట్లు. పట్టణ తాగునీరు, మురుగు నీటి వ్యవస్థలకు ?800 కోట్లు. రోడ్లు, వంతెనలు అభివృద్ధికి ?350 కోట్లు, గ్రామీణ రహదారుల అభివృద్ధికి ?500.99 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి ?155.32 కోట్లు సెవరేజ్ వర్క్సుకు) ప్రత్యేక గ్రాంట్‌తో కాకుండా అమరావతి అప్పులతో కట్టుకోవాలి. దీనిపై గట్టిగా మాట్లాడే ఒక్క రాజకీయ నాయకుడు కూడా కనపడటం లేదు. అలాగే పులికాట్ సరస్సు వద్ద బర్డ్-వాచ్ ట్రైల్స్ అభివృద్ధికి కేటాయింపులు లేవు.. విభజన హామీల ప్రకారం పారిశ్రామిక ప్రోత్సాహకాలు, నిధులు దక్కకపోగా, 15 లక్షల మంది యువత పారిశ్రామికవేత్తలుగా మారే అవకాశాలను గుజరాత్ వంటి ఇతర రాష్ట్రాలకు తరలించుకుపోతున్నారు, ఏపీలో పక్షుల పరిశీలన (బర్డ్ వాచింగ్) వంటి పనులు చూసుకోమంటున్నారు.

### అదానీకి పారిశ్రామిక లాభాలు..

డేటా సెంటర్ టాక్స్ హాలిడే పేర 2047 వరకూ ఆదానికి కట్టబెట్టారు. (విశాఖ/అనకాపల్లి ?22,002 కోట్ల ప్రాజెక్ట్)కు డైరెక్ట్ లాభం15% సేఫ్-హార్బర్ రేట్ ద్వారా రైడెన్ ఇన్ఫోటెక్‌కు చేకూరనుంది. గంగవరం పోర్ట్, సాగర్‌మాలా ఎక్స్‌పాన్షన్‌లో ఉత్తర తీర పోర్టులకు ప్రాధాన్యత. రేర్ ఎర్త్ మినరల్స్ ఎగుమతులకు ప్రత్యేక ఉపయోగం కల్పించారు. నక్కపల్లి పోర్టు గుజరాతీ వ్యాపారి మిట్టల్ (మెటల్స్/)గ్ ఎలక్ట్రోలైజర్ మాన్యుఫాక్చరింగ్ ఇన్సెంటివ్స్, రేవు అనుబంధంగా స్టీల్ మెటల్ ఎగుమతులకు లాభం చేకూర్చే విధంగా ప్రణాళిక రూపొందించారు.. రేర్ ఎర్త్ మినరల్స్ (4 రాష్ట్రాలకు ?8,200 కోట్లు) ఆంధ్రాలో ఆదాని గ్రూప్ (శ్రీకాకుళం)- బీచ్ సాండ్ మినరల్స్ (గార్నెట్, మోనాజైట్) మైనింగ్ అదానీ ఆ స్పైస్ ఇన్ఫ్రా జేవీ ద్వారా కార్యకలాపాలు.. ఇంతకుముందు తెలుగు వారి చేతిలో ఉండేది. ఇప్పుడు దీనిని ఆపేశారు.

### రైల్వే బడ్జెట్‌లోనూ..

రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రసక్తి లేదు.. అయితే ముంబై నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు వేసే హై స్పీడ్ రైల్వే నెట్వర్క్‌లో ఆంధ్రప్రదేశ్ కూడా మధ్యలో ఉంది కాబట్టి బడ్జెట్ కేటాయింపుల్లో ఉంది. ఇక బుల్లెట్ ట్రైన్, ముంబై-అహ్మదాబాద్, ఢిల్లీ-వారణాసి, చెన్నై- మైసూరు మాత్రమే ప్రస్తావించారు..వారి సొంత రాష్ట్రాలకు 15 వేల కోట్ల రూపాయలు పైగా పెంచారు.. ఇక విశాఖ, హైదరాబాద్ విజయవాడ ప్రాజెక్టుల ఊసే లేదు.. తెలంగాణకు ఒక జాతీయ హోదా ప్రాజెక్టు గత 12 ఏళ్లలో కేటాయించలేదు. ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ యువత పారిశ్రామిక మార్పుకు పెద్ద ఉపయోగం లేదు. స్పెషల్ స్టేటస్, ఇండస్ట్రియల్ ప్యాకేజీలు లేవు. అదానీ, మెటల్స్ వంటి పెద్ద కార్పొరేట్లకు మాత్రమే పరోక్ష ఇన్సెంటివ్స్..

# మూడు గంటల్లో ఆ కంటెంట్ తొలగించాల్సిందే..
# ఎస్ఎం సంస్థలకు కేంద్రం ఆదేశాలు



అసభ్యకర, అభ్యంతరకర ఏఐ, డీప్‌ఫేక్ కంటెంట్ విషయంలో సోషల్ మీడియా సంస్థలకు కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఇకపై అలాంటి కంటెంట్‌ను మూడు గంటల్లోగా తొలగించాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అభ్యంతరకరం అని గుర్తించి, ఫిర్యాదు చేసిన కంటెంట్‌ను మూడు గంటల్లోగా తొలగించకుంటే కఠిన చర్యలు తీసుకునేలా తాజాగా చట్టంలో మార్పులు చేసింది. గతంలో ఈ గడువు 36 గంటలు ఉండేది. ఇప్పుడు మాత్రం మూడు గంటలకే పరిమితం చేసింది. ఐటీ (ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ 2021కు తాజాగా మార్పులు చేస్తూ కేంద్రం కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి ప్లాట్‌ఫామ్స్ అన్నింటిపై వచ్చే అభ్యంతరకర ఏఐ జనరేటెడ్, డీప్‌ఫేక్, అల్టర్డ్ వీడియోలు, ఇమేజెస్, ఆడియోలను మూడు గంటల్లో తొలగించాలి. అది ఆడియో అయినా, లేదా విజువల్ అయినా లేదా ఆడియో-విజువల్ అయినా చర్యలు తీసుకోవాలి. ఈ కంటెంట్‌కు సంబంధించి ప్రజల్లో విశ్వాసం పెంచే, ఎడ్యుకేషనల్, క్రియేటివ్, డిజైన్ వర్క్‌తో కూడిన ఎడిటెడ్, ఇంప్రూవైజ్డ్ కంటెంట్‌కు మాత్రం మినహాయింపు ఉంటుంది. ఒక కంటెంట్ ఏదైనా ఏఐ జనరేటెడ్ లేదా ఫేక్ అయితే దానిపై ఆ విషయాన్ని ఎస్ఎంలు వెల్లడించాలి. అంటే కంటెంట్‌పై ఏఐ అని వచ్చేలా చూడాలి. అలాగే ఏదైనా కంటెంట్ వినియోగదారులు అప్‌లోడ్ చేసేముందు దానిపై డిక్లరేషన్ కూడా ఇవ్వాలి. దీనివల్ల ఏ యూజర్ అయినా తప్పుడు ప్రచారం చేసే వీలుండదు. ఇదంతా అమలు చేసేందుకు ఎస్ఎం సంస్థలు తమ ప్లాట్‌ఫామ్‌పై సాంకేతికపరమైన మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రత్యేక టూల్స్ రూపొందించుకోవాలి. ఇక.. కేంద్ర నిర్ణయం ఈ నెల 20 నుంచి అమలులోకి వస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పు దోవ పట్టించే కంటెంట్ పెరిగిపోయిన సంగతి తెలిసిందే. ఏది నిజమో.. ఏది అబద్ధమో తెలియకుండా ఉంది. ఈ నేపథ్యంలోనే కేంద్రం తాజా నిబంధనల్ని కఠినతరం చేస్తూ నిర్ణయం తీసుకుంది. టెక్నాలజీ దుర్వినియోగం కాకుండా ఈ చట్టం రక్షిస్తుంది.

## ఏఐ వినియోగంలో భారత్ జోరు




దేశీయంగా కృత్రిమ మేథ (ఏఐ) వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ఎంటర్‌ప్రైజ్ విభాగంలో ఏఐ/ఎంఎల్ (మెషిన్ లెర్నిగ్) కార్యకలాపాలకు సంబంధించి అమెరికా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉంది. క్లౌడ్ సెక్యూరిటీ సేవల దిగ్గజం జీస్కేలర్ నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. భారత్‌లో ఏఐ వినియోగం వేగంగా పెరుగుతున్నప్పటికీ భద్రతాపరమైన సవాళ్లు గణనీయంగా ఉంటున్నాయని రిపోర్ట్ పేర్కొంది. ఏజెంటిక్ ఏఐని ఆయుధంగా ఉపయోగించకోవడం, నవకల్పనలు--భద్రత చర్యల మధ్య అంతరం భారీగా ఉండటం మొదలైనవి ఇందులో ఉన్నాయని వివరించింది. 2025 జనవరి--డిసెంబర్ మధ్య జీస్కేలర్ జీరో ట్రస్ట్ ఎక్ఛ?స్చంజ్ ప్లాట్‌ఫాంపై నమోదైన లక్ష కోట్ల ఏఐ, మెషిన్ లెరి?నంగ్ లావాదేవీల విశ్లేషణ ఆధారంగా జీస్కేలర్ ఈ రిపోర్టును రూపొందించింది. ఫిబ్రవరి 16--20 మధ్య భారత్‌లో ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026 జరగనున్న నేపథ్యంలో ఈ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. ఎని?విడియా సీఈవో జెన్సన్ హువాంగ్, ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, ఆంథ్రోపిక్ సీఈవో డేరియో, క్వాల్‌కామ్ సీఈవో క్రిస్టియానో ఎమోన్ తదితర దిగ్గజాలు ఈ సదస్సులో పాల్గోనున్నారు.

### నివేదిక ప్రకారం..

దేశీ కంపెనీలు 2025 జూన్--డిసెంబర్ మధ్య కాలంలో ఏకంగా 8,230 కోట్ల ఏఐ/ఎంఎల్ లావాదేవీలు నిర్వహించాయి. ఆసియా--పసిఫిక్ (ఏపీఏసీ) ప్రాంతంలో నమోదైన మొత్తం ఏఐ లావాదేవీల్లో ఇది 46.2 శాతం కావడం గమనార్హం. దీనితో ప్రాంతీయంగా భారత్ అగ్రస్థానంలో నిలిచింది. డిజిటల్ పరివర్తనకు ప్రభుత్వం దన్నుగా నిలవడంతో పాటు ఏఐ మౌలిక సదుపాయాలు--నైపుణ్యాల అభివృద్ధిపై ప్రభుత్వ--ప్రైవేట్ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఏఐ సామర్థ్యాలున్న సిబ్బంది పెరుగుతుండటం, ఏఐ సేవలను వేగంగా, భారీ స్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు వీలు కలి?పంచే క్లౌడ్--ఫస్ట్ విధానాలనేవి గతంతో పోలిస్తే భారత్ చాలా వేగంగా వృద్ధి చెందేందుకు తోడ్పడ్డాయి. దేశీయంగా ఏఐ కార్యకలాపాలకు దన్నుగా నిలుస్తున్న రంగాల్లో టెక్నాలజీ--కమ్యూనికేషన్ (3,130 కోట్ల లావాదేవీలు), తయారీ (1,570 కోట్లు), సర?వసులు (1,260 కోట్లు), ఫైనాన్స్--ఇన్సూరెన్స్ (1,220 కోట్ల లావాదేవీలు) ఉన్నాయి. కంపెనీల పర్యవేక్షణ సామర్థ్యాలకు మించిన వేగంతో ఎంటర్‌ప్రైజ్ ఏఐ వినియోగం పెరుగుతోంది. కానీ చాలా సంస్థల్లో కీలకమైన డేటా ఏ దశలో బహిర్గతమయ్యే అవకాశం ఉందో కనిపెట్టలేని భద్రతపరమైన లోపాలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం నెలకొంది. ఏఐని దేనికోసం వినియోగిస్తున్నారు, ఏ డేటాను షేర్ చేస్తున్నారనే దానిపై ఓ కన్నేసి ఉంచుతూ, లీకేజీలను కట్టడి చేసేందుకు ఎప్పటికప్పుడు తగు చర్యలను అమలు చేస్తూ ఉండాలి. మార్కెట్ డిమాండ్‌కి తగ్గట్లుగా సురక్షితమైన ఏఐ వైపు మళ్లాలంటే డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వడం చాలా అవసరం. ప్రతికూల పరిస్థితులను సృష్టించి ఎంటర్‌ప్రైజ్ ఏఐ సిస్టంలను పరీక్షించినప్పుడు కేవలం నిమిషాల వ్యవధిలోనే వాటి బలహీనతలు బయట పడిపోతుండటమనేది సెక్యూరిటీపరంగా నెల కొన్న రిస్కలను సూచిస్తోంది. స్వతంత్రంగా ప్రణాళికలు వేసుకుని, చర్యలు కూడా తీసుకోగలిగే సామర్థ్యాలున్న ఏజెంటిక్ ఏఐ వినియోగం పెరుగుతోంది. ఈ టెక్నాలజీని ఇప్పటికే ఆయుధంగా మార్చుకుంటున్నారు. సైబర్‌క్రిమినల్స్, నిఘా గ్రూప్‌లు ఏఐని ఉపయోగించుకుని దాడులకు పాల్పడుతున్నాయనడానికి స్పష్టమైన ఆధారాలు తెరపైకి వస్తున్నాయి. ఏఐ ఏజెంట్లు నిఘా, చొరబాటు, విస్తృత దాడుల బాధ్యతలు తీసుకుంటున్నాయి. స్వతంత్రంగా, మెషిన్ వేగంతో, భారీ స్థాయిలో సైబర్ దాడులకు దిగుతున్నాయి. ఏఐ కేవలం ఉత్పాదకతను పెంచుకునేందుకు ఉపయోగపడే సాధనంగానే ఉండటం లేదు, నేరగాళ్లకు ఆయుధంగా కూడా మారుతోంది. డేటా చౌర్యం తీవ్ర ఆందోళనకర అంశంగా మారుతోంది. 2025లో అంతర్జాతీయంగా ఏఐ అప్లికేషన్స్‌లోకి 18,000 టెరాబైట్స్ డేటా వచ్చి చేరింది. ఇది దాదాపు 360 కోట్ల డిజిటల్ ఫొటోలకు సమానం. ఏజెంటిక్ ఏఐ చొరబడిందంటే, సంప్రదాయ రక్షణ పద్ధతులు అడ్డుకోలేవు. నిమిషాల వ్యవధిలో భారీ స్థాయిలో డేటా చౌర్యం జరిగిపోతుంది. ఈ రిస్కలను ఎదుర్కొనాలంటే ఏఐని కట్టడి చేసేందుకు కంపెనీలు ఏఐనే ఆయుధంగా మార్చుకోవాలి. దాడులకు ఉపయోగపడే ఆస్కారమున్న అన్ని మార్గాలను మూసివేసేందుకు ప్రతి దశలోనూ భద్రతకు ప్రాధాన్యతనిచ్చే ఇంటెలిజెంట్ జీరో ట్రస్ట్ వ్యవస్థను వినియోగించుకోవాలి.

## సేంద్రియ ఆహారంతో.. ఆరోగ్యంపై సానుకూల ప్రభావం




ప్రపంచవ్యాప్తంగా వంద దేశాల్లో విస్తరించిన సేంద్రియ వ్యవసాయ సంస్థలతో కూడిన నెట్‌వర్క్ ఐఫోమ్-- ఆర్గానిక్స్ ఇంటర్నేషనల్. జర్మనీలోని బాన్ కేంద్రంగా 1972 నుంచి పనిచేస్తోంది. 700 పైచిలుకు అనుబంధ సంస్థలకు సేంద్రియ సంబంధిత అంశాలపై చోదక శక్తిగా ఉంది. సేంద్రియ వ్యవసాయం, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆర్గానిక్స్ ఇంటర్నేషనల్ నిపుణులు ఏమంటున్నారంటే..?

### సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలేంటి?

నేల సారాన్ని పెంపొందించడం, పరిశుభ్రమైన నీటిని అందుబాటులోకి తేవటం, జీవవైవిధ్యం కోసం పెట్టుబడి పెట్టడం, మట్టిలో సేంద్రియ పదార్థాన్ని స్థిరీకరించడం ద్వారా వాతావరణ మార్పును తగ్గించడం.

నెదర్లాండ్స్‌లో డెలాయిట్ నిర్వహించిన ఇటీవలి అధ్యయనం ప్రకారం.. రైతులందరినీ 100% సేంద్రియ సాగుకు మళ్లిస్తే పన్ను చెల్లింపుదారులు సంవత్సరానికి 1000 కోట్ల యూరోలు ఆదా చేయవచ్చని లెక్కగట్టింది. మరొక అధ్యయనం ప్రకారం.. వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లిస్తే సరఫరా గొలుసులను ప్రమాదం నుంచి రక్షించవచ్చు. ఆహార భద్రతకు దోహదపడుతుంది.

### సేంద్రియం ప్రపంచాన్ని పోషించలేదనే విషయం నిజమేనా?

రసాయనిక వ్యవసాయంలో ఉత్పాదకత స్తబ్దుగా ఉండటంతో పాటు చాలా సవాళ్లు ఉన్నాయి. పంటల మార్పిడి పాటిస్తూ సేంద్రియ సాగు చేస్తే సాధారణ సాగుకు దీటుగా దిగుబడి వస్తుందని కెన్యాలోని చుకా, కందరాలలో జరిగిన దీర్ఘకాలిక అధ్యయనాలు నిరూపించాయి. బొలీవియాలోని అగ్రోఫారెస్ట్రీ కోకో పొలాల్లోనూ ఇది రుజువైంది.

### సేంద్రియ ఆహారం పర్యావరణానికి మేలేనా?

సేంద్రియ సాగు పద్ధతుల వల్ల కలిగే పర్యావరణ ప్రయోజనాలు శాస్త్రీయ గణాంకాల ద్వారా ధృవీకరించబడ్డాయి. మల్చింగ్ వంటి సేంద్రియ పద్ధతులు భూమిని క్షీణింపజేయకుండా కాపాడుతాయి. మంచి దిగుబడిని ఇస్తాయని తేలింది. ఇంధన వినియోగం తగ్గి, నేల సారం పెరిగి పర్యావరణంపై సానుకూల ప్రభావం ఉంటుందని గణాంకాలు నిర్ధారిస్తున్నాయి.

### సేంద్రియ ఆహారం ఖరీదైనది. అందుబాటులో లేదన్నది నిజమేనా?

అమెరికా వాసుల (జనవరి 2025) అభిప్రాయం ప్రకారం సేంద్రియ ఉత్పత్తులు సాధారణ ఉత్పత్తుల కంటే సగటున 52% ఖరీదైనవి. ఒక ప్రాంతంలో రైతులందరినీ స్థానిక పంటలను, సీజన్‌కు అనువైన పంటలను సేంద్రియంగా పండించటాన్ని ప్రోత్సహిస్తే ప్రజలకు సేంద్రియ ఆహారం అందుబాటులోకి వస్తుంది. సరసమైన ధరకే అందించవచ్చు. స్థానికంగా పండించిన పంటలను స్థానికంగానే ప్రాసెసింగ్ చేసి అమ్మితే.. గ్రామీణ మార్కెట్లలో సేంద్రియ ఆహారం మరింత అందుబాటులోకి వస్తుంది. ఈ దిశగా ప్రయత్నం జరగాలి.

### సేంద్రీయ ఉత్పత్తుల ప్రభావం ఆరోగ్యంపై ఎలా ఉంటుంది?

ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉంటుందనటానికి బలమైన ఆధారాలున్నాయి. సేంద్రియ ఆహార ఆరోగ్య ప్రయోజనాలను వినియోగదారులు, శాస్త్రవేత్తలు ఇద్దరూ గుర్తించారు. యూరోపియన్ ఫుడ్ సేఫ్టీ ఏజెన్సీ అధ్యయనం ప్రకారం.. సాధారణ ఆపిల్ పండ్ల కంటే సేంద్రియ ఆపిల్‌లు 19% అదనంగా ఆరోగ్యకరమైనవని తేలింది. నేషనల్ పెస్టిసైడ్ అబ్జర్వర్ సమాచారం ప్రకారం సేంద్రియ ఆహారానికి మారటం వల్ల మూత్రంలో గడ్డి మందు గ్లైఫొసేట్ అవశేషాలు గణనీయంగా తగ్గుతాయి.

# బిలియన్ డాలర్ల... భావోద్వేగాల బిజినెస్

పెట్ ఫ్రెండ్‌షిప్
ఒంటరి తనానికి డిజిటల్ స్నేహం
ఏఐ జంతువుల పెంపకంపై పెరుగుతున్న క్రేజ్
కేర్, కనెక్షన్, కంపానియన్‌షిప్ అన్నీ ఒకే యాప్‌లో
లాభాలు అందిస్తున్న ఎమోషనల్ ఎకానమీ
టెక్ స్టార్టప్‌లకు నెక్ట్స్ యూనికార్న్ సెగ్మెంట్

బిజినెస్ డెస్క్: భారత్‌లో ఇప్పుడు కొత్త తరహా డిజిటల్ స్నేహితులు అడుగుపెడుతున్నారు. ఏఐ ఆధారిత వర్చువల్ పెట్స్ (ఏఐ పెట్స్) యువతలో వేగంగా ఆదరణ పొందుతున్నాయి. నగర జీవనంలో పెరుగుతున్న ఒంటరితనం, నిజమైన పెంపుడు జంతువుల బాధ్యతలు తీసుకోలేని పరిస్థితుల్లో ఏఐ పెట్స్ ఒక ప్రత్యామ్నాయంగా మారుతున్నాయి. భావోద్వేగంగా స్పందించడం, మాటలతో ఆదుకోవడం వంటి లక్షణాల వల్ల ఇవి యువతను ఆకర్షిస్తున్నాయి. వీటితో యూజర్లు నిజమైన జంతువును పెంచుకుంటున్న అనుభూతి పొందుతారు. వీటితో కూడా రోజువారీ రొటీన్‌ను ఫాలో అవచ్చు. ఆహారం పెట్టడం, స్నానం చేయించడం, ఆడించడం, నిద్ర షెడ్యూల్ చూసుకోవడం వంటి పనులు చేస్తూ నిజమైన పెంపుడు జంతువును ఆడించినట్లే ఆనందిస్తారు. ఈ పెట్ అప్లికేషన్లలో వినియోగదారులు తమ పెంపుడు జంతువుకు దుస్తులు, ఆభరణాలు కొనుగోలు చేయవచ్చు. నెలకు సగటున రూ. 30 నుంచి రూ. 60 వరకు ఖర్చు చేస్తూ, ఆ ఏఐ పెట్‌ను సంరక్షించడం, శిక్షణ ఇవ్వడం, భావోద్వేగంగా స్పందించేలా నేరి?పంచడం చేస్తున్నారు.

### పెరుగుతున్న మార్కెట్

వర్చువల్ పెట్స్ మార్కెట్ విలువ ప్రస్తుతం సుమారు 150 మిలియన్ డాలర్లని అంచనా. వెంచర్ క్యాపిటలిస్టులు ఈ రంగం 35--40 శాతం వార్షిక వృద్ధితో బిలియన్ డాలర్లకు చేరుతుందని ఊహిస్తూ అందుకు అనుగుణంగా పెట్టుబడులు పెడుతున్నారు. ఈ యాప్‌లు ప్రధానంగా సబ్‌స్క్రిప్షన్లు,ఇన్--యాప్ కొనుగోళ్లు, పెట్ యాక్సెసరీస్ ద్వారా ఆదాయం పొందుతున్నాయి.

### భవిష్యత్తు ఎలా ఉంటుంది?

వాయిస్ ఆధారిత ఇంటరాక్షన్, మల్టీప్లేయర్ ఫీచర్లు, వివిధ లొకేషన్లలో పెట్స్‌ను కలుసుకునే అవకాశాలతో ఈ రంగం మరింత విస్తరిస్తోంది. అయితే ఏఐ పెట్స్ టెక్నాలజీ నిజమైన మానవ సంబంధాల నుంచి మనుషులను దూరం చేస్తుందని సైకాలజిస్టులు హెచ్చరిస్తున్నారు.

### టమాగోచ్చి నుంచి ఏఐ వరకు

వాస్తవానికి డిజిటల్ పెట్స్ కాన్సెప్ట్ కొత్తది కాదు. జపాన్‌లో 1990లలో వచి?చన టమాగోచ్చి వీడియో గేమ్ వర్చువల్ పెట్స్‌కు బాట వేసింది. ఆ తర్వాత 2000లలో టాకింగ్ టామ్, ఫ్రెండ్స్ యాప్స్, విడ్జెట్స్ వంటి అప్లికేషన్లు పాపులర్ అయ్యాయి. ఇప్పుడు ఏఐ టెక్నాలజీతో ఈ వర్చువల్ పెట్స్ మరింత అడ్వాన్స్‌డ్‌గా మారాయి. పాకెట్ పెట్, క్రిప్టో కిట్టీస్, జూమీ వంటి యాప్‌లు యూజర్లు తమ ఊహలకు అనుగుణంగా పెంపుడు జంతువులను సృష్టించుకునే అవకాశం ఇస్తున్నాయి.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620